WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, జూలై 20, 2024 | సంపుటి - 20 | సంచిక 310 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

గ్రూప్–2 పరీక్షలు వాయిదా

ఆగస్ట్ నుంచి డిసెంబర్‌కు వాయిదా వేస్తూ నిర్ణయం

హైదరాబాద్,జూలై19(నినాదం): గ్రూప్–2 పరీక్షలను తెలంగాణ సర్కార్ వాయిదా వేసింది. ఆగస్టులో నిర్వహించాల్సిన పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్`2 పరీక్షలు నిర్వహించాలని మొదట నిర్ణయించగా నిరుద్యోగుల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో పరీక్షల తేదీలను మార్చింది. డీఎస్సీ పరీక్షలు జులై 18నుంచి ఆగస్టు 5వరకు ఉండటం వెంటనే గ్రూప్`2పరీక్షలు ఉండడంతో అభ్యర్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

తరువాయి2లో..

అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు

తెలంగాణలో పలు జిల్లాల్లో భారీగా వానలు

విశాఖ జిల్లాను వదలని వర్షాలు

హైదరాబాద్/విశాఖపట్టణం, జూలై19(నినాదం): తీవ్ర అల్పపీడనం వాయవ్య బంగాళా ఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో వాయుగుండంగా కేంద్రీకృతమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాగల 24 గంటల్లో ఒడిశాలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పేర్కొంది. వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని, తెలంగాణపై దీని ప్రభావం ఇవాళ, రేపు ఎక్కువగా ఉంటుందని ప్రకటించింది. విస్తారంగా వర్షాలతో పాటు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈశాన్య, తూర్పు జిల్లాలైన కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శుక్రవారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. శనివారం

ధైర్యంగా సాగు చేసి రాజులా బతకండి

పెద్దరాతుపల్లిలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

పెద్దపల్లి జిల్లాలో 10 వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెంచాలని సూచన

- వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం
- గిట్టుబాటు ధరలు కూడా కల్పించని కెసిఆర్
- రైతులకు రుణామాఫీ ఏకకాలంలో చేసిన ఘనత మాదే
- రాష్ట్రంలో ఆయిల్ పామ్‌కు మంచి అవకాశాలు
- పెద్దపల్లి జిల్లా పర్యటనలో మంత్రులు తుమ్మల, పొన్నం, శ్రీధర్ బాబు

పెద్దపల్లి ప్రతినిధి, పెద్దపల్లి రూరల్, జులై19(నినాదం): కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లిలో తిరుమల ఆయిల్ కెమికల్స్ ఇండియా కంపెనీ రూ. 170 కోట్ల వ్యయంతో నెలకొల్పనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి మంత్రుల బృందం శంకుస్థాపన చేశారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ రెడ్డి గార్డెన్స్ లో ఆయిల్ పామ్ రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో భూమి ఉందని 70 లక్షల ఎకరాల్లో సాగు చేసుకోవచ్చన్నారు. మన దేశానికి 100 లక్షల మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ అవసరం ఉంటే కేవలం 3.98 లక్షల మేరకే దిగుబడి చేస్తున్నామని తెలిపారు.

▶▶2లో..

నేను 1992 లోనే ఆయిల్ ఫామ్ సాగు చేశాను. మొదట్లో భయపడ్డాను. 30 ఏళ్లు అంతర సేద్యంగా వివిధ పంటలు సాగు చేశాను. ఇప్పుడు నిశ్చింతగా ఉన్నాను. 60 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎవరి వద్ద చేయి చాచకుండా బతికానంటే వ్యవసాయమే కారణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. మీరు కూడా ధైర్యంగా ఆయిల్ పామ్ సాగు చేయాలని రైతులను కోరారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు తో కలిసి శుక్రవారం తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లి నియోజకవర్గం లోని ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో పర్యటించారు. పెద్దపల్లి ఓదెల వయా కొత్తపల్లి మీదుగా కొలనూరు వరకు రూ.13.30 కోట్ల తో నిర్మించిన రహదారిని, ర.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని మంత్రులు ప్రారంభించారు.

రాష్ట్రంలో అరాచక పాలన

రాష్ట్రపతి పాలన విధించాల్సిందే

24న ఎంపిలు, ఎమ్మెల్యేలతో కలసి ఢిల్లీలో ధర్నా

ప్రధాని మోడీని కలిసి అరచకాలను వివరిస్తా

మీడియాతో వైఎస్ జగన్ వెల్లడి

▶▶2లో..

బైడెన్ పట్ల డెమోక్రట్లలో అసహనం

అభ్యర్థిత్వం మార్చాలన్న డిమాండ్

తప్పుకుంటేనే మంచిదన్న ఒబామా

కమలాహ్యారిస్ వైపు అందరి చూపు

వివరాలు 4లో..

వివరాలు 4లో..

రైతు సంక్షేమానికి పాల్పడ్డ ఘనత కెసిఆర్‌దే

అనేక పథకాలతో వారికి అండగా నిలిచారు

ఇప్పుడే రైతులు నానా యాతన పడుతున్నారు

ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

మైక్రోసాఫ్ట్.. ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్

ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులకు బ్రేక్

ఆపరేటింగ్ సిస్టమ్ దెబ్బతినడంతో పలు కంపెనీల్లో సమస్యలు

▶▶4లో..

బీసీ జనగణన తరువాతే పంచాయతీ ఎన్నికలు

బిఆర్ఎస్ చచ్చిన పాముతో సమానం - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

బీసీ జనగణన అనంతరం తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాలుగు గోడల మధ్య తాము ఏ నిర్ణయాలు తీసుకోవడం లేదని, తమది ప్రజా ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం శాఖల మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

కరీంనగర్,జూలై19(నినాదం): ప్రజల మధ్యలో వారి అభిప్రాయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలిస్తుందని క్లారిటీ ఇచ్చారు. గత ప్రభుత్వం కేంద్రంతో భేషజాలకు పోవడంతో తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లిందన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నట్లే, తెలంగాణకు సైతం న్యాయంగా రావాల్సిన నిధులను సక్రమంగా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాము కోరుతున్నామని పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నామ మాత్రంగా కూడా మిగిలే ప్రసక్తే లేదని, గులాబీ పార్టీ పేకమేడలా కూలిపోతుందని.. వారే కూల్చుకుం టున్నారని మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు అధికారం ఇచ్చే పరిపాలన మీద ఫోకస్ చేయాలని కానీ, ప్రతిపక్ష నేతలు, లాయర్లు, జడ్జీలు, సినీ సెలబ్రిటీలు, రియల్

తరువాయి2లో..

వచ్చే మూడేళ్లలో పాఠశాలలు మరింత బలోపేతం

ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్, నినాదం: వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్ఠం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ ప్లేస్కూళ్ల తరహాలో మూడో తరగతి వరకు విద్యాబోధనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు.

8కోట్ల ఉద్యోగాల సృష్టి.. మరో ట్రాష్

ప్రధాని మోడీ ప్రకటనపై ఖర్గే మండిపాటు

ఎనిమిది కోట్ల ఉద్యోగాలు సృష్టించామన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటనను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోడీ 'ఒకదాని తరువాత ఒకటిగా అబద్ధం చెప్పడం' ద్వారా యువత 'పుండుపై కారం చల్లుతున్నారు'

న్యూఢిల్లీ, నినాదం: అని ఖర్గే ఆరోపించారు. గడచిన మూడు నాలుగు సంవత్సరాల్లో ఎనిమిది కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించడం నిరుద్యోగితపై తప్పుడు కథనాలు వ్యాప్తి చేసేవారి నోళ్లు 'మూతపడ్డాయి' అని ప్రధాని మోడీ క్రితం వారం ఉద్ఘాటించిన నేపథ్యంలో ఖర్గే ఈ విమర్శ చేశారు. ఉపాధి కల్పనపై ఆర్‌బిఐ ఇటీవల విడుదల చేసిన నివేదికను ప్రధాని ఉటంకిస్తూ, ఎన్‌డిఎ ప్రభుత్వం సుస్థిరత, వృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని నొక్కి చెప్పారు.

తరువాయి2లో..

పెద్దవాగుకు భారీ గండి

- వరద ఉధృతికి కొట్టుకు పోయిన పశువులు
- కొండలు, గుట్టలపై తలదాచుకున్న ప్రజలు
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి
- చర్ల వద్ద తాపేరుకు వరద ఉధృతి
- అధికారులను అప్రమత్తం చేసిన ప్రభుత్వం

ఇరు తెలుగు రాష్ట్రాల అధికారుల నిర్లక్ష్యం

నిధుల కేటాయింపులో ముందుకు రాని ప్రభుత్వాలు

పెద్దవాగు కట్ట తెగడంతో భారీగా నష్టం

గ్రూప్‌`2 పరీక్షలు వాయిదా

దీంతో పలు ధర్నాల అనంతరం పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్రూప్‌`2 రాతపరీక్షల తేదీలను త్వరలోనే వెల్లడించనున్నారు. గ్రూప్‌`2 వాయిదాతో పాటు పోస్టుల సంఖ్య పెంచాలని గత నెల రోజులుగా నిరుద్యోగులు డిమాండ్‌ చేస్తున్న సంగతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితం టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిరచి తమ నిరసన వ్యక్తం చేశారు. దీంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్‌నగర్‌, దిల్‌సుఖ్‌నగర్‌లో నిరుద్యోగులు పలు రకాలుగా నిరసనలు వ్యక్తం చేశారు. నిరసనలు, ఆందోళనల్లో పాల్గొన్న నిరుద్యోగులపై పోలీసులు ఉక్కుపాదం మోపి లాఠీలు ఝుళిపించారు.ఇటీవలే అశోక్‌నగర్‌లో అర్ధరాత్రి వేళ భారీ నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. మొత్తం 783 పోస్టుల భర్తీకి గ్రూప్‌`2 నోటిఫికేషన్‌ వెలువడింది. ఈ పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వాయిదాతో పాటు పోస్టులు కూడా పెంచాలని నిరుద్యోగులు డిమాండ్‌ చేస్తున్నారు. 2 వేల పోస్టులు అదనంగా పెంచాలని నిరుద్యోగుల డిమాండ్‌. మరి పోస్టులు పెంచుతారా..? లేదా అనే దానిపై అనుమానం ఉందని నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

8కోట్ల ఉద్యోగాల సృష్టి..మరో ట్రాష్‌

చిన్న, పెద్ద స్థాయి మదుపరులు ఎన్‌డిఎ మూడవ హయాంను ఎంతో ఉత్సాహంతో స్వాగతించారని ఆయన తెలిపారు. 'నరేంద్ర మోడీజీ! ఉద్యోగాలపై ఒకదాని తరువాత ఒకటిగా అబద్ధాలు చెబుతూ మీరు యువత పుండ్లపై కారం చల్లుతున్నారు' అని ఖర్గే 'ఎక్స్‌' పోస్ట్‌లో విమర్శించారు. 'అందుకే ఆర్‌బిఐ ప్రశ్నార్థక డేటాపై మిమ్మల్ని ప్రశ్నించాలని మేము అనుకుంటున్నాం/ మీరు పది సంవత్సరాల్లో 20 కోట్ల ఉద్యోగాలు వాగ్దానం చేసి 12 కోట్లకు పైగా ఉద్యోగాలను ఎందుకు పరిహరించారు?' అని ఖర్గే తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆర్‌బిఐ నివేదికకు ఆధారమైన ప్రభుత్వ పిఎల్‌ఎఫ్‌ఎస్‌ డేటా ప్రకారం పని చేసే మహిళల్లో 37 శాతం మందికి వేతనాల చెల్లింపులు జరగలేదన్నది నిజం కాదా అని ఖర్గే అడిగారు.

వచ్చే మూడేళ్లలో పాఠశాలల మరింత బలోపేతం

అంగన్‌వాడీ ల్లో విద్యాబోధనకు అదనంగా మరో టీచర్‌ను నియమించాలని కోరారు. నాలుగో తరగతి నుంచి సెమి రెసిడెన్షియల్‌ స్కూల్‌ లో చదువుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. సెమి రెసిడెన్షియల్‌ స్కూళ్లకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించాలి. విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకున్నాక ఒకట్రెండు మండలాల్లో పైలట్‌ ప్రాజెక్టు చేపట్టాలి. ప్రభుత్వ, సీఎస్‌ఆర్‌ నిధులతో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి‘ అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

రాష్ట్రంలో అరాచక పాలన

పల్నాడు :

ఏపీలో జరుగుతున్న దాడులపై ప్రధాని నరేంద్ర మోదీని కలుస్తామని వైఎస్‌ జగన్‌ సంచలన ప్రకటన చేశారు. అంతేకాదు.. ఏపీ పరిస్థితులపై 24న బుధవారం నాడు ఢల్లీలో ధర్నా చేస్తామని మాజీ సీఎం ప్రకటించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ధర్నాకు దిగుతామ న్నారు. ఏపీలో అరాచక పాలనకు నిరసనగా ధర్నా నిర్వహిస్తున్నట్లు మీడియాకు వెల్లడించారు. రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్‌ చేస్తామని జగన్‌ చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో పరిస్థితులు రాష్ట్రపతి పాలనకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. వినుకొండలో హత్యకు గురైన రషీద్‌ కుటుంబ సభ్యులను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌ రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పిన ఆయన.. పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చినప్పట్నుంచీ అరాచక పాలన రాజ్యమేలుతోందని ఆరోపించారు. హత్యలు, అరాచకాలు పెచ్చుమీరాయని షాకింగ్‌ కామెంట్స్‌ చేశారు.రషీద్‌ హత్యకేసుపై హైకోర్టులో కేసు వేస్తామన్నారు. రాజకీయ కక్షలతోనే రషీద్‌ హత్య జరిగిందని.. అయితే పోలీసులు మాత్రం వ్యక్తిగత కారణాలంటూ క్రియేట్‌ చేశారని ఆయన మండిపడ్డారు. పుంగనూరులో గురువారం నాడు ఎమ్మెల్యే, ఎంపీల పైనా రాళ్లు వేశారని మీడియాకు వివరించారు.'రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు.. లా అండ్‌ ఆర్డర్‌ లేదు. తెలుగుదేశం వాళ్లు ఎవరినైనా కొట్టచ్చు.. చంపొచ్చా..? వాళ్లు ఏ అరాచకం చేసినా పోలీసులు పట్టించుకోరా..? పోలీసులు తిరిగి బాధితులపైనే కేసులు బనాయిస్తున్నారు. 45 రోజుల్లో 36 రాజకీయ హత్యలు జరిగాయి. 45 రోజుల్లో 300కి పైగా జరిగాయి. 560 చోట్ల ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేశారు. 490 కోట్ల మేర ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేశారు. ఇవికాక వెయ్యికిపైగా దాడులు, దౌర్జన్యాలు జరిగాయి. టీడీపీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్నవి ఇవే. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. టీడీపీ నేతలు దాడులు, హత్యలు చేస్తున్నారు. అందరి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు' అని కూటమి సర్కార్‌పై వైఎస్‌ జగన్‌ సంచలన ఆరోపణలే చేశారు. రషీద్‌ హత్య వెనుక పోలీసుల వైఫల్యం ఉందని.. పనికిమాలిన కారణాలు చెబుతున్నారని జగన్‌ మండిపడ్డారు.

ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ

సిఎం రేవంత్‌ చిత్రపటానికి లాయర్ల క్షీరాభిషేకం

హైదరాబాద్‌:

తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ పథకానికి గురువారం శ్రీకారం చుట్టింది. రూ.2 లక్షల లోపు బ్యాంకు రుణాలున్న రైతులకు ఏక మొత్తంలో మాఫీ చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మాటను నిలబెట్టుకున్నారు. అనుకున్న దానికంటే ముందే మొదటి విడత రుణమాఫీ నగదును ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఎన్నికల హామీలో భాగంగా రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి ప్లెక్సీలకు బషీర్‌బాగ్‌ చౌరస్తాలో హైకోర్టు న్యాయవాదులు క్షీరాభిషేకాలు చేశారు. కాంగ్రెస్‌ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ నగదు జమ చేయడంతో సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ హైకోర్టు అడ్వకేట్‌ జేఏసీ కోఆర్డినేటర్‌ వెంకటేష్‌ ఇంద్రపల్లి ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌ చౌరస్తాలో సీఎం రేవంత్‌ రెడ్డి ఫొటోకి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ చేస్తున్నందుకుగాను సీఎం రేవంత్‌ రెడ్డికి, హైకోర్టు అడ్వకేట్లు, సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులు కలిసి రేవంత్‌ ఫొటోకి పాలాభిషేకం చేశారు. ఇది ప్రజల ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అంటూ రేవంత్‌ రెడ్డికి న్యాయవాదులు జేజేలు కొడుతూ కొనియాడారు. అయితే.. రూ.2 లక్షల లోపు బ్యాంకు రుణాలున్న రైతులకు ఏక మొత్తంలో మాఫీ చేస్తామన్న ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకుంది. అనుకున్న దానికంటే ముందే మొదటి విడుత రుణమాఫీ నగదును గురువారం రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్‌ పార్టీ రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9వ తేదీ మధ్య కాలంలో తీసుకున్న రుణాల మాఫీకి రేవంత్‌ సర్కారు కట్టుబడింది. ఆగస్టు 15వ తేదీలోపు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామన్న ఇప్పటికే ప్రకటించగా, ఆ దిశగా మొదటి అడుగు వేసింది. సర్కారు చొరవతో రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసింది.

విద్యుత్‌ అధికారులపై స్థానికుల దాడి

బకాయిలు అడిగనందుకు ఆగ్రహం

హైదరాబాద్‌:

హైదరాబాద్‌ నగర పరిధిలోని మోతీనగర్‌లో విద్యుత్‌ శాఖ లైన్‌ ఇన్‌స్పెక్టర్‌, మీటర్‌ రీడర్‌ పై స్థానికులు దాడి చేశారు. శుక్రవారం మోతీనగర్‌ లో పెండింగ్‌ బిల్లులు వసూలు చేసేందుకు లైన్‌ ఇన్‌స్పెక్టర్‌ శ్రీకాంత్‌, మీటర్‌ రీడర్‌ వెళ్లారు. పెండింగ్‌ కరెంట్‌ బిల్లులు చెల్లించాలని స్థానికులను కోరారు. కరెంట్‌ బిల్లు చెల్లించకపోతే విద్యుత్‌ సప్లయ్‌ నిలిపివేస్తామని చెప్పడం.. లైన్‌ ఇన్‌ స్పెక్టర్‌, మీటర్‌ కు స్థానికులకు మధ్య వాగ్వాదం జరిగింది. లైన్‌ ఇన్‌ స్పెక్టర్‌ శ్రీకాంత్‌, మీటర్‌ రీడర్‌ సాయిపై స్థానికుడు రాములు, అతని కుమారుడు దాడి చేశారు. ఈ దాడిలో విద్యుత్‌ అధికారి శ్రీకాంత్‌ కు తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న విద్యుత్‌ అధికారులు సనత్‌ నగర్‌ పోలీస్‌ స్టేషన్లలో రాములు, అతని కుమారుడిపై ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ధైర్యంగా సాగు చేసి రాజులా బతకండి

మొదటిపేజీ తరువాయి

ఇండోనేషియా, మలేషియా దేశాల నుంచి పామ్‌ ఆయిల్‌ దిగుమతి చేసుకోవాల్సి వస్తుందన్నారు. ఆయిల్‌ పామ్‌ కు కోతులు, దొంగలు బెడద ఉండదన్నారు.టన్నుకు రూ. 15 వేలు ధర ఉంటుందన్నారు. ఎకరానికి రూ.51మరిసబ్సిడీ ఇస్తున్నామని, డ్రిప్‌ కు రూ.22వేలు ఇస్తామన్నారు. ఒక్క ఎకరంలో అంతర సాగు నాలుగు పంటలు సాగు చేయొచ్చని తన అనుభవాన్ని వివరించారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్‌ ఫామ్‌ సాగు చేసిన రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు కూడా ఆయిల్పామ్‌ సాగు వైపు అడుగులు వేసి రైతులను ప్రోత్సహించాలన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 70000 ఎకరాల్లో సాగయ్యేలా చొరవ చూపాలని ఎంపీ వంశీకృష్ణ ఉద్దేశించి అన్నారు. ఖమ్మం జిల్లా మాదిరిగానే పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌ పామ్‌ సాగు దృష్టి సారించాలని కలెక్టర్‌ శ్రీహర్షకు సూచించారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లాలో 2500 ఎకరాలో మాత్రమే సాగవుతుందని, 10 వేల ఎకరాలకు పెంచాలన్నారు. వరి సాగులో, ధాన్యం అమ్మకాలలో ఎదురవుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్‌ పామ్‌ సాగు చేయాలన్నారు. అంతరించిన అడవుల స్థానంలో ఆయిల్‌ పామ్‌ ఉండాలన్నారు. అప్పులతో అప్పగించిన తెలంగాణ రాష్ట్రాన్ని గాడిన పెడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతులకు ఇచ్చిన హామీ మేరకు లక్షలోపు రుణాలు మాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీలు ఎత్తివేసి కేవలం రైతుబంధునే జిందా తిలస్మాత్‌ మాదిరి చూపిందన్నారు. 15 రోజుల్లో లక్షన్నర మేరకు, ఆగస్టు మాసాంతం వరకు రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామన్నారు. రైతాంగం కల్పించిన అధికారంతో వారికి ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామన్నారు. ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌ బాబు మాట్లాడుతూ పెద్దరాతుపల్లి లో పామాయిల్‌ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల 200 మంది స్థానిక యువతకు ప్రత్యక్షంగా, 500 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. ఆయిల్‌ పామ్‌ సాగు వల్ల రైతు ఆదాయ వనరులు పెరుగుతాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో లక్షలోపు రుణం ఉన్న దాదాపు 30 వేల మంది రైతులకు రూ.150 కోట్లు మాఫీ చేశామని అన్నారు. రైస్‌ బ్రాన్‌ ఆయిల్‌ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, రూ. 100 కోట్ల పెట్టుబడితో ప్రతి రోజు 300 టన్నుల ఆయిల్‌ తయారీ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. టెయిల్‌ ఎండ్‌ ప్రాంతాలకు శాశ్వతంగా సాగునీటి కష్టాలు తీర్చేందుకు పత్తి పాక రిజర్వాయర్‌ ఏర్పాటుకు సర్వే పనులు జరుగుతున్నాయని న్నారు. రైతు రుణమాఫీపై తెరాస నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ మాట్లాడుతూ ఆయిల్‌ పామ్‌ సాగు ద్వారా రైతులకు ఎకరానికి ఖర్చులు పోగా రూ. లక్ష వరకు ఆదాయం వస్తుందన్నారు. ఆయిల్‌ పామ్‌ సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. ఇప్పటివరకు మహాలక్ష్మి పథకం క్రింద 61 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. ప్రయాణీకులు పెరిగిన కారణంగా రాష్ట్రంలో 700 బస్సుల కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు కోరిక మేరకు పెద్దపల్లిలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్‌ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ ఠాగూర్‌ మక్కాన్సింగ్‌, ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌ రావు ప్రసంగించారు. వేర్వేరు కార్యక్రమాల్లో రామగుండం పోలీస్‌ కమిషనర్‌ ఎం శ్రీనివాస్‌, అదనపు కలెక్టర్లు లు అరుణ శ్రీ , శ్యామ్‌ ప్రసాద్‌ లాల్‌, డిసిపి చేతన, ఆర్డీవో గంగయ్య, పామ్‌ ఆయిల్‌ ఫ్యాక్టరీ సీఈఓ కేశవ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్‌ రెసిడెన్షియల్‌ వెల్ఫేర్‌ పాఠశాలల ఏర్పాటు

భూముల గుర్తింపు, మౌలిక సదుపాయాల కోసం కార్యాచరణ

అధికారులతో సమీక్షించిన

సిఎస్‌ శాంతికుమారి

హైదరాబాద్‌:

రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్‌ రెసిడెన్షియల్‌ వెల్ఫేర్‌ పాఠశాలల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీఎం శాంతి కుమారి శుక్రవారం సచివాలయంలో వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్‌ రెసిడెన్షియల్‌ వెల్ఫేర్‌ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది ఉండేలా చూడాలని.. భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్‌ సెక్రటరీ సోషల్‌ వెల్ఫేర్‌ డిపార్ట్‌మెంట్‌ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్‌ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారన్నారు. 49 రెసిడెన్షియల్‌ వెల్ఫేర్‌ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్‌ వెల్ఫేర్‌ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన పది పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవలసిన చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి దార్శనికత మేరకు ఇంటిగ్రేటెడ్‌ రెసిడెన్షియల్‌ వెల్ఫేర్‌ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది మొదలైనవి ఉండాలని, ఈ భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్‌ సెక్రటరీ సోషల్‌ వెల్ఫేర్‌ డిపార్ట్‌మెంట్‌ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్‌ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. 49 రెసిడెన్షియల్‌ వెల్ఫేర్‌ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్‌ వెల్ఫేర్‌ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన 10 పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్‌ రాజు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌ మిట్టల్‌, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్‌, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్‌ కార్యదర్శి అలుగు వర్షిణి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్‌ తఫ్సీర్‌ ఇక్బాల్‌ ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

22నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

పోలీసు ఉన్నతాధికారులతో స్పీకర్‌ సమీక్ష

అమరావతి :

ఈ నెల 22వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై వివిధ శాఖల ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులతో స్పీకర్‌ అయ్యన్నపాత్రుడు భేటీ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ ఆదేశించారు. అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలకు సమాధానాలిచ్చేలా అధికారులందరూ ప్రిపేర్‌ కావాలని స్పీకర్‌ అయ్యన్నపాత్రుడు సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో క్వశ్చన్‌ అవర్‌ జరపాలని నిర్ణయించారు. గవర్నర్‌ ప్రసంగంతో తొలి రోజు సభ ముగియనుంది. ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. సభలో మూడు అంశాలపై ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయనుంది.

బిల్కిస్‌ బానో కేసులో దోషులకు షాక్‌

బెయిల్‌ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం

న్యూఢిల్లీ:

బిల్కిస్‌ బానో కేసులో ఇద్దరు దోషుల పిటిషన్‌ను సుప్రీం కొట్టివేసింది. రెమిషన్‌ వచ్చేవరకు తమకు బెయిల్‌ మంజూరుచేయాల్సిందిగా దోషులు సుప్రీంను ఆశ్రయించారు. కాగా అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఈ పిటిషన్‌ను నిరాకరించింది. న్యాయమూర్తులు సంజీవ్‌ ఖన్నా, సంజయ్‌ కుమార్‌లతో కూడిన ధర్మాసనం దీనిని పూర్తిగా తప్పుడు పిటిషన్‌గా పేర్కొంది. కోర్టులోని ఒక బెంచ్‌ జారీ చేసిన ఆర్డర్‌పై మరొక బెంచ్‌ ఎలా అప్పీల్‌ చేస్తారని ప్రశ్నించింది. కాగా దోషులు రాధేశ్యామ్‌ భగవాన్‌దాస్‌ షా, రాజుభాయ్‌ బాబూలాల్‌ సోనీ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరగా దానికి బెంచ్‌ అనుమతించింది. షా మధ్యంతర బెయిల్‌ కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు.2002లో గోద్రా రైలు దహన కాండ అనంతరం గుజరాత్‌లో పెద్దఎత్తున చోటుచేసుకున్న మతపరమైన అల్లర్లలో బిల్కిస్‌ బానో కుటుంబానికి చెందిన ఏడుగురు సభ్యులు హత్యకు గురయ్యారు. 5 నెలల గర్భిణిగా ఉన్న బానోపై దుండగులు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం 2008లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 14 ఏళ్లుగా శిక్ష అనుభవిస్తున్నవారికి 2022లో గుజరాత్‌ ప్రభుత్వం రెమిషన్‌ మంజూరు చేసింది. దీంతో 2022 ఆగస్టు 15న వారంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో గుజరాత్‌ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్‌ చేస్తూ బానో సుప్రీం తలుపుతట్టారు. గుజరాత్‌ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపడుతూ.. వారి విడుదల చెల్లదని జనవరి 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రెండు వారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది.

కాంగ్రెస్‌ రుణమాఫీతో వారికి నిద్రపట్టడం లేదు

బిఆర్‌ఎస్‌, బిజెపి నేతలు విమర్శలకు పనికి వస్తారు

కాంగ్రెస్‌ నేత జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్‌ : కాంగ్రెస్‌ ప్రాక్టికల్‌ పార్టీ.. కాంగ్రెస్‌ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్‌ రుణమాఫీ చేశారని కాంగ్రెస్‌ సీనియర్‌ నేత జగ్గారెడ్డి అన్నారు. సోనియా గాంధీ, రాహూల్‌ బటన్‌ నొక్కితే సీఎం రేవంత్‌ రుణమాఫీ చేశారన్నారు. సినిమాల్లో రైతుల గురించి చూపించి డబ్బులు సంపాదించిన చిరంజీవి.. నల్లచట్టాల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నల్ల చట్టాలు తెచ్చిన మోడీకి మద్దతు ఇచ్చి.. రైతులకు అండగా ఉన్న రాహుల్‌ గాంధీకి మద్దతు ఎందుకు ఇవ్వలేదని అన్నారు. రుణమాఫీ చూసి బీజేపీ, బీఆర్‌ఎస్‌ నేతలకు నిద్ర పట్టి ఉండదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. కేటీఆర్‌కు ట్విట్టర్‌ పని తప్పా.. పనికి పనికిరాదని విమర్శించారు. మరోవైపు.. బీజేపీ దగ్గర పనితనమే లేదు.. మాటలు తప్పితే అని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. బీజేపీ రైతులను కుని చేసి మర్డర్‌ చేసింది.. రైతులను నల్ల చట్టాలతో హత్య చేశారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నేతల పిల్లలు రైతుల మీద నుండి కార్లు తీసుకు పోయారు.. దీని మీద కిషన్‌ రెడ్డి, బండి సంజయ్‌ మాట్లాడగలరా అని ప్రశ్నించారు. ఎండనక.. వాన అనక రైతులు ధర్నా చేస్త బీజేపీ నేతలు చంపలేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పెద్దవాగుకు భారీ గండి

భద్రాద్రి కొత్తగూడెం:

భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి సమీపంలో పెద్దవాగు ప్రాజెక్టుకు గురువారం రాత్రి భారీ గండి పడింది. దీంతో నీళ్లన్నీ దిగువకు వెళ్లడంతో ప్రాజెక్టు ఖాళీ అయింది. ప్రాజెక్టు కట్ట తెగి వందల సంఖ్యలో పశువులు కొట్టుకుపోయాయి. వరద ప్రవాహానికి వేల ఎకరాల్లో పంట దెబ్బతింది. పలు గ్రామాల ప్రజలు కొండలు, ఎత్తయిన భవనాల్లో రాత్రంతా తలదాచుకున్నారు. ఏం జరుగుతుందో తెలియక పరుగులు తీశారు. గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో సహాయక చర్యలకు వీలు లేకుండా పోయింది. ఎగువ ప్రాంతాల నుంచి వరద చేరడంతో భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గురువారం 20 అడుగులు వద్ద ఉన్న వరద.. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి 24.5 అడుగులకు చేరింది. గోదావరికి ఎగువ ప్రాంతంలో ఉన్న పేరూరులో ఉదయం 9 గంటలకు 40.86 అడుగులు నమోదైంది. ఇంద్రావతి, పేరూరు వైపు నుంచి వరద భద్రాచలం గుండా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో భద్రాచలంలో ప్రమాద స్థాయికి వరద చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 43 అడుగులు వరద వస్తే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. 48 అడుగులకు వస్తే రెండు, 53 అడుగులకు వస్తే మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్నారు. గోదావరి ప్రాంతంలో వర్షం కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సెక్టోరియల్‌ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. గజ ఈతగాళ్లు, పడవలు, ఎన్డీఆర్‌ఎఫ్‌ బృందాలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద ఉద్ధృతి పెరుగుతోంది. ఎగువన ఉన్న చత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో శుక్రవారం 24 గేట్లు ఎత్తి 59 వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువన గోదావరికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఎగువ నుంచి 60,297 క్యూసెక్కుల ఇన్‌ ఫ్లో వస్తోంది. ప్రాజెక్టులో క్రమేపీ వరద ఉద్ధృతి పెరుగుతున్నట్లు ప్రాజెక్టు ఏఈ ఉపేందర్‌ తెలిపారు. మరో పక్క చింతవాగు, పగిడి వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. దక్షిణ, ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనం గా మారింది. రానున్న 12 గంటల్లో ఇది వాయుగుండంగా మారే అవకాశముందని హైదరాబాద్‌ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్‌ జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. కుమురం భీం ఆసిఫాబాద్‌, మంచిర్యాల, కరీంనగర్‌, పెద్దపల్లి, జయశంకర్‌ భూపాలపల్లి, వరంగల్‌, హనుమకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. హైదరాబాద్‌లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.

ఇరు తెలుగు రాష్ట్రాల అధికారుల నిర్లక్ష్యం

ఖమ్మం :

ఖమ్మం జిల్లాలో పెద్దవాగు ప్రాజెక్టు భద్రత, నిర్వహణ విషయంలో గోదావరి బోర్డు చాలా రోజులుగా అప్రమత్తం చేస్తూన్నా నాటి ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు పెద్ద విపత్తే జరిగింది. వాగు కట్ట తెగి పోవడంతో నీరు కిందికి పోవడంతో పాటు భారీ నష్టం వాటిల్లింది. పూర్తిస్థాయి మరమ్మతులు, ఆధునికీకరణకు నిధులు కేటాయించాలంటూ పలుమార్లు లేఖలు రాసినా ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటి జగన్‌ ప్రభుత్వం పూర్తిగా పెడచెవిన పెట్టింది. నేడు 14 గ్రామాల ప్రజల జలదిగ్బంధానికి కారణమైంది. పూర్తిస్థాయిలో ఆధునికీకరణకు రూ.100 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. తెలంగాణ, ఏపీలు 15:85 నిష్పత్తిలో నిధులు కేటాయించాలని గోదావరి బోర్డు సమావేశాల్లో పలుమార్లు చర్చకు వచ్చింది. 2021 ఫిబ్రవరిలో రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అయినా ముందడుగు పడలేదు. సంబంధిత దస్త్రాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆమోదించినా, ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటి వైకాపా సర్కారు పెడచెవిన పెట్టింది. గతేడాది తెలంగాణ ప్రభుత్వం రూ.2కోట్లతో కొత్త క్రస్ట్‌గేట్లను అమర్చింది. వాటికి ఏటా గ్రీజు పెట్టకపోవటం, గేట్లు సరిగ్గా ఉన్నాయా లేదో ముందస్తుగా పరిశీలించకపోవడంతో ఈ దుస్థితి దాపురించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి ఒకటిన జరిగిన బోర్డు సమావేశంలోనూ రెండు రాష్ట్రాలు ఉమ్మడి సమావేశం నిర్వహించి పెద్దవాగు ప్రాజెక్టు నిర్వహణపై తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించాయి. అంతలోనే వరదలకు ఆనకట్టకు గండిపడింది. తెలంగాణ, ఏపీల నుంచి గోదావరి బోర్డు పరిధిలోకి వచ్చిన ఉమ్మడి ప్రాజెక్టుల్లో ఇదొకటి. పశ్చిమగోదావరి జిల్లాలో పుట్టే పెద్దవాగు... భద్రాద్రి జిల్లాలోకి ప్రవేశించి... తిరిగి ఏపీలోకి వెళుతుంది. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లిలో ఈ వాగుపై 1977`78లో నాటి సీఎం జలగం వెంగళరావు హయాంలో రూ.1.50 కోట్లతో మూడు క్రస్టు గేట్లు, రెండు తూములతో ప్రాజెక్టును నిర్మించారు. నీటి నిల్వ సామర్థ్యం 0.50 టీఎంసీలు. తెలంగాణలోని భద్రాద్రి జిల్లా పరిధిలో 2,700 ఎకరాల ఆయకట్టుకు, ఏపీలోని వేలేరుపాడు మండలానికి కుడి కాలువ, కుక్కునూరు మండలానికి ఎడమ కాలువ కింద నీళ్లు పారుతాయి. రెండు కాలువల కింద 13,300 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రాజెక్టు మూడు గేట్లలో ఒకటి పని చేయకపోవడంతో 1989లో కట్టకు భారీగండి పడింది. అప్పట్లో ఏపీలోని కమ్మరిగూడెం కొట్టుకుపోయింది. అల్లూరినగర్‌, ఒంటిబండ, వసంతవాడ గ్రామాలు దెబ్బతిన్నాయి. అప్పట్లో గండిపడిన చోటే క్రస్ట్‌ గేట్ల భాగం పక్కనే రమణక్కపేట వైపు మరోసారి గురువారం గండిపడింది. 1998లో అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో రూ.15 కోట్లతో

చిన్నారి సహస్రకు చేయూతనిచ్చిన వోడితల ప్రణవ్

- అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి ఎల్ఓసి అందజేత
- మా పాపను కాపాడిన ప్రణవ్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం.
- మానవత వాదికి కృతజ్ఞతలు తెలిపిన సహస్ర తల్లిదండ్రులు

జమ్మికుంట, జూలై 19 (నినాదం న్యూస్): జమ్మికుంట మండలం వావిలాల గ్రామానికి చెందిన మేడిపల్లి శ్రీనివాస్ స్వప్న కూతురు సహస్ర (4) అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం చేపించలేక ఆర్థిక పరిస్థితి బాగోలేక తమ కూతురిని కాపాడాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ దృష్టికి వెళ్లారు. వెంటనే స్పందించిన ప్రణవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండు లక్షల 50 వేల రూపాయలకు ఎల్ఓసి అందించి హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పటల్లో సహస్రకు చికిత్స అందించే విధంగా ఏర్పాటు చేయగా ప్రస్తుతం పాప పూర్తి ఆరోగ్యంతో ఉంది. శుక్రవారం చిన్నారి సహస్రతో వారి తల్లిదండ్రులు శ్రీనివాస్ స్వప్నాలు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చి ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద, నిరుపేద కుటుంబానికి చెందిన మా చిన్నారికి అనారోగ్యం సమస్య రాగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ నువ్వు కలిసి సమస్యను తెలుపగా మానవతా దృక్పథంతో చిన్నారి చికిత్సకు సహకరించి మా పాపకు పునర్జన్మను ప్రసాదించారని వారు తెలిపారు. సహస్ర మెదడుకు సంబంధించి "థర్డ్ వెంట్రుకల్ సిస్టమ్" అనే వ్యాధితో బాధపడుతోందని చిన్నారి చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ తిరిగామని చికిత్స కోసం రూ. 2.50 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారని వారు తెలిపారు. కానీ అన్నిడబ్బులు చెల్లించలేని పరిస్థితిలో.. ఈ విషయాన్ని పలువురు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ప్రణవ్‌బాబు దృష్టికి తీసుకువెళ్లండి మీకున్యాయం జరుగుతుందని చెప్పగా ప్రణవ్‌బాబును కలవడం జరిగిందని వెంటనే స్పందించిన ఆయన ప్రభుత్వంతో చర్చించి రూ. 2,50,000లను సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ ఓ సి మంజూరు చేయించారని తెలిపారు. నెలరోజుల క్రితం హైదరాబాద్ లోని నిమ్స్ లో సహస్రకు చికిత్స నిర్వహించగా ప్రస్తుతం ఆరోగ్యంగా ఉందని కుటుంబసభ్యులు తెలిపారు. పేదరికంలో ఉన్న తన చిన్నారి చికిత్సకు అండగా నిలిచి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్ వో సి ఇప్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబుకు చిన్నారి సహస్ర తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

COLORCHIPS NEW MEDIA LIMITED

CIN : L52110TG1985PLC051404
రిజిస్టర్డ్ ఆఫీస్: ఇం.నెం. 8-3-833/85 & 85ఎ, ప్లాట్ నెం. 85, ఫేజ్-1, కమలపురి కాలనీ, హైదరాబాద్-500073, తెలంగాణ, ఇండియా.
ఇ-మెయిల్ ఐడి: accounts@colorchipsindia.com, వెబ్‌సైట్: www.colorchipsindia.com,

30 జూన్, 2024తో ముగిసిన 1వ త్రైమాసికపు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల పట్టిక

(రూ.లలో)

క్ర. సం.	వివరములు	స్వతంత్ర			
		త్రైమాసికపు ముగింపు			సంవత్సరపు ముగింపు
		30.06.2024 (ఆడిట్‌కానివి)	31.03.2024 (ఆడిట్‌అయినవి)	30.06.2023 (ఆడిట్‌కానివి)	31.03.2024 (ఆడిట్‌అయినవి)
1.	ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం)	2490963.00	2200456.00	1000000.00	3700456.00
2.	నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్ను మరియు మినహాయించిన ఐటమ్‌లకు ముందు)	(1163324.71)	(2098631.18)	(2132110.25)	(8192490.00)
3.	నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్నుకు ముందు మినహాయించిన ఐటమ్‌ల తరువాత)	(1163324.71)	(2098631.18)	(2132110.25)	(8192490.00)
4.	నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్ను తరువాత (మినహాయించిన ఐటమ్‌ల తరువాత)	(1163324.71)	(2098631.18)	(2132110.25)	(8192490.00)
5.	ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (పొందిన లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(89671456.71)	(1568301.18)	(2132110.25)	(7662160.00)
6.	ఈక్విటీ షేర్ క్యాపిటల్	17009900.00	85049500.00	85049500.00	85049500.00
7.	ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-)				
	1. బేసిక్ (రూ.):	(0.0684)	(0.0184)	(0.0251)	(0.0901)
	2. డైల్యూటెడ్ (రూ.):	(0.0684)	(0.0184)	(0.0251)	(0.0901)

గమనికలు:

1. పైన తెలిపిన 30.06.2024 నాటితో ముగిసిన 1వ త్రైమాసికపు ఆడిట్‌కాని మరియు ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశమును సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో దాఖలు చేసినారు. 30.06.2024 నాటితో ముగిసిన 1వ త్రైమాసికపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లు అనగా (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.colorchipsindia.com వద్ద కూడా లభించును.
2. పైన తెలిపిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా పరిగణించబడి సిఫార్సుచేయబడినవి మరియు తేది: 19.07.2024న జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి.

బోర్డు వారి ఆదేశానుసారం
Colorchips New Media Limited కొరకు
సం/- ఆర్.ఎస్. సుధీర్
(మేనేజింగ్ డైరెక్టర్)

తేది: 19.07.2024,
ప్రదేశం: హైదరాబాద్

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికునికి గాయాలు

జమ్మికుంట, జూలై 19 (నినాదం న్యూస్)తాటిచెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడగా గీత కార్మికినికి గాయాలైన సంఘటన ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసేడు గ్రామానికి చెందిన నాగపూరి సంతోష్ గౌడ్ రోజు వారి కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు నుండి కల్లు తీసే క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలయ్యాయి... గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా సంతోష్ గౌడ్ ని చికిత్స నిమిత్తం జమ్మికుంట లోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స నిర్వహించారు. సిరిసేడు గౌడ సంఘం అధ్యక్షుడు దేశిని మల్లయ్య మాట్లాడుతూ కుల వృత్తి నే నమ్ముకొని కల్లు గీస్తూ జీవనం సాగిస్తున్న నాగపూరి సంతోష్ గౌడ్ ప్రమాదవశాస్తూ తాటిచెట్టుపై నుండి కిందపడి వెన్నుముక కు,కాలు తొంటిబాగాన తీవ్రగాయాలు అయ్యాయని వైద్య ఖర్చుల నిమిత్తం, కుటుంబపోషణకు ప్రభుత్వం వెంటనే స్పందించి అతనికి ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు.

ప్రజలకు, పోలీసులకు మధ్య
వారధి మీడియా
జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 19(నినాదం న్యూస్): శుక్రవారం రోజున అసిఫాబాద్ జిల్లా ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు,జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. సమావేశంలో ముఖ్యంగా జిల్లాలో లా అండ్ ఆర్డర్ సమస్యలు, అసంఘిక కార్యకలాపాలు, గంజాయి, గుట్కా, గుడుంబా లాంటి అక్రమ రవాణా అరికట్టడం, రోడ్డు ప్రమాదల నివారణకు చర్యలు, మైనర్స్ రాష్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, గంజాయిమత్తులో యువత, భూదందాలు, ఆందోళనలకు గురిచేసే రౌడీషీటర్లపై చర్యలు, లని పలు అంశాలపై చర్చించడం జరిగింది. అదేవిధంగా 30 పోలీస్ ఆక్ట్ యొక్క ప్రాముఖ్యత, మార్కెట్, రద్దీగాల ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య వివిధ అంశాలపై చర్చించడం జరిగింది. మీడియా సహాయసహకారాలతో ప్రజలలో అవగాహనా కల్గించి మార్పు తీసుకొని రావచ్చని ఎస్పీ అన్నారు.ప్రజలకు పోలీసులకు మధ్య వారధిగా మీడియా వ్యవస్థ పని చేయాలనీ అన్నారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న కమ్యూనిటీ పోలీ సింగ్ కార్యక్రమాలు,ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం జిల్లాలో గంజాయి డ్రగ్స్ వంటి నిషేహిత మత్తు పదార్థాల నియంత్రణకు షీ టీమ్ కళాబృందం ద్వారా అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను మీడియా సహకారంతో ప్రజలకు చేరవేయవలసిందిగా ఎస్పీ కోరారు.

కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, ఎస్బిసిఐ రాణా ప్రతాప్,ఆర్ఐ అడ్మిన్ పెద్దయ్య జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీక బోనాలు.
అల్ఫోర్స్ స్కూల్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి

జమ్మికుంట, జూలై 19 (నినాదం న్యూస్) : తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బోనాల ఉత్సవాలను ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ హుజూరాబాద్‌లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ స్కూల్స్ చైర్మన్ డా.వి. నరేందర్ రెడ్డి పాల్గొని బోనాల ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేసారు. ఆషాడమాసంలో బోనాల ఉత్సవాల ను జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. భోనం అనగా భోజనం అని అర్థం.ఆషాడ మాసంలో అమ్మవారు తమ పుట్టింటికి వెళ్తారని అమ్మవారిని భోనంతో ఎదుర్కొని ఓడి బియ్యం, చీరే,సారెలను అమ్మ వారికి అందించి పూజిస్తారని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుతో పటుగా తమ సంస్కృతి ఆచార సంప్రదాయాలను గురించి తెలుసుకోవాలని చైర్మన్ వి నరేందర్ రెడ్డి విద్యార్థులకు తెలిపారు. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రెడ్ డే వేడుకల్లో పాల్గొని చిన్నారులు అద్భుత ప్రసంగం చేశారు. నిన్న జరిగిన హౌజు ఎలక్షన్స్ విజేతలకు బహుమానాలు అందివడం జరిగింది. ఈ కార్యక్రమ్ లో చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి , ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి క్యాంటీన్లను వెంటనే ప్రారంభించాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 19 (నినాదం న్యూస్): మహిళల అభివృద్ధి కోసం చేయూతనందించే దిశగా ప్రభుత్వం మహిళా శక్తి పథకం ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా శక్తి పథకం కింద ఏర్పాటు చేస్తున్న క్యాంటీన్ పనులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా వైద్యాధికారి తుకారంతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహి ళల ఆర్థిక అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకం ద్వారా చేయూతనందించడం జరుగుతుందని, క్యాంటీన్ త్వరగా ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులకు క్యాంటీన్ ఉపయోగకరంగా ఉంటుందని, క్యాంటీన్లు నాణ్యమైన అల్పాహారం, వస్తువులు ఉండే విధంగా చూడాలని తెలిపారు. మహిళా శక్తి పథకం తో మహిళ సంఘాలకు అదనపు ఆదాయం సమకూరుతుం దని తెలిపారు. సోమవారం నాటికి క్యాంటీన్ ప్రారంభిం చేందుకు సిద్ధం చేయాలని, ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపు ప్రాజెక్టు అధికారి రామకృష్ణ, ఆసుపత్రి పర్యవేక్షకులు చెన్నకేశవులు, తహసిల్దార్ శ్రీనివాస్ రావు, ఎ. పి. ఎం. శ్రీనివాస్, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుండాయిపేట్‌లో ఉచిత వైద్య శిబిరం

సిర్పూర్, జూలై 19(నినాదం న్యూస్): సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలంలోని గుండాయిపేట గ్రామంలో కాగజ్నగర్ ప్రజా లైఫ్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ కాటు వలన అనేక వ్యాధులు సంక్రమిస్తున్నాయన్నారు. డెంగ్యూ, చికెన్ గునియా, మలేరియా వ్యాధుల నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. ఈ సీజన్ లో నీటి నిలువ లేకుండా చూడాలని, తొట్టెలు, కూలర్లు ఖాళీ చేయాలని దోమల బ్రీడింగ్ అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ డా.సాయి వివేక్, ఆర్థోపెడిక్ సర్జన్ డా. శ్రావణ్ కుమార్, నాయకులు దుర్గం యశ్వంత్, వాను పటేల్, బండి రాజేందర్ గౌడ్, దుర్గం మోతీరామ్, బందు పటేల్, ఎల్ములే మల్లయ్య, తిరుపతి గౌడ్,ఎల్ములే మధుకర్, కుంచాల సత్తయ్య, మడపుకార్ శ్రీకాంత్, మృత్యుంజయ కవిరాజ్, మోరేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను పట్టించుకునే వారెవరు?

- పశువుల పేడ, మురికినీటితో దోమలు, ఈగలు విలయతాండవం
- సంవత్సరాల తరబడి అభివృద్ధికి నోచుకొని పాఠశాల
- మండల పరిషత్ పాఠశాల అంటే అంత చులకనా....
- పట్టించుకోని ఉపాధ్యాయులు



బెల్లంపల్లి, జూలై19 (నినాదం న్యూస్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం లోని తాండూరు మండలం తాండూరు గ్రామంలోని ఎంపిపిఎస్(చిన్న బడి)ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి.భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఈ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా కనిపిస్తున్నాయి.పాఠశాల పరిసరాల్లో నిత్యం వర్షపు మురికి నీటితో నిండి ఉండడం,తరగతి గదుల ముందు,విద్యార్థులకు వంట చేసే వంటశాలలోను పశువుల పేడతో దోమలు,ఈగలు వ్యాప్తి చెందుతు విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలకు ప్రధాన గేటు లేకపోవడం వలన పశువులు పాఠశాలలోకి చొచ్చుకొని రావడం,అవి అక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటుండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు పటిష్టంగా రక్షణ లేకపోవడంతో పాఠశాల పరిసర ప్రాంతాలు వ్యర్థ పదార్థాలతో మురికి నీటితో దోమలు,ఈగలు, విష కీటకాలు సైతం విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయి. పాఠశాల పరిసర ప్రాంతాల్లో రక్షణ ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత పాఠశాల ఉపాధ్యా యులకు లేదా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నా రు.తరగతి గదులను ప్రతిరోజు విద్యార్థులే చీపురులు పట్టి శుభ్రం చేసుకుంటుండం గమనార్హం.లక్షల రూపాయల జీతాలు తీసుకుంటు ప్రభుత్వ ఉపాధ్యాయులు కాలక్షేపం కోసం పాఠశాలకు వస్తున్నారే తప్ప పాఠశాలను శుభ్రపరచడం విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి వారు పనిచేయడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడి వేతనం నుండి సుమారు పదిమందిని విద్యా వాలంటీర్లను ఏర్పాటుచేసి పాఠశాలలో అన్నిరకాల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించవచ్చునే వాదనలు సైతం వ్యక్తం అవుతున్నాయి. గత10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలోను ఈ ప్రభుత్వ పాఠశాల ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేకపోవడం గమనార్హం.గత ప్రభుత్వ హయాంలో మనఊరు మనబడి అనే ఎన్నో కార్యక్రమాలను చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలికిన నాటి పాలకులు ఈ పాఠశాలకు ఎలాంటి సౌకర్యాలు సమకూర్చలేదనే ఆరోపణలు సైతం వ్యక్తమవుతున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా తాండూరు మండల పరిషత్ పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మండల విద్యాధికారి....

తాండూరు ఎంపిపిఎస్ పాఠశాలకు ప్రహరీ గోడల నిర్మాణం,అదేవిధంగా ప్రధాన గేటు ఏర్పాటుకై సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు పంపాము. పాఠశాల ప్రారంభానికి ముందు పాఠశాలలో పశువులు వస్తున్నాయి. పాఠశాల పనిమనిషి పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తుంది,పాఠశాల ఆవరణలో మైదాన ప్రాంతం కొద్దిగా లోతుగా ఉండడంతో నీరు నిలువ అవుతుందని ఆ పనులు కూడా పూర్తిచేస్తాము..

మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు ఘన స్వాగతం

మాజీ మహిళ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్



సుల్తానాబాద్, జూలై 19 (నినాదం న్యూస్): బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ గౌడ్ కు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ మహిళ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ఘనస్వాగతం పలికిబోకే అందజేసి శాలువాతో సన్మానించారు.శుక్రవారం హైదరాబాద్ నుండి పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు, కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లిలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభానికి వెళుతున్న సందర్భంగా సుల్తానా బాద్ లో మంత్రులు బిసి సంక్షేమ ప్రమాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ స్వాగతం పలికి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పన్నాల రామన్న, ము త్యాల రవీందర్, కుమార్ కిషోర్,అంతటి సాగర్ గౌడ్,అంతటి లక్ష్మణ్ గౌడ్, ఫారుక్ తో పాటు అ ధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు రాష్ట్రమంతట
ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

టియుడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ గౌడ్

సుల్తానాబాద్, జూలై 19 (నినాదం న్యూస్): ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులందరికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు)రాష్ట్రఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కోరారు.శుక్రవా రం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జరిగిన ఫామ్ ఆయిల్ రైతుల సభకు హాజరైన మంత్రికి సంఘం ఆధ్వర్యంలో వినతిప త్రం అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల%శీ%ద రికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించింద ని తెలిపారు. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టు లకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల సర్వీసులో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నా రని, స్టేట్ అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టు లకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచితంగా,ఇతర జిల్లా లో ప్రయాణించేందుకు 1/3వ వంతు చార్జీలు తీసుకుంటు న్నారని పేర్కొన్నారు.అలాగే అక్రిడే షన్ కార్డులు గల జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యా ప్తంగా అన్నిరకాల ఆర్టీసీ బస్సుల్లోఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు బాలె శివప్రసాద్,సోన్నా యి టెంకం చంద్రమౌళి,రావి కోటేశ్వర్లు ఆర్ మృ త్యుం జయం,గుడ్ల శ్రీనివాస్,అనంతరెడ్డి, శ్రీమం తుల కొండల్,రావి మధుకర్,వీరగోని రమేష్,మే కల మల్లేష్,సదానందం,సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ జోన్
రైతు మహా సంబరాలు

హైదరాబాద్, జులై 19(నినాదం న్యూస్): బ్యాంకు జాతీయకరణ దినోత్సవం సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా కిసాన్ దివాస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించింది. తెలంగాణలోని అన్నిబ్యాంక్ శాఖలలో వ్యవసాయ రంగంలో వివిధ రకాల రుణాలు మంజూరు చేయబడి, పంపిణీ చేయబడ్డాయి. నిజామాబాద్ శాఖలో బ్యాంక్ కిసాన్ లోన్ మేళాను నిర్వహించింది. తెలంగాణ జోనల్ మేనేజర్ ఎస్.పి. బిస్వాల్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రైతులు, వ్యవసాయ రంగంలోని వ్యవస్థాపకులకు బ్యాంక్ రుణాలు మంజూరు చేసి,పంపిణీ చేసింది. జోనల్ మేనేజర్ ఎస్.పి. బిస్వాల్ వివిధ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ బ్యాంక్ తీసుకుంటున్న వివిధ చర్యల గురించి వివరించారు. ఇదే తరహాలో ఈ జోన్‌లోని వివిధ శాఖలలో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించారు.

తండ్రి మందలించాడని....

ధర్మారం జూలై 19(నినాదం న్యూస్): మల్లాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ళ మహేష్, (26 సం) తన తండ్రి మంద లేచాడని గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మల్లపురంలో చోటుచేసుకుంది ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు గతంలోనే తన తండ్రి నీ బండి సెల్ ఫోన్ కొనివ్వాలని డిమాండ్ చేయగా వాటిని కొనిచ్చిన తర్వాత కూడా తొలి ఏకాదశి రోజు బండితో బయటికి వెళ్తానని నేరెళ్ల మహేష్ అడగగా తండ్రి, వద్దని వారించినందుకు ఇంటి వెనకాల ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా అది గమనించిన తండ్రి కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా హాస్పిటల్ లోనే మృతి చెందాడని మృతుడి తండ్రి భూమయ్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపాడు.

సంపాదకీయం

వ్యవసాయానికి అండ కావాలి !

వ్యవసాయానికి అండగా నిలిచి దానిని పండగ చేస్తేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. మనది వ్యవసాయిక దేశం. ఈ విషయాన్ని మరచి పాలకులు వ్యవసాయ అభివృద్ధి ప్రణాళికల విషయంలో పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. పారిశ్రామిక రంగానికి ఇచ్చిన ప్రోత్సాహం ఇవ్వడం లేదు. ఈ రంగానికి ప్రోత్సాహం ఇచ్చి, ఆధునీకరస్తే దేశ ఆర్థిక పరిస్థితి మారుతుంది. వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఉపాధి, ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్త బలపడుతుంది. బడ్జెట్ చర్చల్లో ఎక్కడా వ్యవసానికి పెద్దపీట వేసిన దాఖలాలు లేవు. దేశంలో ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్నా ఇప్పటికీ మనలను కాపాడుతున్నది వ్యవసాయమే. ఈ విషయం గుర్తించ, నిపుణలు సలహాలు తీసుకుని ముందుకు సాగాలి. ఎందుకనో పాలకులు ఎవరు వచ్చినా ఈ దిశగా కృషి చేయడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రకటించిన ప్రధాని మోడీ తన పదేళ్ల కాలంలో వ్యవసాయాభివృద్ధికి గట్టి చర్యలు తీసుకోలేదు. రైతులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోలేదు. రైతులు ఎవరికి వారు తమ స్వశక్తితో పంటలు పండిస్తూ పోతున్నారు. అప్పులపాలవు తున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అయినా ప్రభుత్వాల్లో కదలిక రావడం లేదు. రైతులకు ఆత్మాభిమానం ఎక్కువ. చేసిన అప్పులు తీర్చలేకపోతే పొలాలు అమ్ముకుని, వ్యవసాయం మానుకోవడం లేదా ఆత్మహత్య చేసుకోవడం చూస్తున్నాం. ఈ పరిస్థితిని మార్చగలిగే పాలకులు రావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతురుణమాఫీ వల్ల తాత్కాలికంగా రైతులకు ఊరట దక్కనుంది. ఇది శాశ్వత సమస్య పరిష్కారం చూపదు. అలాగే రుణమాఫీలను ఇకముందు ప్రకటించే అవసరం రాకుండా చూసుకోవాలి. అందుకు అనుగుణంగా బలమైన వ్యయసాయ విధానం అవలంబించాలి. వ్యవసాయానికి ఏమి అవసరమో గుర్తించి ముందుకు సాగాలి. అయితే రుణమాఫీని కూడా తప్పుపట్టి పబ్బం గడుపుకోవాలని రాజకీయా పార్టీలు చూస్తున్నాయి. అలాకాకుండా రైతులు బాగు పడేందుకు తమవద్ద ఉన్న పరిష్కారాలు చెబితే బాగుంటుంది. రుణమాఫీని కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యతిరే కించిన తీరు ఆశ్చర్యాన్ని కలిగించింది. స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రుణమాఫీ చేశారని బండి విమర్శించడం దారుణం. రుణమాఫీ చేయకుంటే ఎప్పుడని అడుగుతారు. చేస్తే.. ఇలా విమర్శలకు దిగుతారు. కెటిఆర్ అయితే అధికారం తమది కాదు కనుక తామున్నదే విమర్శలు చేయడానికి అని ఫిక్స్ అయ్యారు. అందుకే ఆయన అడద్దిడ్డంగా విమర్శలు చేస్తూనే ఉంటారు. కెటిఆర్ బాటలోనే బండి, ఇతర బిజెపి నేతలు విమర్శించడమే సహేతుకంగా లేదు.ఎందుకంటే కేంద్రంలో మోడీ ప్రభుత్వం వ్యవసాయాన్ని ఆదుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆదుకునే ప్రయత్నాలు చేస్తున్న రాష్ట్రాలను అభినందించడం లేదు. కేవలం రాజకీయాలు చేయడమే వీరు కూడా పనిగా పెట్టుకున్నట్లుగా ఉంది. నిజానికి ప్రజా ప్రభుత్వాలు రైతాంగం పడుతున్న కష్టాలను గుర్తించి, వారి పురోగతిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ అంద జేయడం నిజంగానే అభినందించాల్సి విషయం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముందుక రావడం మంచి పరిణామం. అయితే ఇది పూర్తిగా రైతుల జీవితాలను బాగు చేస్తుందని చెప్పలేం. ఇది మంచి ప్రయత్నం గానే చూడాలి. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ అనే అంశం దేశంలోనే అత్యంత సాహసోపేత నిర్ణయం. ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి ఊతమివ్వడం అనివార్యం కావాలి. దేశానికి వెన్నెముక రైతు అంటూ ప్రకటనలు ఇవ్వకుండా వారికి వెన్నుదన్నుగా ఉండాలన్న సంకల్పం కావాలి. సాగునీటి రంగాన్ని వృద్ధి చేసేందుకు ప్రాజెక్టులు నిర్మించి వాటిని అందుబాటులోకి తేవాలి.సాగునీరు అందుబాటులోకి వచ్చాక, విద్యుత్ కూడా అందుబాటులో ఉండేలా చేయాలి. మార్కెట్లను బలోపేతం చేసిన మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు చేయగలగాలి. పంటలు ఏవి వేయాలో, ఏవి వేస్తే లాభమో కూడా రైతులను చైతన్యం చేయాలి. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచి సాగునీరు. విద్యుత్ ఇస్తే రైతులు బంగారం పండిస్తారు. దేశానికి కడుపు నిండా బువ్వ పెడతారు. ఈ దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. అందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. ఇంతకాలంగా దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న పల్లెలను, కర్షకులను ప్రకృతిని నిర్లక్ష్యం చేయడంతోనే వ్యవసాయ రంగం దెబ్బతింటున్నది. అందుకే ఆహార పదార్థాలు దిగుమతి చేసుకునే దుస్థితి ఏర్పడిరది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పట్టించుకోక పోవడంతో పేదరికం ఇంకా విలయతాండవం చేస్తున్నది. రైతుల ఆత్మహత్యలు, నేతన్నల ఆకలిచావులు ఆగడం లేదు. సాగు, తాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. రుణమాఫీకి రేవంత్‌రెడ్డి రూ.31వేల కోట్లు ఖర్చు చేయబోతున్నారు. మానవీయ కోణంలో ఆలోచిస్తే కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ కోసం ఖర్చు చేస్తున్నది. అంతేకాక రైతు భరోసా కోసం రూ.8 నుంచి రూ.10 వేల కోట్లు, పంట బీమా, రైతు బీమాకు రూ.5 నుంచి పది వేల కోట్లు ఖర్చు పెడుతున్నది. ఇవే గాక పంట రుణాలు, ఇతరత్రా రుణాల రాయితీల కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నది. ఇవన్నీ పెట్టుబుడుగలుగానే గుర్తించాలి. రైతే దేశానికి వెన్నెముక అని ఉపన్యాసాలిచ్చి వెడుతున్నారే తప్ప, రైతుల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేవారెవ్వరూ కారనరావడం లేదు. పంటలకు బీమా అందించలేకపోయారు. కొత్త వ్యవసాయ విధానాలు అవలంబించాల్సి ఉంది. ఇందుకు తెలంగాణలో అడుగు పడాలి.అప్పుడు దేశమంతా తెలంగాణ మోడల్ అని అభినందిస్తారు. రైతులు కూడా కష్టపడడానికి మరింత ముందుకు వస్తారు. ఈ దిశగా రేవంత్ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించాలి.

జూలై 20
అంతర్జాతీయ చంద్ర దినోత్సవం

మామ ఒడిలో మనిషి:

చందమామ రావే...జాబిల్లి రావే...కొండెక్కి రావే...గోగి పూలు తేవే....ఇవన్నీ చిన్నప్పుడు మనం అందరం అమ్మ నోటి నుండి విన్నాం. అయితే నిజంగా చందమామ రాదు. మనమే అక్కడకు వెళ్ళాలి. 1969 వరకూ ఇది ఒక స్వప్నం.

కల నిజమైన వేళ :

"మనిషికి ఇదొక చిన్న అడుగే కానీ, మానవాళికి గొప్ప ముందడుగు" చంద్రుని మీద కాలు మోపిన తర్వాత నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ అన్న మాట ఇది. 1969 జులై 20న నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రుని మీద అడుగుపెట్టారు. అమెరికా వ్యోమగాములు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ ఎడ్విన్ బజ్ ఆల్డ్రిన్ 20 జూలై 1969న చంద్రునిపై అడుగు పెట్టిన మొదటి మానవులుగా చరిత్రకెక్కారు.

అంతర్జాతీయ చంద్ర దినోత్సవం:

అపోలో 11 మిషన్‌లో భాగంగా నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై దిగిన వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జూలై 20 న అంతర్జాతీయ చంద్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. అంతర్జాతీయ చంద్ర దినోత్సవం చరిత్రలో మానవుడు మొదటిసారిగా చంద్రునిపై అడుగుపెట్టిన రోజుగా గుర్తించబడుతుంది. అంతర్జాతీయ చంద్ర దినోత్సవం యొక్క మొదటి ప్రపంచ వేడుక 20 జూలై 2022న జరిగింది. అంతరిక్ష పరిశోధనలో అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడానికి స్థిరమైన చంద్ర అన్వేషణను నిర్వహించడం ఎంత కీలకమో సాధారణ ప్రజలకు తెలియజేయడం లక్ష్యం. మూన్ విలేజ్ అసోసియేషన్ ప్రకారం అంతర్జాతీయ చంద్ర దినోత్సవం 2024 చంద్రుని యొక్క స్థిరమైన వినియోగం, అన్వేషణ, చంద్ర గ్రహంపై చుట్టుపక్కల కార్యకలాపాల నియంత్రణల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం, ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతర్జాతీయ చంద్ర దినోత్సవం 2024 యొక్క థీమ్ "నీడలను ప్రకాశవంతం చేయడం."

మామ మీద మనిషి చరిత్ర:

సోవియట్ యూనియన్ ద్వారా చంద్రునిపై ల్యాండ్ చేయడానికి మానవజాతి యొక్క ప్రయత్నాలు అంతరిక్షంలోకి ప్రారంభించబడ్డాయి. 1960ల చివరి నాటికి చంద్రునిపైకి మనిషిని పంపాలని అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నెడీ జాతీయ లక్ష్యం ప్రకటించిన ఎనిమిది సంవత్సరాల తర్వాత గ్రాండ్ అపోలో 11 మిషన్ జరిగింది. జూలై 20, 1969న, అపోలో 11 ఇద్దరు వ్యోమగాములను చంద్రుని ఉపరితలంపైకి తీసుకువెళ్లింది. 16 జూలై 1969 ఉదయం 9:32 గంటలకు కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి ముగ్గురు వ్యోమగాములతో అపోలో 11 టేకాఫ్ అయింది.

నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ మిషన్ కమాండర్. మూడు రోజుల తర్వాత జూలై 19న అంతరిక్ష నౌక చంద్ర కక్ష్యలోకి ప్రవేశించింది. ఆర్మ్‌స్ట్రాంగ్ ఆల్డ్రిన్‌లతో కూడిన చంద్రుని మాడ్యూల్ "ఈగిల్" మరుసటి రోజు ప్రధాన కమాండ్ మాడ్యూల్ నుండి విడిపోయింది. ఈగిల్ చంద్ర ఉపరితలాన్ని తాకినప్పుడు ఆర్మ్‌స్ట్రాంగ్ తన చారిత్రక సందేశాన్ని టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లోని మిషన్ కంట్రోల్‌కి ఈగిల్ దిగింది అనే సమాచారాన్ని పంపాడు. రాత్రి 10:56 గంటలకు ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రుని ఉపరితలంపై అడుగు పెట్టాడు. శాస్త్ర సాంకేతిక రంగంలో సాధించిన అత్యంత అద్భుతమైన విజయం అది.

తెలుసుకున్న నిజాలు:

అపోలో 11 మిషన్ చంద్రుడు వేడిగా ఏర్పడిందని అది కనీసం 800 మిలియన్ సంవత్సరాల పాటు మాగ్మాటిక్ గా యాక్టివ్‌గా ఉందని తెలిపింది. ఆ ప్రాజెక్టు ఫలితం మరెన్నో విజయాలకు, ఆవిష్కరణలకు నాంది పలికింది. ఆ మిషన్ కోసం అభివృద్ధి చేసిన సాంకేతికత ప్రస్తుతం మనకు నిజజీవితంలో ఎన్నో రకాలుగా ఉపయోగపడుతోంది.

జనక మోహన రావు దుంగ
8247045230

బైడెన్ పట్ల డెమాక్రట్లలో అసమనం

అభ్యర్థిత్వం మార్చాలన్న డిమాండ్
తప్పుకుంటేనే మంచిదన్న ఒబామా
కమలాహ్యారిస్ వైపు అందరి చూపు

వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఉత్కంఠ రేపుతున్నాయి.. ఓ వైపు దాడి తర్వాత మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో దూకుడుతో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.. మరోవైపు ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ కూడా ప్రచారాన్ని నిర్వహిస్తున్నప్పటికీ.. డెమోక్రాట్లలో ఆయన ఆరోగ్య పరిస్థితి పార్టీలో టెన్షన్ పుట్టిస్తోంది.. ఇలా అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ అధికార డెమోక్రాటిక్ పార్టీలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రస్తుత అధ్యక్షుడు, డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి జో బైడెన్ తీరు, వ్యవహార శైలి పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ.. ఆయనను మార్చాలనే డిమాండ్లు సొంత పార్టీలోనే వెల్లువెత్తుతున్నాయి. బైడెన్‌కు ప్రత్యామ్నాయం కమలా హ్యారీస్ అన్న విషయం బాగా వినిపిస్తోంది. ఈ విషయాన్ని బైడెన్ వర్గాలు కూడా నిజమే అన్నట్లు తలూపుతున్నారు. దాదాపు చాలా మంది బైడెన్ కంటే కమలా హ్యారిస్ బెటర్ అంటూ పేర్కొంటుండటం సంచలనంగా మారింది..ఈ ఏడాది నవంబర్‌లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరపున జో బైడెన్ మరోసారి రేసులో పాల్గొనేందుకు ఆసక్తిగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల ఆయన మతిమరుపు సమస్యతో బాధపడుతున్నారు. పలుమార్లు సభల్లో వింతగా ప్రవర్తించారు. దీనికి తోడు ప్రత్యర్థి రిపబ్లికన్ నేత ట్రంప్.. ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. దీంతో బైడెన్ కు వ్యతిరేకంగా డెమోక్రాట్లలో అసహనం వ్యక్తం అవుతోంది. ఎన్నికల్లో పోటీ చేసే అంశంపై జో బైడెన్ పునరాలోచించాలని భావిస్తున్నట్లు మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తెలిపారు. బైడెన్ విజయావకాశాలు సన్నగిల్లినట్లు ఒబామా అంచనా వేస్తున్నారు. బైడెన్ తన అభ్యర్థిత్వాన్ని మరోసారి ఆలోచించాల్సి వస్తుందన్నారు. వాషింగ్టన్ పోస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒబామా ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని తమ పార్టీ నేతలకు కూడా చెప్పినట్లు ఒబామా పేర్కొన్నారు. ఒబామా దేశాధ్యక్షుడిగా ఉన్న సమయంలో.. 2009 నుంచి 2017 వరకు జో బైడెన్ ఉపాధ్యక్షుడిగా చేశారు. ఈసారి రేసు నుంచి బైడెన్ తప్పుకోవాలని చాలా మంది డెమోక్రాట్లు అభిప్రాయ పడుతున్నారు. ఇక ఒబామా కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం గమనార్హం. ప్రస్తుతం బైడెన్ కోవిడ్‌తో బాధపడుతున్నారు. ఆయన తన ఇంట్లోనే ఉన్నారు. కానీ తన వయసు, ఫిట్‌నెస్ విషయంలో వస్తున్న ఆరోపణలను ఆయన ఖండిరచారు. వైట్‌హౌజ్‌కు రేసులోనే ఉన్నట్లు కూడా వెల్లడిరచారు. గతవారం రిపబ్లికన్ ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన డిబెట్‌లో బైడెన్ తడబడ్డారు. కొన్నిసార్లు అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలు డెమోక్రాట్లను కలవరానికి గురిచేస్తున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షునిగా సర్వీస్ చేసేందుకు ఆయన సమర్థత సరిపోదనే మాట వినిపిస్తోంది. అంతేకాకుండా ఇటీవల న్యూస్ ఏజెన్సీలు జరిపిన సర్వేలు కూడా బైడెన్‌కు ప్రత్యామ్నాయం కమలా హరీస్ అని చెబుతున్నాయి. ఈ సర్వేల్లో ట్రంప్`బైడెన్ ఇద్దరి కంటే 6 పాయింట్ల ముందంజలో కమలా హరీస్ ఉన్నారట. డెమోక్రాట్లలోని 10మందిలో ఆరుగు కమలా హ్యారిస్ కు మద్దతు తెలపగా.. ఇద్దరు సూటవ్వరని.. మరో ఇద్దరు తెలియదని చెప్పినట్లు ఓ సర్వే తెలిపింది.. మెజారిటీ డెమొక్రాట్‌లు కమలా హారిస్ వైపు నిలుస్తుండటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.. ఈ క్రమంలోనే అధ్యక్ష ఎన్నికల బరి నుంచి తప్పుకోవాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై ఒత్తిడి పెరుగుతోంది. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను ఓడించే సత్తా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌కు ఉందని పలువురు ఆమెకు మద్దతు తెలుపుతున్నారు.

రైతు సంక్షేమానికి పాల్పడ్డ
ఘనత కెసిఆర్‌దే

అనేక పథకాలతో వారికి అండగా నిలిచారు
ఇప్పుడే రైతులు నానా యాతన పడుతున్నారు
ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. రైతును రాజు చేశారు. దండగన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్‌దేనని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రెండు దఫాలుగా పంటల రుణమాఫీ చేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతుకు, అతని కుటుంబానికి ఆర్థిక భరోసా నింపారు. కొత్త ప్రాజెక్టులతో పాటు పెండిరగ్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించి రైతులకు కరెంట్ కష్టాల నుంచి విముక్తి చేశారు. వీటన్నింటితో పాటు మరిన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి.. రైతులను రాజులుగా తయారు చేశారు కేసీఆర్. కానీ అదే కాంగ్రెస్ గవర్నమెంట్‌లో రైతులు అరిగోస పడుతున్నారు. లక్ష రూపాయాల వరకు రుణమాఫీ అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. చివరకు లక్ష వరకు రుణాలున్న చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రేవంత్ సర్కార్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. రేషన్ కార్డు లేదని చాలా మందికి రుణాలు మాఫీ చేయలేదని సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కేసీఆర్ హయాంలో సాగుకు స్వర్ణయుగం.. లక్ష కోట్లకు పైగా సంక్షేమం జరిగిందని తెలిపారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రైతన్నకు నేరుగా లక్షల కోట్ల రూపాయాల ఆర్థిక సాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు.రైతుభంధు పథకం కింద 69 లక్షల మంది రైతులకు రూ. 72,972 కోట్లు అందించారు. 11 వేల మంది రైతు కుటుంబాలకు రైతుబీమా కింద రూ. 6,488 కోట్లు అందజేశారు. రెండు దఫాల్లో రూ. 29,144.61 కోట్ల రుణమాఫీ చేశారు. ఇతర రైతు సంక్షేమ పథకాల కింద రూ.11.401 కోట్లు ఖర్చు పెట్టారు. కేవలం ఈ పథకాల ద్వారానే రైతులకు అందిన ఆర్థిక సాయం రూ. 1,20,005 కోట్లు.. దేశ చరిత్రలో ఇది ఆల్ టైం రికార్డ్ అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

కోరికలకు కళ్లెం వేయాలి!

కోరికలే అనర్థానికి హేతవురు. అది కావాలి..ఇది కావాలి అని అనవసరమైన కోర్కెలతో మనిషి జీవితాన్ని నరకప్రాయం చేసుకుంటున్నాడు. ఉన్నంతలో బతకడం అవసరం. అందుకే పెద్దలు గొంగడి ఉన్నంత కాలు చాపుకోవాలని అంటారు. అంటే మన స్థోమతకు తగ్గ ఆలోచనలు మాత్రమే చేయాలి. కోరకిలను అదుపులో పెట్టుకోవాలి. వాటికి కళ్లెం వేయాలి. యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమైపోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీపరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేవీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు. కావాలను కుంటేనే సమస్యలు వచ్చి పడతాయి. అందువల్ల తాహతుకు మంచి కోరికలను కోరుకుంటే సమస్యలు చుట్టుముడతాయి.



మైక్రోసాఫ్ట్..
ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్

ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులకు బ్రేక్
ఆపరేటింగ్ సిస్టమ్ దెబ్బతినడంతో పలు కంపెనీల్లో సమస్యలు

న్యూయార్క్: మైక్రోసాఫ్ట్.. ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్ కావటంతో.. ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులకు బ్రేక్ పడిరది. అమెరికా, ఆస్ట్రేలియాల్లో దేశాల్లో ఎక్కడి విమానాలు అక్కడే ఆగిపోగా.. ఇండియాలో మాత్రం కొన్ని ఎయిర్ పోర్టుల్లో టికెట్ల బుకింగ్ కాకపోవటం వంటి సమస్యలు తలెత్తాయి. కంప్యూటర్లలో మైక్రోసాఫ్ట్ సాఫ్ట్ వేర్ ద్వారా ఆపరేటింగ్ చేసే అన్ని కంపెనీల్లో ఇదే సమస్య తలెత్తింది. మైక్రోసాఫ్ట్ సేవలకు అంతరాయం కలిగింది. ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ క్రౌడ్ స్ట్రైక్‌సమస్య ఏర్పడిరది. దీంతో మైక్రోసాఫ్ట్ కు సంబంధించిన పలు సేవలు నిలిచిపోయాయి. ఫలితంగా పలు సాఫ్ట్ వేర్ సంస్థలతోపాటు బ్యాంకులు, విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఇండియాలో కూడా సమస్య ఏర్పడిరది. ఇండియా కు చెందిన పలు ఎయిర్ లైన్స్ ఇండిగో, ఆకాశ, స్పెస్ జెట్ విమానాలు ఉదయం 10.45 గంటల నుంచి నిలిచిపోయాయి. మైక్రోసాఫ్ట్ విండోస్ ఆధారంగా పనిచేసే ల్యాప్ టాప్ లు , మైక్రోసాఫ్ట్ 360 ఆధారంగా పనిచేసే సర్వీసులపై ఎక్కువగా ప్రభావం చూపింది. అంతేకాదు ఈ సర్వీసులను పొందుతున్న బ్యాంకులు,నాన్షియల్ కంపెనీ?ల, మీడియా సంస్థల్లో పనులు నిలిచిపోయాయి. మైక్రో సాఫ్ట్ సర్వర్లు పనిచేయకపోవడం వల్లనే ఈ సమస్య తలెత్తి ప్రపంచవ్యాప్తంగా విండోస్ ల్యాప్ టాప్ లు పనిచేయడం లేదని టెక్నాలజీ నిపుణులు చెబుతున్నారు. దీనిపై సోషల్ మీడియాలో ఫిర్యాదు కూడా చేస్తున్నారే?. తమ ల్యాప్ టాప్ సైబర్ దాడులకు సైతం గురయ్యాయని యూజర్లు గగ్గోలు పెడుతున్నారు. క్లౌడ్`ఆధారిత సర్వీసులలోయూజర్లు సమస్యలను ఎదుర్కొంటు న్నారు. అవుట్టేజ్ డిటెక్షన్ ప్లాట్ఫారమ్ డౌన్ డిటెక్టర్ కు ప్రపంచవ్యాప్తంగా ఈ సర్వీసుల అంతరాయం కలిగింది. 74 శాతం మందియూజర్లు మైక్రోసాఫ్ట్ స్టోర్లోకి లాగిన్ అవ్వడంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. అయితే 36శాతం మంది యూజర్లు యాప్ లో సమస్యలను ఎదుర్కొంటున్నారు. అంతేకాదు మైక్రోసాఫ్ట్ విండోస్ ఓఎస్‌తో పనిచేసే ల్యాప్ టాప్ లు ప్రపంచవ్యాప్తంగా షట్ డౌన్ అవుతున్నాయి. యూజర్లు బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్లోపాన్ని ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటల తర్వాత చాలా మంది యూజర్లు ల్యాప్ టాప్‌లు రీస్టార్ట్ అవడం ప్రారంభించాయి.మొదట్లో మామూలు అప్డేట్ వల్ల ఇలా జరుగుతోందని అనుకున్నారంతా.. అయితే దాదాపు అన్ని విండోస్ ల్యాప్ టాప్ లలో ఈ పరిస్థితి ఒకదని తర్వాత ఒకటి కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. ల్యాప్ టాప్ లు రీస్టార్ట్ అవుతున్నాయి.. మళ్లీమళ్లీ అప్డేట్ అవడంతోపాటు బ్లూ స్క్రీన్ కనిపించింది.

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

చేవెళ్ల జులై 19(నినాదం న్యూస్):
ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు చేవెళ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకి శుక్రవారం వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ చేవెళ్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నపూర్ణ విజయలక్ష్మి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18000 నిర్ణయించాలని పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా కల్పించాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దాదాపు 15 రోజులపాటు ఆశా కార్యకర్తలు సమ్మె చేస్తే కాంగ్రెస్ నాయకులు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 18 వేల ఫిక్స్ వేతనం ఇస్తామని చెప్పారని అన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాలలో ఆశా కార్యకర్తల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మెల్యే కాలే యాదయ్యను కోరారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఆశా కార్యకర్తలు ధనలక్ష్మి, సుగుణ, హేమలత, గీత, లావణ్య, బాలమణి, పద్మ, నిర్మల, పావని తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడదనా ?

- టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయండి : కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి

Jawaharnagar Municipal Corporation

కాప్రా / జవహర్ నగర్, జులై 19: నినాదం న్యూస్
కుక్కల బెడద, వర్షాకాలం దృష్ట్యా అత్యవసర సమయంలో ప్రజలు కార్పొరేషన్‌లోని టోల్ నెంబర్లకు ఫోన్ చేసి సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి సూచించారు. జవహర్ నగర్ కార్పొరేషన్ కార్యాయలయంలో శుక్రవారం నుంచి టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రారంభిస్తున్నామని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కుక్కల బెడద నుంచి ప్రజలు తమను తాము ఎలా రక్షించుకోవాలి వివరించారు. ప్రతి డివిజన్‌లో కుక్కలను పట్టుకోవడం జరుగుతుందని, ప్రజలు ఫిర్యాదు చేయాలనుకుంటే శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప: 8074064746, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ సందీప్: 9963996908 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడిల్లో ఆటపాటలతో విద్యాబోధన

- అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో కొలను హనుమంత రెడ్డి

Months of the year
Day of the week
Sunday
Monday
TUEs day

కుత్బుల్లాపూర్, జూలై 19 (నినాదం న్యూస్)
అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన అందించే వినూత్న కార్యక్రమం చేపడుతున్నట్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖా ఏర్పాటుచేసిన అమ్మమాట - అంగన్వాడీ బాట కార్యక్రమంలో కొలను హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో కొలను హనుమంత రెడ్డి పాల్గొని చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండున్నరేళ్ల వయసు నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని, చదువు, ఆరోగ్యంతో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు,పాటలు నూతన బోధన పద్ధతులతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రతి అంశంలోనూ మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. ఓ వైపు అంగన్‌వాడీ కేంద్రాలను కొత్త విధానంలోకి తీసుకురావడంతో పాటు, మరోవైపు అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చంటి పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను తెలియజేసి,చిన్నారులకు, వారి తల్లులకు ఆపిల్ పండ్లు,అరటి పండ్లు,బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొలన్ కృష్ణా రెడ్డి, సీతారాం రెడ్డి, యుద్ధం రెడ్డి, జీతయ్య, సత్తి రెడ్డి, ఏ శంకర్, కె నారాయణ, బల్ రెడ్డి, రాంచందర్ నాయక్, హరి నాయక్, శంకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, వీర రెడ్డి, వెంకటేష్ పటేల్, గోంగుల నవీన్, జీతూ, రాజేందర్, సాయి రాజ్, మురళి, ప్రశాంత్ రెడ్డి, కె .లచ్చి రెడ్డి, కె .వీర రెడ్డి, జితేందర్ రెడ్డి, పరమేష్, శ్రీనివాస్ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ప్రత్యేక నిఘాలో రౌడీషీటర్లు

- వికారాబాద్ టౌన్ సిఐ నాగరాజు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 19 నినాదం న్యూస్:
రౌడీ షీటర్ల కదలికలపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని వికారాబాద్ పట్టణ సీఐ నాగరాజు తెలిపారు. జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి అదేశాల మేరకు శుక్రవారం నాడు వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి రౌడీ షీటర్స్ నివాసం ఉండే ప్రాంతాలలో,పని చేసే ప్రాంతాలలో వెళ్లికి పరిశీలించడం జరిగింది. ఎవ్వరు కూడా చట్ట వ్యతిరేకమైన పనులు చేయవద్దని దందాలు, సెటిల్మెంట్లు గంజాయి అమ్మకాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ పైన ఎల్లప్పుడు పోలీస్ అధికారుల నిఘా ఉంటుందని ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలలో పాల్గొనినట్లు తమ దృష్టికి వస్తే చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తే జైలు జీవితం తప్పదని రౌడీ వికారాబాద్ పట్టణ సీఐ నాగరాజు హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం

- రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే
- నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కాప్రా జులై 19: నినాదం న్యూస్
కాంగ్రెస్ ప్రభుత్వం రైతే రాజుగా పని చేస్తోందని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం సాధ్యమని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేయడానికి హర్షిస్తూ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈసిఐఎల్ చౌరస్తాలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున భాణసంచా పేల్చారు. 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీర్ రూ.28 వేల కోట్లు రైతు రుణమాఫీ చేయలేకపోయారని గుర్తు చేశారు. ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆగస్టు లో రూ.2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రుణమాఫీ పేరుతో కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను సీఎం రేవంత్ రెడ్డి మభ్యపెట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అంజి రెడ్డి, సీతారాం రెడ్డి, కృష్ణ రెడ్డి, ఉమేష్ గౌడ్, పోచయ్య, గడ్డం యాదగిరి, నాచారం, హెచ్‌బి కాలనీ, మల్లాపూర్, కాప్రా చెర్లపల్లి డివిజన్ అధ్యక్షులు నాగేషు, పోలేపక అంజయ్య సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, సాయి గౌడ్, నాగిళ్ల బాల్ రెడ్డి, ప్రభు, నెమలి అనిల్, నూతలకంటి రాజు, మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ పట్ల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

- రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ గురునాథ్ రెడ్డి

కోడంగల్ జులై 19 నినాదం న్యూస్
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టడంతో తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్ గురునాథ్ రెడ్డి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. కోడంగల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టపాకాయలు పేల్చుతూ, ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం గొప్పవిషయమన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారనీ అభివర్ణించారు. తాను కోడంగల్ నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించినప్పటికీ ఈ ప్రాంత అభివృద్ధి చేసుకునేంత అధికారం తనకు లేకపోయిందనీ,పిసిసి అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గెలిస్తే ముఖ్యమంత్రి అవుతాడని తద్వారా కోడంగల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించి, రేవంత్ రెడ్డి గెలుపుకోసం కృషిచేశానని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత కోడంగల్ అభివృద్ధి కోసం, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటైందనీ, మెడికల్ కళాశాల, పరిశ్రమ లు నెలకొల్పడానికి అధికారులను ఆదేశించారనీ, కోడంగల్ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నారనీ ముఖ్యమంత్రిని కొనియాడారు. అనంతరం రైతులకు మిఠాయిలు తినిపించారు. పిఏసిఎస్ ఛైర్మన్ కటకం శివకుమార్, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏనుగుల భాస్కర్, కౌన్సిలర్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నయ్యాం, మాజీ సర్పంచ్‌లు అంజాద్, పకీరప్ప, సాయిలు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

మల్కాజిగిరి, జులై 19(నినాదం న్యూస్)
రైతు రుణమాఫీ పథకాన్ని అమలుచేస్తున్న సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో గురువారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, టపాకాయలు పేల్చి సంబరాలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీతో ప్రతి రైతు సంతోషంగా ఉంటారనిఅన్నారు. ఈ కార్యక్రమం లో జీవన్ రెడ్డి, బి కే శ్రీనివాస్, సంతోష్ రాందాస్, కొంద గౌడ్, నరేందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్, ఉమేష్ సింగ్, యూత్ అధ్యక్షులు జీడీ చరణ్ జిత్ గౌడ్, సానాది శంకర్, సురేష్ సింగ్, కన్నే మాల నాగరాజు, సత్యమూర్తి, కె చెన్నారెడ్డి, బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, రోజా రమణి, లత, మైముదా బేగం, శారదా, కనకలక్ష్మి, మంద భాస్కర్, మెహిన్, శంకర్ రావు, భాగ్యరాణి, యాదగిరి, ఇస్తారి, హరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు వచ్చేలా ప్రోత్సహించాలి

- అమ్మ మాట అంగన్వాడి బాటలో మేయర్
- పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం

కుత్బుల్లాపూర్, జూలై 19 (నినాదం న్యూస్)
అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు ఆనందంతో ఇష్టంతో వచ్చేలా అంగన్వాడీ టీచర్లు ఆయాలు ప్రోత్సహించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి 19వ డివిజన్ అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖా ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమానికి మేయర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆమె పాల్గొని చిన్నారులతో అక్షరాభ్యాసం స్వయంగా చేయించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ రెండున్నరేళ్ల వయసు నుంచి బుడిబుడి నడకలతో ప్రారంభమై ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోం దన్నారు. చదువు, ఆరోగ్యంతో పాటు పిల్లల మానసికోల్లాసానికి ఆటలు, పాటలు నేర్పించుట ఎంతగానో దోహదపడతాయన్నారు. నూతన బోధన పద్ధతులతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రతి అంశంలోనూ మెరుగుపడుతున్నాయని ఆమె వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలను నూతన విద్యా విధానంలోకి తీసుకురావడంతో పాటు, మరోవైపు అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం 'అమ్మమాట-అంగన్‌వాడీ బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిం దన్నారు. గర్భిణీలు, బాలింతలు, చంటి పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలు గురించి చిన్నారుల తల్లులకు వివరించారు. అనంతరం చిన్నారులకు, వారి తల్లులకు ఆపిల్ పండ్లు,అరటి పండ్లు,బిస్కెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్,సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,ఐసీడీఎస్ ఆఫీసర్, సీడీపీవో డా.శారద, సూపర్వైజర్ రేణుక,అంగన్వాడీ టీచర్లు,వైద్య,ఆరోగ్య సిబ్బంది,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయ నిధి

- 55 మంది లబ్ధిదారులకు 17 లక్షల 99 వేలు పంపిణీ

- చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల జులై 19 నినాదం న్యూస్):
ఆర్థిక స్తోమత లేక అనారోగ్యాల పాలైన పేద ప్రజలకు సీఎం సహాయనిధి గొప్ప వరమని ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల, నుండి సీఎం సహాయనిధి లబ్ధి పొందిన 55 మంది ప్రజలకు 17 లక్షల 99 వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి వలన పేదలు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేసుకుని ప్రాణాలను కాపాడుకోవచ్చు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లపుడు పేద ప్రజల పక్షాన నిలుస్తుందని, పేదల ఆరోగ్య కోసం ఎన్ని పథకాలు అయిన ప్రవేశపెడుతుందని అన్నారు. బడుగు బలహీనా వర్గాల పేదల, పక్షపాతిగా ఎన్నో సంక్షేమ పథకాలను చేపడుతుందని, అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఎన్నో పథకాలను అమలు చేస్తుందని, రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు ఉచిత గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు విద్యుత్, రైతులకు, 2 లక్షల రూపాయల రుణమాఫీ వంటి పథకాలను ప్రవేశపెడుతుందని,ఎన్నో అభివృధి కార్యక్రమలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, గిరిధర్ రెడ్డి, జనార్ధన్, దశరథ్, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

శరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్

కోడంగల్ జులై 19 నినాదం న్యూస్

రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ అమలు చేస్తూ తన నిబద్ధతను చాటుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని వికారాబాద్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అభినందించారు. శుక్రవారం కోడంగల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి శరతులు లేకుండా ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ అందించాలని డిమాండ్ చేశారు. 2018 డిసెంబర్ 12నుండి డిసెంబర్ 13 2023 వరకు రుణమాఫీ చేయడం అంటే చాలా మంది రైతులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిబంధనను తొలగించాలని,రుణమాఫీని కొంత పరిమిత కాలానికి కాకుండా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ ప్రతిరైతుకు అందేటట్లు చూడాలని, ఇలా జరిగితేనే రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా నిలబడతారనీ,2018-2023 అనే నిబంధనతో చాలా మంది రైతుల నుండి వ్యతిరేకత వస్తుందని సూచించారు.

మదర్సాబుల్లా వేడుకల్లో మేయర్

కుత్బుల్లాపూర్, జూలై 19 (నినాదం న్యూస్)
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి 19వ డివిజన్లో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన మదర్సాబుల్లా వేడుకలకు మేయర్ కులను నీలా గోపాల్ రెడ్డి శుక్రవారం హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులతో కలిసి షడ్డు ప్రారంభించి,ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్,స్థానిక డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్,సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్,సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,బాచుపల్లి గ్రామ పెద్దలు,సీనియర్ నాయకులు,ముస్లిం మత పెద్దలు,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికై పలువురి అధికారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి

పెండింగ్ పనులు పూర్తి చేయాలని కమిషనర్ అమ్రపాలికి వినతి

మల్కాజిగిరి, జులై 19(నినాదం న్యూస్)
మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు సమస్యలపై జిహెచ్ఎంసి కార్యాలయంలో కమిషనర్ అమ్రపాలిని శుక్రవారం వారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలు, పెండింగ్ పనులను పూర్తి చేయాలని, కొత్తగా జరగాల్సిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలు ఇస్తూ, అక్రమ నిర్మాణాలను అరికట్టాలని, లేకపోతే డ్రైనేజీ వ్యవస్థ పూర్తి పనికిరాకుండాపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని, పలు సమస్యలను కమిషనర్ తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, అమీనిద్దీన్, నరేందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీకి వినతి

మల్కాజిగిరి, జులై 19(నినాదం న్యూస్)
సెక్రటేరియట్‌లో ఎంఎయుడి ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్‌ని నియోజకవర్గంలో నీటి సరఫరా మెరుగయ్యేందుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వంగా కలిసి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో నీటి సరఫరా మెరుగ్గా అయ్యేందుకు, ఎత్తు ప్రాంతాలైన దయానంద్ నగర్, మల్లిఖార్జున్ నగర్, గౌతమ్ నగర్ హనుమాన్ పేట్, ఏకలవ్య నగర్, ఐఎన్ నగర్ గౌతమ్ నగర్ లో 5 ఎంఎల్ ఆర్ సిసి జి ఎల్ ఎస్ ఆర్ రిజర్వాయర్ నిర్మించాలని, నియోజకవర్గంలో అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, అమీణుద్దీన్, లక్ష్మణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జలమండలి ఎండిని కలిసిన ఎమ్మెల్యే మర్రి



మల్కాజిగిరి, జులై 19(నినాదం న్యూస్)
మల్కాజిగిరి నియోజకవర్గం లో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భూగర్భ డ్రైనేజీ పనులు, మంచినీటి పైప్ లైన్లు, రిజర్వాయర్ నిర్మించాలని కోరుతూ శుక్రవారం జలమండలి ఎండి అశోక్ రెడ్డిని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్, అనిల్ కిషోర్ గౌడ్, దోలి రమేష్, అమీనుద్దీన్, ఢిల్లీ పరమేష్, శరణగిరి, వెంకటేష్ యాదవ్, సందీప్ రెడ్డి, సతీష్, హనుమాన్ చారి, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే కాలనీ సమస్యల పరిష్కారం : రాము యాదవ్

మల్కాజిగిరి, జులై 19 (నినాదం న్యూస్)
కాలనీలలోని సమస్యలను అందరం సమిష్టి కృషితో ఉంటేనే పలు సమస్యలను పరిష్కరించుకోవచ్చని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన వీధి నెంబర్ ల సూచికల బోర్డును ప్రతినిధులతో కలిసి రాము యాదవ్ ప్రారంభించారు. అనంతరం వాణి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావులు మాట్లాడుతూ కాలనీలో మొత్తం నాలుగు లైన్ లు ఉన్నాయని, అన్ని లైన్లో కలిసి వచ్చేటట్టు 40 సూచికల బోర్డులను ఏర్పాటు చేయడం చేశామని తెలిపారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం | తెలంగాణ
20 జూలై 2024
www.ninadam.co.in

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

ఇల్లందు,జూలై19(నినాదం న్యూస్):
ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో నాయకులు పాలాభిషేకం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కొమరారంలో రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులతో కలిసి పాలాభిషేకం చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..రైతుల వివిధ అకౌంట్లలో లక్ష రూపాయలు లోపు ఉన్న వారికి రుణమాఫీ చేయడం సంతోషకరమన్నారు. దేశంలోనే రుణమాఫీ చారిత్రాత్మకమని కొనియాడారు. రాష్ట్రంలో, దేశంలో సంక్షేమ పథకాలు అమలు పరచాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఇల్లందు ఎంపీపీ చీమల నాగరత్నమ్మ,వైస్ ఎంపీపీ మండల రాము,ఎంపీటీసీ సురేందర్,మండల అధ్యక్షులు పులి సైదులు,నాయకులు హరికృష్ణ,సత్యనారాయణ,రాంబాబు,ధనుంజయ్ జానీ,భార్గవ్, రమేష్,అశోక్, ఆనంద్,సతీష్,శ్రీను,పంచాయతీ సెక్రెటరీ కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన వెంకట్ గౌడ్

ఇల్లందు,జూలై19(నినాదం న్యూస్):
మండల,పట్టణ పరిధిలోని పలువురి కుటుంబాలను శుక్రవారం ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పరామర్శించారు. మున్సిపల్ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న 8వ వార్డుకు చెందిన భోగ సారయ్య వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా 19వ వార్డుకు చెందిన,ఏక్తా హౌస్ సభ్యుడు స్వామి నాయక్ కుమారుడికి ప్రమాదవశాత్తుగా కాలు ఫ్రాక్చర్ అవ్వగా వారిని పరామర్శించారు. ఇటీవల గుండె సమస్యతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ క్షేమంగా ఇంటికి చేరిన సీనియర్ పాతికేయులు శోభన్‌ను ముకుందాపురం వారి స్వగృహం నందు పరామర్శించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఏక్తా హౌస్ సభ్యులు శ్రీనివాస్, శివ,మునాఫ్, రాజేష్, హరినాథ్,డాక్టర్ శేఖర్,రాజశేఖర్,విక్కీ,గోపి,విన్ను,తదితరులు పాల్గొన్నారు.

కనకారావు భౌతిక కాయానికి కాంగ్రెస్ నాయకుల నివాళులు

ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 19 (నినాదం న్యూస్)
మత్కేపల్లి మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి కనకారావు మృతి చెందడంతో వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలుమాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలోచింతకాని మండలం ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నీబోయిన గోపి, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మత్కేపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కంచం కోటేశ్వరావు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొల్లికొండ రామారావు,సొసైటీ డైరెక్టర్ పలమల రామారావు, బొల్లి కొండ వెంకట్, నారాయణ, తిరుపతి రామ్మూర్తి, బండి ఉపేందర్, తిరుపతి రామ కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా బిజెపి ప్రతినిధుల ఎంపిక

కుత్బుల్లాపూర్, జులై 19 (నినాదం న్యూస్)

భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి జిల్లా బిజెపి ప్రతినిధులను ఎంపిక చేశారు. అందులో భాగంగా జిల్లా అధికార ప్రతినిధిగా రచ్చ చక్రధర్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్గా శేషారావు, నాగిశెట్టి, బిల్డర్ సెల్ కన్వీనర్గా జి. పద్మ ప్రసాద్, లింగ్వి స్టిక్ సెల్ కన్వీనర్గా సమీర్ సారబ్‌లను నియమించారు. ఎంపికైన ప్రతినిధులకు స్థానిక పార్టీ నేతలతో కలిసి మల్లారెడ్డి నియామక పత్రాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. ఓర్పు, సహనంతో పార్టీ నియమ నిబంధనలను పాటిస్తూ పార్టీ కార్యక్రమాలను, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా జనరల్ సెక్రెటరీ విగ్నేష్, జిల్లా కో కన్వీనర్ యాంజాల పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, ఎమ్మెస్ వాసు, నరహరి, తేజ, సౌరబ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ క్యానం

మల్కాజిగిరి, జులై 19(నినాదం న్యూస్)
వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో కాకతీయ నగర్ సాయి రం బేకరి లైన్‌లో జిహెచ్‌ఎంసి నిద్రపో మంజూరైన నూతనంగా సీసీ రోడ్డు రూ.22 లక్షల వ్యయం నూతనంగా వేస్తున్న సీసీ రోడ్ పనులను జిహెచ్‌ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు ను లెవల్ తో పాటు, నాణ్యతతో కూడిన రోడ్లు, నూతన వసతులతో డివిజన్ ను ఎంతగానో అభివృద్ధి చేసుకోగలిగామని, నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డును నాణ్యత పరిమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్‌ఎంసి అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, సాగర్, బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, జిల్లా నాయకులు శ్రుకేష్ గౌడ్, సాయి సురేష్ , జగదీష్ చారీ, భార్గవ్, కాలనీవాసులు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

అన్నీ హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు జూలై 19(నినాదం న్యూస్) :
కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి తీరాలని లేదంటే ప్రజాక్షేత్రంలోని రాష్ట్ర ప్రభుత్వం సంగతిని నెగ్గు తేల్చి తీరుతామని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు రాష్ట్ర ప్రభుత్వాని హెచ్చరించారు. శుక్రవారం మణుగూరులో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరాలని లేదంటే ప్రజల్ని మోసం చేసినట్లేనని విమర్శించారు. మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను తప్పు దోవ పట్టించి బిఆర్ఎస్ ప్రభుత్వంపై లేనిపోయిన ఆరోపణలు చేసి ఎన్నికల్లో నెగ్గి కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని ప్రదర్శించిందని ఆయన ఎద్దేవా చేశారు. పెన్షన్ రూపంలో ముందుగా పెన్షన్ ఇచ్చి అమాయక ప్రజలకు నోటీసులు జారీ చేసి పెన్షన్‌ని రికవరీ చేస్తామని బెదిరిస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు మార్చుకోపోతే ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసి ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పినపా నియోజక వర్గానికి కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయించిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రద్దు చేయడం జరిగిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం ప్రజలకు ఇప్పుడిప్పుడే తెలుస్తుంది అని చేసిన తప్పుకు ప్రజలే చెంపలు వేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో రిజర్వేషన్లు మార్పు అని ప్రచారం చేస్తున్నారని ఎస్టీ రిజర్వేషన్‌లో మార్పు చేస్తే ఎస్టీలకు ఇంకా అదనంగా సీట్లు వచ్చే అవకాశం ఉందని మా అధిష్టాన నిర్ణయం మేరకు ఎస్టీ నియోజకవర్గ నుంచి ఎక్కడి నుంచి అయినా పోటీ చేస్తానని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. మణుగూరు పట్టణంలో మా సొంత ట్రస్ట్ అయినా రేగావ్ విష్ణు ట్రస్ట్ పేరు మీద నా సొంత డబ్బులు వినియోగించి మణుగూరు పట్టణంలో కాలువలు డ్రైనేజీలు వాగులను క్లీన్ చేయించిన సందర్భాలు ఉన్నాయని, అందుకే ప్రజలు నాకు సరైన బుద్ధి చెప్పడం జరిగిందని ఆయన విమర్శించుకున్నారు. ఎన్నికల ముందు ఉచిత విద్యుత్తుని గ్లోబల్ ప్రచారం చేసి తెల్ల రేషన్ కార్డు ఉన్నవాళ్ళకి 200 యూనిట్లు వరకు ఉచితంగా ఇచ్చి ఈ విషయాన్ని దేశవ్యాప్తంగా గ్లోబల్ ప్రచారం చేసుకుంటున్నారని ఆయన దూయబెట్టారు. బస్సుల్లో మహిళలకు ఉచిత సౌకర్యం అని ఆర్టీసీ బస్సులో ఉచిత సౌకర్యం కల్పించి ఆర్టీసీని నామరూపం లేకుండా చేసిందని, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం అంటేనే పురుషులు బెంబేలెత్తిపోతున్నారని ఆయన విమర్శించారు. ఉచిత బస్సు సౌకర్యం పేరుతో మహిళలకు ఉచిత సౌకర్యం కల్పించి ఆటో కార్మికులకు అన్యాయం చేయడంతో ఆటోలు అమ్ముకుని పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న అమలు చేసిన రుణమాఫీ అంత బోగస్ అని నిజమైన రైతులకు రుణమాఫీ కావడం లేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు చేశారు. మణుగూరు పట్టణంలో ఎక్కడ చూసినా పారిశుధ్యం తాండవిచ్చిందని ఇది పాలకులు గుర్తుకు రావటం లేదని, ఇదే విషయం ప్రజలకు రోగాల పాలిట శాపంగా మారిందని ఆయన అధికార పార్టీపై విరుచుకుపడ్డారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళలే నడ్డి విరిచే సమయం ఆసన్నమైందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హామీలు ఇవ్వడం ప్రజలను మోసం చేయడం ఆ తర్వాత మొండి చెయ్యి చూపటం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యనని ఆయన విమర్శించారు. వర్షాకాలం ప్రారంభమైంది రైతులకు విత్తనాలు అందించడం లేదు పురుగుమందుల అందుబాటులో లేవు చిన్న సన్న కార్ రైతులకు సహకార బ్యాంకులో రుణాలు ఇచ్చే పరిస్థితి లేదని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మరిచి పాలాభిషేకంలో చేసుకోవడం అవేరేకమని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరిచి పినపాక నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించి ప్రజలకు పేదలకు కల్పించే అభివృద్ధి పథకాలు తెల్ల రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అప్పారావు పోచం నరసింహారావు వట్టం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి : డిఎస్పి

- పోలీసుల ఆధ్వర్యంలో ఆటో మైకు ద్వారా ప్రచారం

ఇల్లందు,జూలై19(నినాదం న్యూస్):
ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్రభాను శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాతో పాటు వివిధ మండలాల్లో కురుస్తున్న వర్గాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పలు సూచనలు చేశారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,రోడ్లు,గ్రామాలు జలమయమయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని,గ్రామాల్లోని కుంటలు, చెరువులు, వాగులు,వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగినా, ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం కురిసేప్పుడు వ్యవసాయ పనుల్లోని రైతులు,పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు,గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదన్నారు. ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల వల్ల ఎలాంటి ప్రాణనష్టం,ఆస్తి నష్టం జరుగకుండా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాగుల వద్ద ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధం చాలని ప్రయాణికులకు సూచించారు. ముఖ్యంగా శిథిలమైన ఇళ్లు,బావుల వద్దకు వెళ్లరాదన్నారు. కరెంటు స్తంభాలు,ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద,కరెంటు ప్రదేశాల్లోకి వెళ్లరాదన్నారు. అత్యవసర సమయాల్లో స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు.

నామాలపాడు కల్వర్టు పరిశీలన

ఇల్లందు-మహబూబాబాద్ వెళ్ళే ప్రధాన రహదారిలో నామాలపాడు కల్వర్టును తాసిల్దార్ రవికుమార్,డిఎస్పి ఎన్.చంద్రభాను,ఎంపీడీవో దన్ సింగ్,సీఐ బత్తుల సత్యనారాయణలు పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా బయ్యారం చెరువు అలుగు ద్వారా వరద నీరు చేరి ప్రమాధకరంగా మారే అవకాశం ఉండడంతో అధికారులకు వాహనాదారులకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తప్పని పరిస్థితిల్లో ఇల్లందు-మహబూబాబాద్ వెళ్లే వాహనాలను వేరే మార్గం ద్వారా మళ్ళించడం జరుగుతుందన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తం

- వైరా ఏసిపి రెహమాన్

ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 19 (నినాదం న్యూస్)

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో కురుస్తున్న వర్గాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ ఘటనలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు అప్రమత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా డివిజన్ పరిధిలోని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, రోడ్లు, గ్రామాలు జలమయ మయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, అలాగే లోలెవల్ క్యాజువేల వద్ద ప్రవాహం ఎక్కువగా ఉంటే ప్రజలు ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు సూచించినట్లు తెలిపారు. అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామాల్లోని కుంటలు, చెరువులు,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగినా, ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదని.. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వర్షాల వల్ల ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని ప్రయాణికులకు సూచించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జలమయమయ్యే ప్రాంతాలలో రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా శిథిలమైన ఇళ్లు, బావుల వద్దకు వెళ్లరాదన్నారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద, కరెంటు ప్రదేశాల్లోకి వెళ్లరాదన్నారు. అత్యవసర సమయాల్లో స్థానిక పోలీస్ అధికారులకు కాని డయల్ 100కు ఫోన్‌చేయాలన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, జూలై 19 (నినాదం న్యూస్)

కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం కూన శ్రీశైలం గౌడ్ ను వివిధ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు, పలువురు కార్యకర్తలు తన నివాసం వద్ద కలిశారు. పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. పలువురు మాజీ ఎమ్మెల్యే కు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు

ఐకెపి, వివోఏల సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి

ఆళ్లపల్లి జూలై 19 నినాదం న్యూస్

ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని పినపాక నియోజవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును ఆళ్లపల్లి మండల ఐకెపి వివోఏలు సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించిగ్రేడింగ్తో సంబంధం లేకుండా కనీస వేతనం 26 వేల రూపాయలు సెర్ప్ నుంచి ఇవ్వాలనిజీవో నెంబరు 58ని సవరించాలని10లక్షల సాధారణ బీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఒకే రకమైన యూనిఫామ్ ను ప్రభుత్వం అందించాలని ఎన్నికల్లో ఇచ్చిన ప్రభుత్వ హామీలను అమలు చేయాలని పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొడ్డిరాము,ఉపాధ్యక్షులు తాళ్లపల్లి వెంకటనారాయణ, కార్యదర్శి జయశ్రీ, పాయం నాగేశ్వరావు, వగలబోయిన కళ్యాణ్, బొమ్మెర రామ నరసయ్య,రమణ,రాజశేఖర్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

ఇల్లందు,జూలై19(నినాదం న్యూస్):

మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. శుక్రవారం పట్టణంలోని సింగరేణి వైసిఓఏ క్లబ్ వద్ద తాసిల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,ఎంపీడీవో దన్ సింగ్,డిఎస్పి చంద్ర భాను,సీఐ బత్తుల సత్యనారాయణ,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పచ్చదనాన్ని పెంపొందించేందుకే వన మహోత్సవం : ఎమ్మెల్యే

ఇల్లందు,జూలై19(నినాదం న్యూస్):
పచ్చదనాన్ని పెంపొందించేందుకే వన మహోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో 75వ వన మహోత్సవాన్ని స్థానిక చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు.మొక్కలే మానవ మనుగడకు జీవనాధారం అన్నారు.ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి హరిత తెలంగాణకు సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మొక్కలను పెంచడం బాధ్యతగా తీసుకోవాలని,విపత్కర పరిస్థితుల్లో ఆక్సీజన్ ఆవశ్యకత గురించి పడిన కష్టాలను తెలిపారు. ప్రతి ఇంట్లో మొక్కలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి,డిఇ నవీన్, మేనేజర్ అంకుశ్ షావలి,ఏఓ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ ఐ శ్రీనివాస్, ఏఈ కుమార్ స్వామి,శంకర్,మున్సిపల్ కౌన్సిలర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

రైతు నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతుబంధు సంబురాలపై హర్షం

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు స్వీట్లు తినిపించిన కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి, జూలై 19 (నినాదం న్యూస్):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకంపై వరాల జల్లు కురిపియడంతో శుక్రవారం కారేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంత దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్ నాయక్, గుగులోత్ భీముడు నాయక్, మైనార్టీ సెల్ నాయకుడు గౌస్ పాషాలు ఈ కార్యక్రమం పై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్‌కు శాలువా కప్పి స్వీట్లు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే, నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షాన ఉంటుందని, దీనిలో భాగంగా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా రైతుబంధు, రుణమాఫీ అమలు చేసిందన్నారు. రానున్న నెల రోజుల్లోనే రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.

హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా జిల్లా అధ్యక్షులుగా మోమిన్ బాష

మల్కాజిగిరి, జులై 19(నినాదం న్యూస్)

హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా నేరేడ్ మెట్‌కు చెందిన మోమిన్ బాష నియమితుల య్యారు. హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్జాతీయ అధ్యక్షులు, అడ్వకేట్ అయ్యప్ప చేతుల మీదగా నియామక పత్రాన్ని శుక్రవారం అందజే శారు. ఈ సందర్భంగా మోమిన్ బాష మాట్లాడుతూ మానవ హక్కులను పరిరక్షించడానికి, మానవ హక్కుల ఉల్లంఘనలను అంతం చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని, ఈ తనను నమ్మి ఈ బాధ్యతలను అప్పజెప్పిన ఆల్ ఇండియా అధ్యక్షులు అయ్యప్ప కు, హ్యూమన్ రైట్స్ సంఘం ప్రతినిధులకు, కృతజ్ఞతలు తెలియజేశారు.

నాలాను పరిశీలించిన కార్పొరేటర్ బొంతు

కాప్రా జూలై 19 : నినాదం న్యూస్
చర్లపల్లి డివిజన్ సోనియాగాంధీ ఫేస్1 వన్ లోని కాలనీ నివాసులు కాలనీలోని నాలా పక్కన ఉన్న గోడ వర్షాల కారణంగా నానిపోయి కూలి నాలాలో పడిపోవడంతో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుక్రవారం పరిశీలించారు. జిహెచ్‌ఎంసి అధికారులు ఇంజనీరింగ్ సెక్షన్, రామ్‌కి బృందంతో మాట్లాడి నాలా గోడ కూలిన విషయంపై అధికారులకు తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందిస్తూ పక్కనే ఉన్న స్టీల్ బ్రిడ్జిపై నుండి నాలాను సందర్శించి నాలాలో పడిపోయిన వ్యర్థాలను త్వరలోనే జెసిబి సహాయంతో క్లీన్ చేయిస్తామని అన్నారు. కాగా గత 15 రోజుల క్రితం మున్సిపల్ అధికారులకు సమస్య తెలిపిన పట్టించుకోలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో పాటు నాగిళ్ల బాల్ రెడ్డి, నరసింహారెడ్డి, బాల్ నరసింహ, తాండ్ర యాదగిరి పాల్గొన్నారు.

అత్యున్నత శిఖరాలను అందుకోవాలి

- సెరినిటీ పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగి రెడ్డి

మల్కాజిగిరి, జులై 19(నినాదం న్యూస్)
విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత శిఖరాలను అందుకోవాలని సెరినిటీ పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అన్నారు. శ్రీ శారదాంబ బ్రాహ్మణ సంక్షేమ సంఘం దమ్మాయిగూడ వారి ఆధ్వర్యంలో సెరినిటి పాఠశాల, నాగారం 10వ తరగతిలో అత్యుత్తమ (10/10,9.8/10,9.7/10) గ్రేడులు సాధించిన 8 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహ పూర్వకంగా నగదు, మెమెంటోలు, పుస్తకాలు ఇచ్చి సత్కరించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ తమను ఇతోదికంగా సన్మానించి, ప్రోత్సాహం కల్పించిన సెరినిటీ పాఠశాల యాజమాన్యంకు, శారదాంబ బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శారదాంబ సంక్షేమ సంఘం అధ్యక్షులు జయంతి రామకృష్ణ, ముఖ్యకార్యదర్శి కాజ గంగాధరరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

-15 లీటర్ల గుడుంబా,200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

-దాడిలో పాల్గొన్న ఎస్సై వంశీధర్

Network: Jul 19, 2024 7:17:25 AM GM

కేసముద్రం, జూలై 19, (నినాదం న్యూస్):
కేసముద్రం మండల కేంద్రంలోని రేకుల తండ లో శుక్రవారం గుడుంబా స్థావరాల పై పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడులలో 15 లీటర్ల గుడుంబా,200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా మార్చాలని ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ పిలుపుమేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు, ఈ దాడులలో ఎస్సై, తో పాటు సిబ్బంది రాజు,వెంకన్న, సత్యనారాయణ, అరుణ హైమా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి వినతి పత్రం అందించిన జిల్లా పెర్టిలైజర్ అసోసియేషన్

- జిల్లా కన్వీనర్ వోలం రమేష్

కేసముద్రం జూలై 19, నినాదం న్యూస్:
మహబూబాబాద్ జిల్లా పెర్టిలైజర్ అసోసియేషన్ బాధ్యులు మహబూబాబాద్ ఎమ్మెల్యే డా,, మురళీ నాయక్ ని మర్యాద పూర్వకంగా కలవటం జరిగినది. అలాగె జిల్లాలో యూరియా సరఫరా కొరత వలన డీలర్లు పడే కష్టాల గురించి వివరించారు.. యూరియా కొన్నప్పుడు అదనపు బారంగా ట్రాన్స్పోర్ట్ చార్జీలు డీలర్లు భరించడం మరియు యూరియా కంపనీ వారూ యూరియా తో పాటుగా దానికి లింక్ గా ఇతర ఉత్పత్తులు డీలర్లకు అంటకట్టడం అది అదనంగా డీలర్ భరించాల్సిన పరిస్థితి ఉంది అని. జిల్లాకు సంబంధించిన సొసైటీలకు మాత్రం ట్రాన్స్పోర్ట్ చార్చీలు ప్రభుత్వం భరిస్తుంది. అలాగె సొసైటీ లకు యూరియా ఎలాంటి లింక్ లేకుండా ఇవ్వడం వారి మీద పడే బారం కూడా డీలర్ల మీద వేయటం వలన డీలర్ల భరించలేక పోతున్నారు అని ఎంఎల్ఏ కి విన్నవించటం జరిగినది. వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి డీలర్ల పైన బారం పడకుండా యూరియా సరఫరా చేయాలని కొరటం జరిగినది.. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వోలం రమేష్, కో - కన్వీనర్ వెంశెట్టి సోమయ్య, పాండురంగ,వొలం వీరభద్రం ,చంద్రయ్య , వెంకన్నగారు, వీరన్న, మద్దూరి దినేష్ , వినయ్, వక్కల శ్రీను, జ్ఞానేశ్వర్, గూడూరు లచ్చన్న పాల్గొనటం జరిగినది..

కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలకు కట్టుబడి ఉంటుంది

-కాటారం మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి నీలాల సమ్మయ్య

కాటారం జూలై 19 నినాదం న్యూస్ :
కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారెంటీల పథకాలకు కట్టుబడి ఉంటుందని కాటారం కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి నీలాల సమ్మయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా నీలాల సమ్మయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు సంబంధించిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కొక్కటి అమలుపరుస్తూ ప్రజల చెంతకు తీసుకువస్తుందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సరఫరా 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ ఇవ్వడంతోపాటు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రకటించి అమలుపరిచిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రైతాంగం రుణపడి ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబులతో పాటు కాంగ్రెస్ పార్టీ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ముత్యాలమ్మ తండాలో హెల్త్ క్యాంప్ మరియు ఫ్రై డే-డ్రై డే

-62 మందికి ఆరోగ్య పరిశీలన

-డా:సురేష్ ఆధ్వర్యం లో క్యాంప్

కేసముద్రం జూలై 19 (నినాదం న్యూస్):
వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ సూచించారు. మండలంలోని ముత్యాలమ్మ తండలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. ఇంటిచుట్టు మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని, ఉపయోగంలో లేని కూలర్లు, కొబ్బరిబోండాలు, టైర్లను ఇంటి పరిసరాల్లో ఉండకుండా చూడాలని చెప్పారు. ఈ సందర్భంగా 62 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలు సేకరించారు. శిబిరంలో మాజీ సర్పంచ్ భూక్య శ్రీను నాయక్, వైద్యాధికారి సురేష్, సిబ్బంది ప్రత్యూష, కృష్ణకుమారి, ఏ ఎన్ ఎం యాకమ్మ, ఆశాకార్యకర్తలు వాంకుడోత్ సునీత, గుగులోత్ సునీత, మూడవ ఆశ, తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో నేరస్తునికి శిక్ష

చింతపల్లి ,జూలై 19 (నినాదం న్యూస్) మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన కలగోని భాగ్యమ ఇంట్లో 17 తులాల వెండి పట్టా గొలుసులను దొంగిలించిన గడ్డం విష్ణుమూర్తికి దేవరకొండ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి పి. రవీందర్ ఒక సంవత్సర కాలం కఠిన కారాగార శిక్షతో పాటు,వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై బీమనమోని యాదయ్య తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి .సంతోష్ కుమార్ నేరస్తునికి శిక్షపడేలా వాదించారు. సరైన సాక్షాదారాలతో నేరస్థునికి శిక్షపడేలా చేసిన లైజన్ ఆఫీసర్ డి. శ్రావణ్ కుమార్, ఎస్సై యాదయ్య, కోర్టు కానిస్టేబుల్ బి నగేష్ లను ఎస్పీ శరత్చంద్ర పవర్ అభినందించారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-భూపాల్ పల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 19 నినాదం న్యూస్ :
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బొమ్మాపూరు శివారు కోతకు గురైన మందిరం చెరువు కట్ట, బొమ్మపూర్ యస్.సి కాలనీలోని దూదేకుల ఒర్రె, ప్రాథమిక పాఠశాల, గ్రామపంచాయితీ భవనం, పెద్దంపేట వాగు వరద ఉధృతిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ల్ పరిశీలించారు.వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బొమ్మపూరు శివారు మందిరం చెరువు వర్షం కారణంగా నిండి మత్తడి పోస్తుందని, చెరువు కట్ట కోతకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్థులు తెలుపగా వెంటనే చెరువు కట్టకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి పటిష్టం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బొమ్మపూరు ఎస్సి కాలని వద్ద గల దూదేకుల ఒర్రే కల్వర్టును పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఒర్రే కాలువ లోని చెత్తా చెదారం, పిచ్చి మొక్కలు తొలగించి నీరు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అక్కడే ఉన్న ప్రాథమిక పాఠశాలను, గ్రామ పంచాయితి భవనాన్ని పరిశీలించి నాలుగవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.అనంతరం అంబటి పల్లి శివారు లోని పెద్దంపేట వాగు బ్రిడ్జిని, వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదవుతుందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువులు, కుంటలపై నిరంతర నిఘా ఉంచాలని అన్నారు. పంచాయితి కార్యదర్శులు గ్రామ స్థాయిలో ప్రతి విషయం పై అప్రమత్తతతో వ్యవహరిస్తూ ఏదైనా సమస్య ఉంటే సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలు పొంగి పొర్లే వాగులు, రహదారుల్లో ప్రయాణాలు నియంత్రణ చేయాలని సూచించారు. రానున్న 4 రోజులు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న నేపద్యంలో చెరువులు కోతకు గురవకుండా పరిరక్షణ చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. చెరువులు పరిశీలించాలని లోతట్టు ప్రాంతాల ప్రజల రక్షణ చర్యలు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ముంపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ముంపు తగ్గేవరకు అధికారులు అత్యంత జాగ్రత్తగా ఉంటూ పరిస్థితులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళు, వంగిపోయిన విద్యుత్ స్థంభాలు, వంగిన చెట్లు పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ , ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ దేశానికే తెలంగాణ రోడ్ మోడల్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 19 నినాదం న్యూస్ :
రైతు రుణమాఫీ దేశానికే మన తెలంగాణ రాష్ట్రం ఒక రూల్ మోడల్ అని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. నిన్న రైతు రుణమాఫీ నిధుల విడుదల చేసిన పండుగ సందర్భంగా శుక్రవారం భూపాలపల్లిలోని మంజూరు నగర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు, కాంగ్రెస్ నేతలతో పెద్ద సంఖ్యలో ఎడ్ల బండ్లు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ సాగుతుంది. కాగా ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ఎడ్ల బండి ని స్వయంగా కొద్దిసేపు తోలి ప్రారంభించారు. ఈ ర్యాలీ లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అంబేద్కర్ సెంటర్ వరకు స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ వచ్చారు.ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ కు చేరుకునే సమయానికి ఒక్కసారిగా వర్షం కురియడంతో ఆ వర్షంలోనే సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేసిందని అన్నారు.ధనిక రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు ఊబిలోకి నెట్టిందని అన్నారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశాడని ఆరోపించారు. కష్టకాలంలో ఉండి కూడా సీఎం రేవంత్ రెడ్డి పైసా పైసా పోగేసి రైతు రుణమాఫీ చేయడానికి అహర్నిశలు కష్టపడి పని చేశారని అన్నారు.

అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోండి

- **జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే**
- **కంట్రోల్ రూం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్**

వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 19 (నినాదం న్యూస్):
వర్షాకాలం దృష్ట్యా అత్యవసర సమయంలో సహాయ నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్ :18004251980, వాట్స్ ఆప్ నెంబర్: 7997100300 మొబైల్ నెంబర్ 9701999645 లను సంప్రదించాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే ప్రజలను కోరారు.శుక్రవారం ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఇప్పటి వరకు స్వీకరించిన ఫిర్యాదులు, పరిష్కరణ రిజిస్టర్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో నగర ప్రజలు ప్రదానం గా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షానికి, వరదకు సంబంధించిన సమస్యలను మాన్సూన్ కంట్రోల్ రూమ్ కు ఫోన్ ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు, డి ఆర్ ఎఫ్, సహాయక ప్రత్యేక బృందాలు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటారని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా సెక్రెటరీ విజయలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ వరంగల్ గానూ ఐఎస్ టీఈ న్యూఢిల్లీ వారు ఉత్తమ ఫ్యాకల్టీ చాప్టర్

వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 19 (నినాదం న్యూస్):
కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) 2023-2024 విద్యా సంవత్సరానికి ఐఎస్ టీఈ న్యూఢిల్లీ వారు తెలంగాణ విభాగానికి గానూ ప్రతిష్టాత్మక ఐఎస్ టీఈ కిట్స్ డబ్ల్యూ చాప్టర్ కు ఉత్తమ ఫ్యాకల్టీ చాప్టర్ అవార్డుతో సత్కరించింది. జూన్ 22, 2024న భువనేశ్వర్‌లో జరిగిన 53వ ఐఎస్ టీఈ జాతీయ వార్షిక సదస్సు సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు.ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్ కెప్టెన్ వి లక్ష్మి కాంత రావు తెలంగాణ విభాగానికి గానూ ఐఎస్ టీఈ కిట్స్ డబ్ల్యూ ఫ్యాకల్టీ చాప్టర్ ఉత్తమ ఫ్యాకల్టీ చాప్టర్ అవార్డును అందుకుంది, రాష్ట్రంలో దాని అత్యుత్తమ నాయకత్వం, విస్తృతమైన కార్యకలాపాలకు గుర్తింపుగా ఉందని, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి జోడించారు.ఈ సర్టిఫికేట్ విద్యా నైపుణ్యం, ఆవిష్కరణల పట్ల కిట్స్‌డబ్ల్యు యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది అని సగర్వంగా తెలిపారు. కిట్స్ డబ్ల్యూ తరపున అవార్డును స్వీకరిస్తూ, నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, హెడ్, సి ఐ స్ట్యార్ ఆర్ ఈ (సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్) ప్రొఫెసర్ కె రాజనరేందర్ రెడ్డి, వేడుకకు హాజరైన ప్రముఖులు ప్రొఫెసర్ అచ్యుత సమంత, కె ఐ ఐ టి విశ్వవిద్యాలయం, కె ఐ ఎస్ ఎస్ విశ్వవిద్యాలయం యొక్క గౌరవనీయ స్థాపకులు ప్రొ ప్రతాప్ సింగ్, కాకా సాహెబ్ దేశాయ్, ఐఎస్ టీఈ న్యూఢిల్లీ అధ్యక్షులు ప్రొ దీపక్ కుమార్ బెహెరా, కె ఐ ఎస్ ఎస్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె ఐ ఐ టి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ సరంజిత్ సింగ్, ప్రొఫెసర్ ప్రశాంత రౌత్రే, కె ఐ ఎస్ ఎస్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జ్ఞాన రంజన్ మొహంతి, కె ఐ ఐ టి యూనివర్సిటీ రిజిస్ట్రార్,ఐఎస్ టీఈ న్యూఢిల్లీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సయ్యద్ మాజిద్ అలీ.కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ 2024 కి గానూ విశిష్ట పూర్వ విద్యార్థుల ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్న ప్రొఫెసర్ కె రాజనరేందర్ రెడ్డిని, కిట్స్ డబ్ల్యూ యాజమాన్యం కు ప్రిన్సిపాల్ కు శాలువా జ్ఞాపికతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిట్స్‌డబ్ల్యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి రమేష్ రెడ్డి, ఐఎస్ టీఈ కిట్స్ డబ్ల్యూ చాప్టర్ ఛైర్మన్ డాక్టర్ హెచ్ రమేష్ బాబు, డాక్టర్ టి సెంథిల్ మురుగన్, కిట్స్‌డబ్ల్యు అలమ్నై అఫైర్స్, ఎక్స్‌టర్నల్ రిలేషన్స్, ఇంచార్జి ప్రొఫెసర్ డాక్టర్ ఎం శ్రీకాంత్, ఫ్యాకల్టీ ఇంచార్జి డాక్టర్ ఓ ఆంజనేయులు, వివిధ విభాగాల డీన్లు, వివిధ విభాగాల హెడ్స్, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ డి ప్రభాకరా చారి, అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్ షిప్స్, రియింబర్స్ మెంట్‌లను వెంటనే విడుదల చేయాలి

- పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి చందర్ రావు

హుజూర్ నగర్, జూలై 19(నినాదం న్యూస్):
పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుకూలంగా ఎస్ టి, ఎస్ సి, బిసి ఇంటర్ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని పీడీ ఎస్ యూ జిల్లా కార్యదర్శి ఎమ్.చందర్ రావు కోరారు. శుక్రవారం హుజూర్ నగర్ లోని పీడీ ఎస్ యూ కార్యాలయం లో జరిగిన సమావేశం లో అయన పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా సొంత భవనాలు నిర్మించాలని, పర్మినెంట్ హాస్టల్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత మూడేళ్ళుగా విద్యార్థులకు ఫీజులు బకాయిలు చెల్లించకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం చెల్లించే స్కాలర్ షిప్ లు,రియంబర్స్ మెంట్ లపై ఆధారపడి విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. ఫీజులు బకాయిలు ఉండటంతో విద్యార్థులు ఉన్నత చదువులు మధ్యలోనే ఆపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే ఇంటర్,డిగ్రీ,ఇంజనీరింగ్, బి.ఈ.డీ, వైద్య కళాశాలలు మూసివేతకు దగ్గర్లో ఉన్నాయన్నారు. ఫీజులు రాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్స్ ఇస్తామని విద్యార్థుల ను ఇబ్బందులకు చేస్తున్నారని తెలిపారు. గత కేసీఆర్ పాలనలో విద్యార్థులు గోస పడ్డారని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజులు చెల్లించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా కోశాధికారి ఉదయ్ , లోకేష్, పృథ్వి సాయి, చరణ్, ఆదిత్య లోకేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో గ్రాఫర్ల పండుగ ఫొటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ జులై 19(నినాదం న్యూస్):
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 26,27,28 తేదీల్లో జరగబోయే ఫోటో ఎగ్జిబిషన్ ఎల్బీనగర్ లోని కేబిఆర్ కన్వెన్షన్ హాల్లో జరగబోయే ఫోటో గ్రాఫర్ల పండగ ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ను రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ అధ్యక్షులు వెన్ రెడ్డి రాజు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మూడు రోజులు జరిగే ఫోటోగ్రాఫర్ల పండుగ ఫోటో ఎగ్జిబిషన్ కి చౌటుప్పల్ మండలం నుండి అధిక సంఖ్యలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తంబరేణి రవీందర్ మండల అధ్యక్షులు తొర్పునూరి సాయిలు గౌడ్ గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్ చంద్రశేఖర్ చింతల గణేష్ మెట్టు రామచంద్రారెడ్డి ఉడుగు రమేష్ గౌడ్ ఉపాధ్యక్షులు గంగాపురం కాటంరాజు గౌడ్ తమ్మ కొండ నవీన్ ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి కోశాధికారి వనం ఋషి సహాయ కార్యదర్శి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్ కందగట్ల కృష్ణ భారత మధు పగడాల శంకర్ దేశ గొని రాజు నల్లంకి మహేష్ కందగట్ల శంకర్ ఎలక రాజు నరేష్ లక్కు సత్తి నాని వనం రాజేష్ చిదుగుల నవీన్ జాజుల రామకృష్ణ

ఎస్సీ బాలుర హాస్టల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ

కోదాడ,జూలై 19(నినాదం న్యూస్):
సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా వార్డెన్ లు చర్యలు తీసుకోవాలని కోదాడ ప్రత్యేక అధికారి, ఆర్డిఓ సిహెచ్ సూర్య నారాయణ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోదాడ పట్టణం లోని హుజూర్ నగర్ రోడ్డు లో గల బాలుర ఎస్సీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు.హాస్టల్ పరిసరాలు,విద్యార్థులు వుండే గదులు,డైనింగ్ హాల్,వంటగది స్టోర్ రూమ్ పరిశీలించారు. పరిసరాలు డైనింగ్ రూమ్,విద్యార్థుల గదుల్లో అపరిశుభ్రత గమనించి వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం హాస్టల్ లో నేల పై కూర్చొని విద్యార్థులతో మాట్లాడారు. భోజనం మెనూ ప్రకారం గా వడ్డీసున్నారా అని విద్యార్థులను అడగ్గా విద్యార్థులు భోజనం సరిగా లేదని చెప్పారు.అనంతరం డైనింగ్ హాల్,స్టడీ రూమ్ లు,భోజనం తదితర అంశాలపై సూచనలు చేసారు.మళ్ళీ తనీఖీ కి వచ్చే వరకు మెరుగు పరుచుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట డిటీ అనీల్ కుమార్,సిసి విక్రమ్, వార్డెన్ వెంకట్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ప్రజలతో నిత్యం మమేకమయ్యే శాఖ పోస్టల్ శాఖ

-ఘనంగా సబ్ పోస్ట్ మాస్టర్‌కి సన్మానం

గరిడేపల్లి జూలై 19(నినాదం):
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్‌లో గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వర్తిహిస్తూ బదిలీపై వెళ్తున్న సబ్ పోస్ట్ మాస్టర్ దీరావత్ చందులాల్ నాయక్ కు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ తపాలా ఉద్యోగులు సీనియర్ ఏబిపిఎం చలిగంటి పుల్లారావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా సన్మానించారు.గత మూడు సంవత్సరాలుగా చందులాల్ సబ్ పోస్ట్ మాస్టర్ గా మండలంలో ఎనలేని సేవలు అందించారు.కొంతకాలం ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ విధులు సక్రమంగా నిర్వహించారు.గరిడేపల్లి నుండి గుడిబండ సబ్ పోస్ట్ ఆఫీస్ కి బదిలీపై వెళ్తున్నారు. ఈ శాఖలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. మృదు స్వభావి,సౌమ్యుడు విధుల పట్ల అంకితభావాన్ని కలిగిన వ్యక్తి.పలువురు పోస్టుమాస్టర్లు,బీపీఎంలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రతాప్ సింగ్, ఖాజావలి, రాంరెడ్డి,సిరాజుద్దీన్ బిపిఎంలు చంద్రయ్య, తిరపయ్య,బలరాం, సంజీవ్, శ్రీయాంక,రాంబాబు,తేజ్,రమ్య, అంజయ్య,ఏబీపీఎంలు శ్రీను నాయక్,ప్రవీణ్,సైదులు,వనజ,కవి, శ్రీలేఖ,సంధ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

నూతనకల్ జూలై 18 నినాదం న్యూస్ : మదకద్రవ్యాలకు అలవాటు పడితే అది జీవితాన్ని నాశనం చేస్తుందని సబ్ ఇన్స్పెక్టర్ సైదులు అన్నారు. డ్రగ్స్ వాడకంపై జరిగే అనర్థాలపై గురువారం నూతనకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పిస్తున్న డ్రగ్స్ వాడకంలో తలెత్తే పరిణామాలను విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త ఉండాలని సూచించారు. ఈనాటి కార్యక్రమంలో మండల విద్యాధికారి రాముల నాయక్, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, రాము, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జీతాల కోసం మిషన్ భగీరథ కార్మికుల ధర్నా

IFTU
మహా ధర్నా
IFTU

నూతనకల్ జూలై 19 (నినాదం న్యూస్):
మిషన్ భగీరథ కార్మికులు ఐదు నెలల నుంచి తమకు జీతాలు ఇవ్వడం లేదని తమ సమస్యలను అనేకసార్లు జిల్లా కలెక్టర్,వాటర్ గ్రిడ్ ఈఈ, ఏజెన్సీ లకు అనేకసార్లు చెప్పిన బిల్లులు మంజూరు చేయడం లేదని శుక్రవారం చిల్పకుంట్ల మిషన్ భగీరథ వాటర్ ఫ్లాట్ ముందు కార్మికులు ధర్నా చేశారు. జిల్లా సహా కార్యదర్శి మొగుళ్ల గోపాల్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో కార్మికులు ఏళ్లుగా పనిచేస్తున్నప్పటికీ వేతనాలు సక్రమంగా చెల్లించకుండా కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు తీరు మార్చుకొని పక్షంలో కార్మికుల పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. జీతాలు సమయానికి అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఒక జీతాలే కాకుండా ఈఎస్ఐ,పిఎఫ్, ఇన్సూరెన్స్ కూడా ఇవ్వాలని ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ అధ్యక్షుడు చంద్రయ్య,ఉప్పలయ్య, రామకృష్ణ, రాజు, లింగారెడ్డి, గురువయ్య, మహేష్, సైదులు, సంపత్, ప్రవీణ్, సత్యనారాయణ, కుశవలరెడ్డి, ఉదయ్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మాట ఇచ్చినం... నిలబెట్టుకున్నం

నూతనకల్ జూలై 19 (నినాదం న్యూస్): రైతులకు రుణ విముక్తి కల్పించి రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి శుక్రవారం మండల పరిధిలోని విలేకరుల సమావేశంలో అన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వాహకం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నం అయిందని ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీకి ఆర్థిక పరిస్థితి ఏమాత్రం సహకరించక పోయినా కూడా రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకుందున్నారు. లక్ష రూపాయల రుణమాఫీ ఒకసారి మాఫీ చేయడం సాధ్యం కాదు అసలు జరగదు అని ఆనాటి సీఎం కేసీఆర్ స్వయంగా అసెంబ్లీలో ప్రకటిస్తే ఈనాటి సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తూ విప్లవాత్మకంగా నిర్ణయం తీసుకున్నారని హర్ష వ్యక్తం చేశారు.

ప్రాథమిక పాఠశాలలో పుస్తకాలు బ్యాగులు పంపిణీ

కోదాడ,జూలై 19 (నినాదం న్యూస్):
అనంతగిరి మండలం పాలవరం ఆవాస గ్రామమైన రంగయ్య గూడెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేశారు. దాత సహకారంతో అందించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి సలీం షరీఫ్ పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రధాన ఉపాధ్యాయుడు సతీష్ , ఉపాధ్యాయులు ఉపేంద్ర, సూర్యాపేట జిల్లా తుర్కకాశాల అధ్యక్షుడు ఎస్కే యాకోబ్ పాషా ,సయ్యద్ సిరాజ్ ,కాసిం రాజీ షేక్ సైదులు ,హుస్సేన, రాజా, షరీఫ్ రంగయ్య గూడెం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సైదులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యలో కిట్స్ కళాశాల టాప్

-ఉన్నత విద్యా ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నాం..

-కిట్స్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ

కోదాడ,జూలై 19 (నినాదం న్యూస్):
ఉన్నత విద్యా ప్రమాణాలతో కూడుకున్న సాంకేతికను విద్యను అందించే ఉమ్మడి జిల్లాలోని ఏకైక ఇంజనీరింగ్ మహిళా కళాశాల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అని చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డిప్లమా కోర్సుతో త్వరగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చు అన్నారు కళాశాల నుండి డిప్లమా పూర్తి చేసిన అనేకమంది విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారన్నారు.విద్యార్థినిలు కళాశాల యాజమాన్యం కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ మహిళా సాధికారత కు ప్రతీకగా కిట్స్ కళాశాల నిలుస్తుందన్నారు.విద్యార్థులు ఇష్ట పడి చదవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణా రావు,హెచ్ ఓడీ లు రమేష్ నరేష్ రెడ్డి స్రవంతి,జనార్దన్,అధ్యపకు లు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బాలునాయక్

-ఎమ్మెల్యే , బాలు నాయక్

చింతపల్లి, జూలై 19 (నినాదం న్యూస్) రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.రైతుల రుణమాఫీ సంబరాల్లో భాగంగా మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం రైతులతో నిర్వహించిన భారీ ట్రాక్టర్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో వరంగల్ సభలో రైతులకు రెండు లక్షల మేర రుణమాఫీ చేస్తామని జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇచ్చిన డిక్లరేషన్ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తూచా తప్పకుండా పాటించి వాటిని అమలు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఆగస్టు 15లోగా 2 లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో 25 వేల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించడమే తన లక్ష్యమన్నారు. విద్యుత్ పంపిణీ కోసం రైతులకు ఎలాంటి సమస్య తలెత్తకూడదన్న ఆలోచనతో మండలంలోని మల్లారెడ్డిపల్లి, కురుమేడు, గ్రామాలలో విద్యుత్ సబ్‌స్టేషన్లను మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం స్థానిక ఎక్స్ రోడ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుణమాఫీ చేయడం పట్ల ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం రైతువేదిక వద్ద ఎమ్మెల్యే బాలు నాయక్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, జిల్లా నాయకులు కొండూరు పవన్ కుమార్, కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, సిరాజ్ ఖాన్, అడ్వకేట్ కొర్ర రామ్ సింగ్ నాయక్,,ఎంపీడీఓ సుజాత, మండల వ్యవసాయ అధికారిని శ్రావణ కుమారి,పిఏసిఎస్. సి ఇ ఓ. రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి నరసింహా యాదవ్,కాయితీ జీతేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ హరి నాయక్, దాసరి శ్రీనివాస్ యాదవ్,రియాజ్ పాషా, కాసారపు శ్రీనివాస్, గోవింద్ రవి,ఊజ్జిని నరేందర్ రావు,గుండ్లపల్లి నర్సింహా రెడ్డి,దొంతం వెంకట నర్సింహా రెడ్డి, ఎరుకల వెంకటయ్య గౌడ్, శత్రజ్ఞ రాజు, గోవిందు గిరి, సలీం, చెట్లపల్లి ప్రసాద్, అంగిరేకుల గోవర్ధన్,సిద్దిక్, గునబోయిన శ్రీశైలం,జంగిడి నర్సింహా, మాజీ ఎంపీపీ రవి, మాస భాస్కర్,ఎంపీటీసీ సదానందం,బొల్లగొని జంగయ్య, రాములు, ఎలిమినేటి నర్సింహా, అశోక్,దాసరి రాజు, చందు నాయక్, శ్రీరామదాసు వెంకట చారీ, చెట్టు పల్లి రాములు, ఈరటి మల్లేష్,గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వంగూరు రమేష్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, ఫుల్ సింగ్,కేశగోని రవీందర్ గౌడ్, బెదరకోట భాస్కర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

అధికారులు పారదర్శకంగా పని చేయాలి

హుజూర్ నగర్, జూలై 19(నినాదం న్యూస్):
అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ విస్తృత పర్యటనలో భాగంగా హుజూర్ నగర్ ఎంపీడీవో కార్యాలయంలో నీటిపారుదల, పురపాలక రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆగస్టు నెల చివర కల్లా ఎన్ ఎస్ పి కెనాల్, లైనింగ్ పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ప్రతిపాదించిన 4 లిఫ్ట్ ఇరిగేషన్ పనుల యొక్క మ్యాప్లను పరిశీలించారు. రెండు నియోజకవర్గాలలో నీటిపారుదల శాఖ పరిధిలో జరుగుతున్న పనులను వాటి యొక్క పురోగతిని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఇంజనీరింగ్ అధికారులు లిఫ్ట్, కాలువ, లైనింగ్ పనులను సకాలంలో పూర్తిచేసి ఆయకట్టుకు నీరు అందించేలా కృషి చేయాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని తెలిపారు. పురపాలక సంఘం పరిధిలో విష జ్వరాలు ప్రభలుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. మున్సిపాలిటీలలో ట్యాక్స్ కనెక్షన్ వేగం చేయాలని షాపుల పరిధిని పెంచాలని కలెక్టర్ సూచించారు. టి యు ఎఫ్ ఐ డి సి వి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం హుజూర్ నగర్ ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల వివరాలను పరిశీలించి, దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని సిబ్బందికి సూచించారు. అంతకుముందు హుజూర్ నగర్ ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ ఇ నరసింహారావు, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,ఇంచార్జ్ ఎంపీడీవో గిరిధర్,డిఈలు రవికాంత్, బిక్షం, రఘు, స్వామి, అమరేందర్, డిపిఓ శివ, మేనేజర్ యాకుబ్ పాషా, మున్సిపల్ ఏఈ మీరా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆందోల్ మైసమ్మ వార్షిక బోనాల వేడుకలు ప్రారంభం

చౌటుప్పల్ జులై 19(నినాదం న్యూస్): చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ రహదారి పై గల శ్రీ ఆందోల్ మైసమ్మ తల్లీ దేవాలయం 19వ వార్షికోత్సవ బోనాల మహోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆనవాయతీ ప్రకారం మొదటి రోజు శాలివాహనులు పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించిన బోనాలను, డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం బోనం కుండలో వండిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. శాలివాహనులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ బోనాల వేడుకలు మూడు రోజుల పాటు ఘనంగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షుడు సిలువేరు వెంకటేష్, గౌరవ అధ్యక్షుడు మల్కాజిగిరి బాబు, ఉపాధ్యక్షుడు మల్కాజిగిరి నరసింహ మాజీ ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, సిలువేరు కాశయ్య, మల్కాజిగిరి రమేష్, సిలువేరు అంజయ్య, మల్కాజిగిరి అంజయ్య, సిలువేరు యాదయ్య, మల్కాజిగిరి పాపయ్య, సిలువేరు నరసింహ, మల్కాజిగిరి మల్లేష్, చిలువేరు బుచ్చయ్య, మల్కాజిగిరి శ్రీశైలం, గంగాధరి గణేష్, మల్కాజిగిరి నరసింహ, చిలువేరు బాలయ్య, మల్కాజిగిరి గిరివర్ధన్, సిలివేరు మధు, మల్కాజిగిరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య శాఖలో అవినీతి తిమింగలం

- లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అధికారి రూపేందర్ సింగ్
- గతంలో రెండుసార్లు పట్టుబడ్డ మారని తీరు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 19 (నినాదం న్యూస్) :
మత్స్య శాఖలో పనిచేస్తున్న ఆ అధికారి కిందిస్థాయి ఉద్యోగులను అక్రమ మార్గంలో నడవకుంట ఆపేది పోయి తానే తప్పు అడుగు వేశాడు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సంపాదించినా ప్రభుత్వం చెల్లించే జీతం సరిపోక లంచాన్ని డిమాండ్ చేశాడు. వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా మత్స్యశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న రూపేందర్ సింగ్ శుక్రవారం ఉదయం ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించగా ఫిషింగ్ ఆర్డర్స్ రిలీజ్ కోసం సొసైటీ నుండి డబ్బు ఆశించాడు .25వేల రూపాయలు ఇస్తే ఆర్డర్స్ పాస్ చేస్తానని చెప్పి చివరికి ఏసీబీకి పట్టుబడ్డాడు. గతంలో రెండుసార్లు అవినీతి ఆరోపణలకు గురైన తనలో మాత్రం ఏ మార్పు రాలేదు. రేపు బదిలీ ఉండగా నేడు నాకేంటి అంటూ లంచం అడిగి పట్టుబడి చివరికి ఎసిబి వలలో చిక్కాడు. సూర్యాపేట సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో సబ్ రిజిస్టర్ ను ఏసీబీ అధికారులు అరెస్టు చేసి నెల రోజులు కాకముందే మరో అధికారి అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడం పట్ల అధికారుల పనితీరుపై జిల్లాలో సర్వత్ర విమర్శలు గుప్పు మట్టున్నాయి.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

నల్గొండ బ్యూరో జూలై 19 (నినాదం న్యూస్):
ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనందుకుగాను హాలియా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సీనియర్ అసిస్టెంట్ ఎస్.సురేందర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.విద్య వైద్య రంగాల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని,విధుల పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యం వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా హాలియా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఆయన హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని సిబ్బంది హాజరు రిజిస్టర్, ఇతర రిజిస్టర్లు, వార్డు ,ల్యాబ్ తదితరాలను పరిశీలించారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా, సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన సీనియర్ అసిస్టెంట్ ను జిల్లా కలెక్టర్ విధుల నుండి సస్పెండ్ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారితో పాటు ఉప ఆరోగ్య కేంద్రాల ఇన్చార్జిలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలకు ప్రతిరోజు వస్తున్న ఔట్ పేషెంట్ల వివరాలు, గర్భిణీ స్త్రీల నమోదు, ప్రసవాలు, మాత, శిశు సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు ,తదిత అంశాలపై సమీక్ష నిర్వహించారు.వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు వచ్చేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీటి పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎవరైనా వ్యాధులకు గురైనట్లయితే తక్షణమే వైద్య సేవలందించేలా ఉండాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో మంచి వైద్యం అందించినట్లయితే ప్రజల మనసుల్లో స్థిరస్థాయిగా ఉండిపోతారని అన్నారు. ఆశ, ఏఎన్ఎంలు గ్రామస్థాయిలో బాగా పనిచేయాలని, ప్రతి గ్రామాన్ని తిరగాలని, అక్కడ శానిటేషన్, తాగునీటి పరిస్థితులు గమనించాలని, ప్రతి గ్రామంలో అంగన్వాడి ద్వారా గర్భిణి స్త్రీలు, బాలింతలు,చిన్నపిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, ఐరన్ మాత్రలను పరిశీలించాలని చెప్పారు .అనంతరం జిల్లా కలెక్టర్ హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆరవ తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో తెలుగు , ఇంగ్లీషును చదివించారు. అందరికీ రెండు జతల యూనిఫామ్ వచ్చాయా? పాఠ్య పుస్తకాలు ఇచ్చారా అని అడిగారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఎలా ఉందని? గుడ్లు ఇస్తున్నారా అని ప్రశ్నించారు .పిల్లలు బాగా చదువుకోవాలని సమాజంలో మంచి స్థానానికి రావాలని, ఇందుకు చదువు ఒక్కటే ఆయుధమని అన్నారు.తర్వాత ఆయన పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ఫిజిక్స్, ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించి అర్థాలను చెప్పమన్నారు.

ఖాతాదారులకు మరిన్ని సేవలు అందిస్తాం: చైర్మన్ మీలా మహదేవ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 19 (నినాదం న్యూస్) :
ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో సుధా బ్యాంక్ ముందుంటుందని చైర్మన్ మీలా మహదేవ్ అన్నారు .శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్ లో సుధా బ్యాంక్ 25 వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25వ వార్షికానికి అద్భుతమైన పనితీరు కనబరిచి ఖాతాదారులకు 20 శాతం డివిడెంట్ ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. రాబోయే నాలుగు నెలలలో బ్యాంకు 25వ సంవత్సరం పూర్తి చేసుకుంటుందని అన్నారు .ఈ సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ , వైస్ చైర్మన్ పోనుగోటి నిర్మల, డైరెక్టర్లు భువనగిరి భాస్కర్ ,శంకర్ లాల్ ,కక్కిరేణి చంద్రశేఖర్, ఏపూరి శ్రవణ్ కుమార్, మీలా సందీప్ , వెంకటరమణ పాల్గొన్నారు.

డీఎస్సీ గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలి

-బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

కోదాడ,జూలై 19(నినాదం న్యూస్):
డీఎస్సీ గ్రూప్ వన్ గ్రూప్ 2 ఉద్యోగాల పరీక్షలను వాయిదా వేయాలని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ డీఎస్సీ గ్రూప్ వన్ గ్రూప్ 2 ఉద్యోగాలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీఎస్సీ గ్రూప్ వన్ పరీక్షలకు వేరువేరుగా ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ఈ పరీక్షలు నిర్వహించడం వలన నష్టం కలిగే అవకాశం ఉన్నదని అందుకనే ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగాలను పెంచి అప్పుడు ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి వాటన్నింటికీ వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు.

గురు పూర్ణిమ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

చింతపల్లి, జూలై 19(నినాదం న్యూస్) :
మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఈనెల 21న గురు పూర్ణిమ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.గురు పౌర్ణమి సందర్భంగా ఆలయాన్ని అత్యంత సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. 21వ తేదీన స్వామివారికి శంఖాభిషేకంతో ఒక ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు . ఆలయంలో ఉదయం 5.00 గంటలకు నగర సంకీర్తన, 5.30 గంటలకు కాకడ హారతి, గణపతి హెూమం,6.30 కు పంచామృతాభిషేకం, 7.30 కు, సంస్థాన్ హారతి ,అష్టోత్తర పూజ, 10.30 గంటలకు యాగశాలలో పూర్ణాహుతి, 11.00 గంటలకు శంకు పూజ, 12.00 గంటలకు మధ్యాహ్న హారతి, 12.30 గంటలకు భక్తులచే శంకులతో సాయినాధునికి వైభవంగా అభిషేక నిర్వహించడానికి ఏర్పాటు చేశారు సాయంత్రం ఐదు గంటలకు మల్లెలతో లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడానికి ఏర్పాటు సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమాలను వేద పండితులు కొడకండ్ల శ్రీరామ శరణ్ శర్మ , శివ కిరణ్ ల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించనున్నారు. సద్గురు తత్వ ప్రచారకులు డాక్టర్ సాయి శ్రీనివాస్ ప్రవచనాలను అందించనున్నారు. శంఖాభిషేకం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కమిటీ చైర్మన్ ధనుంజయ్య కోరారు.

భక్తి పారవశ్యంగా ఆల్ఫోర్స్ బోనాల జాతర

కరీంనగర్, జులై 19(నినాదం న్యూస్):
తెలంగాణ రాష్ట్రం సంస్కృతికి బంగారు నిలయం అని మరియు పండుగల పట్ల ఉత్సాహాన్ని పెంపొందించేది తెలంగాణ రాష్ట్రమేనని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనీటాట్స్లో నిర్వహించినటువంటి బోనాల జాతరకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు మహంకాలి మాతకు పూజా కార్యక్రమాన్ని ఆచరించారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీదుర్గా దేవి చిత్రపటానికి బంగారు బోనానికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బోనాలు అమ్మవారి రూపాలుగా భావిస్తారని వారి అన్ని సమస్యలను పరిష్కరించుకుంటారని తెలుపుతూ మన రాష్ట్రంటోనే కాకుండా వివిధ రాష్ట్రాలలో బోనాలకు ప్రత్యేకత కల్పించారని చెప్పారు. నేటి కాలంలో చాలా మంది బోనాల పట్ల ఆసక్తిని ప్రదర్శించడమే కాకుండా వాటిలో పాల్గొనేందుకు చాలా శ్రద్ధ వహిస్తారని చెప్పారు. ప్రత్యేకంగా మన రాష్ట్రంలో బోనాల ఉత్సవాలు శాంతి శోభను విస్తరింపచేస్తుందని చెప్పారు. విద్యార్థులకు మన రాష్ట్ర సంస్కృతిని కళలను ప్రత్యక్షంగా తెలియజేయటానికై నేడు బోనాల ఉత్సవాలను చాలా ఉత్సాహం భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి తల్లి పెద్దమ్మ దయ ఉంచమ్మ, దీవనలు ఇవమ్మ, అంబాభవాన్ని జగదాంబ భవాన్ని శారదే, పోతరాజుల విన్యాసాలు ఆకర్షింపచేశాయి. పాఠశాల ప్రాంగణాన్ని వివిధ పూలతో బెలున్లతో చాలా ఆకర్షనీయంగా అలంకరించారు. సుమారు 150 మంది వివిధ వేషాలతో విచ్చేసి పండుగ వాతావరణాన్ని తలంపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

-బాధితులకు అండగా నిలిచి ఎల్ఓసి లు అందజేసిన వోడితల ప్రణవ్

జమ్మికుంట, జూలై 19 (నినాదం న్యూస్) :
నిరుపేద కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి వారికి ఆసరాగా నిలుస్తుందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సుమారు 5 లక్షల 50 వేల రూపాయల ఎల్వోసీ లు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకుని ఆర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే తప్పకుండా వారిని ఆదుకుంటామని మెరుగైన వైద్యం కొరకు హైదరాబాదులో చికిత్స అందే విధంగా ఏర్పాటు చేస్తామని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్ర సతీష్ రెడ్డి పాతకాల అనిల్ కౌన్సిలర్ బొంగోని వీరన్న గౌడ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లల ఎదుగుదలకు పౌష్టిక ఆహారం ఇవ్వాలి

కరీంనగర్, జులై 19(నినాదం న్యూస్):
ఈరోజు 37 వ డివిజన్ రామ్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రం లో పిల్లల ఎత్తు బరువు 0-5సం,,ల పిల్లల కు పౌష్టిక ఆహారం, పళ్ళు, పాలు, తీసుకొన్న పిల్లలు ఎత్తు-బరువు ఎలా పేరుగుతారు ప్రతి నెల పిల్లలకు వేయించే టీకాలు సరైన సమయంలో ఇవ్వాలని సీజనల్ వ్యాధులకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని తల్లులకు తెలిపారు. అంగన్వాడీ స్కూల్ కు వచ్చిన తల్లులకు అంగన్వాడి కేంద్రంలోని సేవలను సద్వినియోగపరుచుకోవాలని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఏంఎచ్ఓ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎన్ఎఏం స్పందన స్కూల్ పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

మల్యాల ,జులై 19 (నినాదం న్యూస్) :
ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాట నిలబెట్టుకున్నాడని మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్నాయి.రెండు లక్షల రుణమాఫీ ని పురస్కరించుకొని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. స్థానిక అంగడి బజార్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భోగరాజ లింగం, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఇమామ్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, కొక్కుల నాగభూషణం, బట్టు విజయ్, వీరబత్తిని ప్రకాష్ , నల్లపు మల్లేశం,యాగండ్ల సుమన్, ఎస్సీ సెల్ మల్యాల మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, భోగరాజు, ఎండి అక్తర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఖాతాలో కోరుట్ల మున్సిపాలిటీ

కోరుట్ల, జూలై 19(నినాదం న్యూస్): కాంగ్రెస్ ఖాతాలో కోరుట్ల మున్సిపాలిటీ చేరిపోయింది. హైదరాబాదులోని గాంధీభవన్ లో శుక్రవారం కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణా రావు అధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కోరుట్ల బల్దియా చైర్మన్ అన్నం లావణ్య, ఆమె భర్త పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు అనిల్ తో పాటు ఆరుగురు కౌన్సిలర్లు యాటం పద్మ , సజ్జు భాయ్,గంధం గంగాధర్, బద్ధి సుజాత మురళి, జిందం లక్ష్మి నారాయణ, ఫర్ హాత్ బేగం అబ్దుల్ రహీమ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ ధీపా దాస్ మున్షి, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ విరి కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కోరుట్ల మున్సిపాలిటీలో మొత్తం 33 మంది కౌన్సిలర్లకు గాను ఒకరు ఎంఐఎం, ఇద్దరు కాంగ్రెస్ పార్టీ ఐదుగురు బిజెపి 24 టీఆర్ ఎస్ కౌన్సిలర్లు ఉండేవారు. ఒక టిఆర్ఎస్ కౌన్సిలర్ అనారోగ్యంతో మృతిచెందారు.

రైతుల సూచనల మేరకే రైతు భరోసా అమలు చేస్తాం

- అభిప్రాయాలను క్రోడీకరించి విధాన నిర్ణయం తీసుకుంటాం.
- రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం
- అతి త్వరలో పంటల బీమా పథకానికి రూపకల్పన
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు
- రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖా మంత్రి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

కరీంనగర్, జులై 19(నినాదం న్యూస్):
శుక్రవారం సాయంత్రం కరీంనగర్ బైపాస్ రోడ్ లోని వీ కన్వెన్షన్ హాల్లో రైతు భరోసా పథకం అమలుపై ఏర్పాటు చేసిన సమావేశంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి రైతుల నుంచి మంత్రి వర్గ ఉప సంఘం అభిప్రాయాలు సేకరించింది. ఈ సమావేశానికి జిల్లా ఇంఛార్జి మంత్రి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ ఎమ్మెల్యేలు, కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల బృందం రైతుల నుంచి అభిప్రాయం సేకరించింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు భరోసాను అందించేందుకు రైతుల నుంచి అభిప్రాయాలను స్వీకరిస్తున్నామని తెలిపారు. వారి సూచనలు అభిప్రాయాలను పరిగణనలకు తీసుకొని రైతు భరోసాను పకడ్బందీగా అమలు చేస్తామని, వ్యవసాయం రంగం అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, ఎంత కష్టమొచ్చినా తమ ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. పంటల బీమా పథకం కూడా అమలు చేసేందుకు రూపకల్పన చేస్తున్నామని వెల్లడించారు. అతి త్వరలో ఈ పథకాన్ని అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. పంట నష్టపోయిన రైతులను పంటల బీమా ద్వారా సాయం అందించి ఆర్థికంగా ఆదుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వమే భీమా డబ్బులను చెల్లించి పంటల బీమా అమలు చేస్తుందని తెలిపారు. రైతులు ఒక్క రూపాయి కట్టాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ నంబర్ వన్ గా నిలవాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు గడించవచ్చని, ఇతర పంటలు అంతర పంటగా సాగు చేసుకోవచ్చని తెలిపారు. అంతర పంటలు సాగు చేసుకునేందుకు సైతం ప్రభుత్వం సహాయం అందిస్తుందని చెప్పారు. ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఎలాంటి ఆందోళన ఉండదని, ఇంటికొచ్చి పంట ఉత్పత్తులను కొనుగోలు చేసుకుని వెళ్తారని వెల్లడించారు. సాఫ్ట్వేర్లు, కలెక్టర్లకు వచ్చే నెల జీతం లాగా రైతులకు ఆదాయం వస్తుందని, ఈ పంట సాగు పై రైతులు దృష్టి సారించాలని సూచించారు. మంచి మద్దతు ధర చెల్లించి పంటను వ్యాపారులు కొనుగోలు చేసుకుని వెళ్తారని పేర్కొన్నారు. 100 లక్షల మెట్రిక్ టన్నుల అవసరాలకు గాను 3.9 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి మాత్రమే అవుతున్నదని తెలిపారు. ఇంకా 97 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తికి ఆయిల్ ఫామ్ సాగు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ మనమే ఎక్కువగా పండిస్తే ఆయిల్ దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. , తాను 1992 నుంచి ఈ పంటను సాగు చేస్తున్నానని తెలిపారు. అన్ని జిల్లాల్లో ఆయిల్ ఫాం సాగు చేసుకోవచ్చని, దీనిపై దృష్టి సారిస్తే ఎక్కువగా ఉత్పత్తి చేయగలిగే రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవిస్తుందని పేర్కొన్నారు. రైతులు ఆనందంగా ఉంటేనే , రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రైతులకు పథకాలు సక్రమంగా అందితేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తమ ప్రభుత్వం రైతును రాజు చేయడమే లక్ష్యంగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రైతుల సూచనల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకునేందుకే రైతు భరోసా పై సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వారి అభిప్రాయాలను తీసుకొని విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.రైతు రుణమాఫీ చరిత్రలో నిలిచిపోతుంది..సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖా మంత్రి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి రైతు రుణమాఫీ పథకం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ నెల 18 న ఒక్కరోజే 11 లక్షల మంది రైతుల ఖాతాల్లో 7000 కోట్లు జమ చేసిందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పరిశుభ్రమైన వాతావరణమే సంపూర్ణ ఆరోగ్యానికి శ్రీరామరక్ష
- సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఊడుగుల సురేష్
- వర్షాకాలంలో ఆస్తమా వ్యాధి గ్రస్తులు జాగ్రత్తగా ఉండాలి
- ప్రముఖ చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ కిషోర్ కామిశెట్టి

జమ్మికుంట, జులై 19 (నినాదం న్యూస్) :
వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఉడుగుల సురేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, వర్షాకాలం లో దోమల ద్వారా ఈగల ద్వారా వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, కలుషితమైన ఆహారం స్వచ్ఛమైన నీరు తీసుకోకుంటే చికెన్ గున్యా డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు వస్తాయని కాబట్టి ప్రజలందరూ కూడా తాము పరిశుభ్రంగా ఉండటమే కాకుండా తమ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల అనేక జబ్బులు వస్తాయని ముఖ్యంగా మనం త్రాగే నీరును వేడి చేసుకుని చల్లారిన తర్వాత తాగాలని ఆయన సూచించారు. ఈ సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అనుభవజ్ఞులైన డాక్టర్లచే నాణ్యమైన చికిత్స అందించ బడుతుందని ఆయన తెలిపారు. వాతావరణం చలిగా ఉంటే కచ్చితంగా మాస్కు ధరించాలని ఈ సీజన్లో తుమ్ములు దగ్గు బాగా వస్తుందని మీరు నలుగురిలో ఉన్నప్పుడు తుమ్మినా తగ్గిన మీ ద్వారా ఇతరులకు వ్యాధులు సంక్రమిస్తాయని డాక్టర్ సురేష్ తెలిపారు.

ఆస్తమా రోగులు ఈ సీజన్ లో జాగ్రత్తగా ఉండాలి

-ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ కామిశెట్టి

వర్షాకాలం ప్రారంభమైనప్పుడు అస్తమ రోగులు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా ఈ సీజన్లో ఊపిరితిత్తుల జబ్బులు అధికంగా వస్తాయని ప్రజలు జాగ్రత్తలు పాటించకపోతే తీవ్ర అనారోగ్యం పాలు కావలసి వస్తుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా ధూమపానం మద్యపానం చేసేవారు తమ అలవాట్లను మానుకోవాలని లేకపోతే చాతి లో నంజు తెమడ పేరుకుపోయి ఊపిరి తీసుకోవడం కూడా కష్టం అవుతుందని డాక్టర్ కిషోర్ తెలిపారు. జమ్మికుంట పట్టణంలో చాతి వైద్యానికి ప్రత్యేక చికిత్స ఒక సంజీవని హాస్పటల్ లో మాత్రమే అందుబాటులో ఉంటుందని 24 గంటలు వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉంటారని డాక్టర్ కిషోర్ కామిశెట్టి తెలిపారు. ప్రజలు తప్పకుండా మాస్క్ ధరించడం వల్ల పలు రోగాల నుండి బయట పడతారని దీనిని అశ్రద్ధ చేస్తే ప్రాణాలకే ప్రమాదం ఉంటుందన్నారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి

- హుజూరాబాద్ హెడ్ పోస్ట్ ఆఫీసులో ఉద్యోగుల నిరసన

అఖిల భారత తపాల ఉద్యోగుల సంఘం
Group 'c',Postmen & MTS,GDS (NFPE)
NFPE
హుజూరాబాద్ బ్రాంచి-505468

జమ్మికుంట, జులై 19 (నినాదం న్యూస్):
కేంద్రప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలని పోస్టల్ ఉద్యోగులు కోరారు. భోజన విరామ సమయంలో దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, కార్మిక సమాఖ్య పిలుపునిచ్చింది. ఆ పిలుపు మేరకు శుక్రవారం లంచ్ అవర్ లో హుజురాబాద్ హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట ఉద్యోగులందరూ కలిసి నిరసన తెలిపి కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని అలాగే 18 ఏళ్ల కరువు పత్రం వెంటనే చెల్లించాలని పూర్తి పెన్షన్ 15 సంవత్సరాలకు బదులుగా 12 సంవత్సరాలకు పునరుద్ధరించాలని, కారుణ్య నియామకల్లో ఐదు శాతం పరిమితి తొలగించాలని, ప్రభుత్వ విభాగాల్లోని అన్ని ఖాళీలను భర్తీ చేయాలని ఒప్పంద పరువు సేవల ఉద్యోగ విధానానికి స్వస్తి పలకాలని, ఉద్యోగ కార్మిక సంఘాలతో ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలని సంయుక్త సంప్రదింపుల విధానాన్ని గౌరవించాలని, ఒప్పంద తాత్కాలిక ఉద్యోగుల నియామకాలను వెంటనే క్రమ బద్ధీకరించాలని, గ్రామీణ తపాలా /స్వతంత్ర ప్రతిపత్తి సంస్థల ఉద్యోగులకు.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సర్కిల్ ప్రెసిడెంట్ ఊకంటి మహేందర్ , బ్రాంచ్ ప్రెసిడెంట్ పి రవి , అమర్నాథరెడ్డి పోస్ట్ మాస్టర్ , బి తిరుపతి నాయక్ పిఫోర్ బ్రాంచ్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ చొక్కారావుకు ఘనంగా నివాళులు

- చొక్కారావు నాకు రాజకీయ గురువు జిల్లా పరిషత్ చైర్మన్ గా, జిల్లా రీజియన్ కమిటీ చైర్మన్ గా ఈ -జిల్లా అభివృద్ధికోసం కృషి చేసిన వ్యక్తి
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్, జులై 19(నినాదం న్యూస్):
దివంగత మాజీ పార్లమెంటు సభ్యులు ,మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు జయంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చొక్కా రావు చిత్రపటానికి పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపుభాస్కర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.అనంతరం నగరంలోని చొక్కా రావు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, నాయకులు వైద్యుల అంజన్ కుమార్ తదితరులు చొక్కా రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, చొక్కారావు నాకు రాజకీయ గురువు కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ గా, కరీంనగర్ జిల్లా రీజియన్ కమిటీ చైర్మన్ గా ఈ జిల్లా అభివృద్ధికోసం కృషి చేసిన వ్యక్తి.చిరస్మరణీయులు, వారు నిరాడంబరత, చిత్తశుద్ధితో ఎక్కడా అవినీతికి తావు లేకుండా ప్రజా సేవ చేసి రాజకీయ జీవితంలో పూర్తి పారదర్శకత ప్రదర్శించిన వ్యక్తిగా భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచిన గొప్ప నాయకులు.వారు అమరులై అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నామని అన్నారు.నాయకులు చర్ల పద్మ, వెన్న రాజ మల్లయ్య, కొరివి అరుణ్ కుమార్, గంట శ్రీనివాస్, కాడే శంకర్, ఎలగందుల మల్లేశం, లింగంపల్లి బాబు,మూల రవీందర్ రెడ్డి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, కామ్రెడ్డి రాంరెడ్డి, పడిశెట్టి భూమయ్య, బత్తిని చంద్రయ్య గౌడ్, దీకొండ శేఖర్ ,వంగల విద్యాసాగర్, వేల్పుల వెంకటేష్, నాగుల సతీష్, నెల్లి నరేష్, కుంభాల రాజకుమార్ ,పర్వత మల్లేశం , అస్తపురం తిరుమల, వీర దేవేందర్, పోరండ్ల రమేష్, పొలాస వాసు ,హసీనా, సో హెల్, వాసాల రవీందర్, జక్కుల బాబు, జక్కుల బాబు పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రై డేగా పాటించి సీజనల్ వ్యాధుల నివారణ కోసం కృషి చేయాలి

కోరుట్ల, జులై 19 (నినాదం న్యూస్):
ప్రతి ఫ్రైడే డ్రై డేగా పాటించి సీజనల్ వ్యాధుల నివారణ కోసం కృషి చేయాలని జగిత్యాల జేడ్పి డిప్యూటీ సిఈఓ, సూపర్వైజింగ్ ఆఫీసర్ లోకల్ బాడీస్ ఎం. రఘువరన్ మున్సిపల్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన కోరుట్ల పురపాలక సంఘం ఆఫీసును, ప్రజా పాలన కేంద్రాలను, పట్టణ శివారులోని డంపింగ్ యార్డ్ ను శుక్రవారం సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వన మహోత్సవం లో భాగంగా జగిత్యాల రోడ్ లో చెట్లను నాటారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, కౌన్సిలర్ లు సంఘ మాలతి, పోగుల ఉమా రాణి, గుండోజి శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

గులాం అహ్మద్ హుస్సేన్‌ను కలిసిన కోరుట్ల ఎంఐఎం నేతలు

కరీంనగర్, జూలై 19(నినాదం న్యూస్):
రాబోయే స్థానిక ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం జెండా ఎగురవేయలని, అందుకోసం పార్టీనీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు శుక్రవారం కరీంనగర్ దారుస్సలాంలో కోరుట్ల ఎంఐఎం పార్టీ నేతలు, కౌన్సిలర్లు, అభిమానులు, గులాం అహ్మద్ తో భేటి అయ్యారు. పార్టీ సభ్యత్వ నమోదు, వార్డు అధ్యక్ష ఎన్నికకు సంబంధించిన అంశాలపై సమావేశం అయ్యారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, ప్రజా సమస్యలను తెలుసుకొని నిత్యం ప్రజల్లో ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు ఉండదని కనీసం 20 స్థానాల్లో పోటీ చేసేందుకు తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ కసరత్తు చేస్తున్నారని చెప్పారు. పార్టీని కోరుట్లలో సంస్థగతంగా, నిర్మాణపరంగా బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పదునైన మెట్టుగా శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు కీలక అంశాలపై కోరుట్ల నాయకులకు, కౌన్సిలర్లకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కోరుట్ల ఎంఐఎం నాయకులు, గులాం అహ్మద్ కు ఆత్మీయంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ రఫీ, నాయకులు చాన్ భాయి, అబ్దుల్ రహీం, మజ్హర్, ముశ్తాఖ్, ముజాహిద్, వాజిద్, సమీర్, మున్నా, షాబద్దీన్, రౌఫ్,ఫయజ్, మజీద్, సమీర్, సురేష్ పాల్గొన్నారు.

కమీషనరేట్ పరిధిలో 11 మంది ఎస్సైల బదిలీలు

-పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్

కరీంనగర్, జులై 19(నినాదం న్యూస్):
కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 11 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ శుక్రవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఉత్తర్వులు జారీ చేసారు. ఈ ఉత్తర్వుల ప్రకారం.టాస్క్ ఫోర్స్ లో పనిచేస్తున్న ఎస్.శ్రీధర్ ను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు, కమీషనరేట్ ఆఫీస్ నందు పనిచేస్తున్న జి.అనూష ను చొప్పదండి ఎస్సైగా, చొప్పదండి ఎస్సై గా పనిచేస్తున్న ఉపేంద్రాచారి ని కరీంనగర్ ట్రాఫిక్ విభాగానికి , కమీషనరేట్ ఆఫీస్ నందు పనిచేస్తున్న యూనస్ అహ్మద్ అలీ ని హుజురాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కు , కమీషనరేట్ ఆఫీస్ నందు పనిచేస్తున్న టి.వివేక్ ను జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు , కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న పి. అభిలాష్ ను కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు, జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎస్. రాజేష్ ను వి.ఆర్. కరీంనగర్ కు, కమీషనరేట్ ఆఫీస్ నందు పనిచేస్తున్న ఎన్. శ్రీనివాస్ ను కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ కు , హుజురాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న జి. సాంబయ్య ను సీసీఎస్ పోలీస్ స్టేషన్ కు , కరీంనగర్ విఆర్. లో వున్న ఎస్. హనుమంతరావును పోలీస్ కంట్రోల్ రూమ్ కు బదిలీ చేశారు.

ఈ పండు తింటేసరి..!

అజీర్తి నుంచి తక్షణ ఉపశమనం పొందాలా?

అనారోగ్యకరమైన ఆహార అలవాట్లు, బయటి ఆహారం ఎక్కువగా తినడం వల్ల అజీర్తి సమస్య తలెత్తుతుంది. సాధారణ గ్యాస్-గుండె మంటతో కడుపులో విపరీతమైన నొప్పి బాధిస్తుంది. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని బలహీనపరుస్తుంది. యాంటాసిడ్లు ప్రతిసారీ తీసుకోలేం. ఈ సమస్య నుంచి తక్షణ ఉపశమనం పొందాలంటే పండిన బొప్పాయిని తినాలంటున్నారు ఆరోగ్య నిపుణులు.

పండిన బొప్పాయిని రోజూ తింటే ఎలాంటి హాని జరగదు. బదులుగా ఈ పండు ఏవైనా జీర్ణ సంబంధిత సమస్యలు ఉంటే ఉపశమనం కలిగిస్తుంది. పండిన బొప్పాయి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పండిన బొప్పాయిలో పపైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్ ఉంటుంది. ఈ ఎంజైమ్ ప్రోటీన్లను చిన్న పెప్టైడ్లు, అమైనో ఆమ్లాలుగా విభజించడంలో సహాయపడుతుంది. ఇవి ఆహారం సులభంగా జీర్ణమై పోషకాలను శరీరం గ్రహించేందుకు ఉపయోగపడతాయి.

పండిన బొప్పాయిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా ఈ పండులో విటమిన్ సి, బీటా కెరోటిన్ వంటి పోషకాలు అధికమొత్తంలో ఉంటాయి. ఈ పండు మలాన్ని మృదువుగా చేయడంలో సహాయపడుతుంది. తద్వారా మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. పండిన బొప్పాయిలో విటమిన్ సి, ఇ, బీటా కెరోటిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణాశయంలో మంటను తగ్గించి, అల్సర్, గ్యాస్ట్రైటిస్ వంటి వ్యాధులను నివారిస్తాయి. పేగు ఆరోగ్యాన్ని కూడా కాపాడుతాయి.

పండిన బొప్పాయిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను హైడ్రేట్ గా ఉంచుతుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి హైడ్రేషన్ చాలా అవసరం. ఇది ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడంలో, దాని నుంచి పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది. బొప్పాయికి ఆల్కలీన్ స్వభావం ఉంటుంది. ఇది కడుపులో యాసిడ్ స్థాయిలను సాధారణీకరించడంలో సహాయపడుతుంది. ఇది యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట, గొంతు చికాకు వంటి సమస్యలను నివారిస్తుంది.

పండిన బొప్పాయిలో కోలిన్, బీటా కెరోటిన్ ఉంటాయి. ఇవి శరీరంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థాలుగా పనిచేస్తాయి. పండిన బొప్పాయి తినడం వల్ల పేగు మంట తగ్గుతుంది. అదనంగా అనేక వ్యాధుల ప్రమాదాన్ని నివారిస్తుంది.

మునక్కాయలు ఎవరెవరు తినకూడదో తెలుసా?

మునక్కాయలు మన ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. వీటిలో మనల్ని ఆరోగ్యంగా ఉంచే కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, సెలీనియం, జింక్ వంటి పోషకాలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. అందుకే వీటిని తరచుగా తినమని ఆరోగ్య నిపుణులు చెప్తుంటారు. మునక్కాయలతో ఎన్ని లాభాలు ఉన్నా.. కొంతమంది మాత్రం వీటిని పొరపాటున కూడా తినకూడదు. వాళ్లు ఎవరెవరంటే?

గుండె జబ్బులు: గుండె జబ్బులతో బాధపడేవారు మునక్కాయలను పొరపాటున కూడా తినకూడదు. ఎందుకంటే మునక్కాయల్లో ఉండే ఆల్కలాయిడ్ గుండె కొట్టుకునే వేగాన్ని తగ్గిస్తుంది. ఇలాంటి వారు మునక్కాయలను తింటే గుండె జబ్బులొచ్చే ప్రమాదం పెరుగుతుంది.

తక్కువ బీపీ: రక్తపోటు ఎక్కువగా ఉన్నవారు మునక్కాయలను ఎంచక్కా తినొచ్చు. కానీ తక్కువ రక్తపోటు ఉన్నవారు మాత్రం వీటిని పొరపాటున కూడా తినకూడదు. లేదా చాలా వరకు తగ్గించాలి. ఎందుకంటే మునక్కాయలను ఎక్కువగా తినడం వల్ల బీపీ చాలా **తగ్గుతుంది.గర్భిణులు:** ఆరోగ్య నిపుణుల ప్రకారం.. గర్భంతో ఉన్నప్పుడు మునక్కాయలను తినకపోవడమే మంచిది. ఇది వీళ్లకు మంచి కంటే చెడే ఎక్కువ చేస్తుంది. ఎందుకంటే మునక్కాయలు గర్భస్రావానికి దారితీస్తాయి.ల

అలెర్జీ : హైపర్ సెన్సివిటీ సమస్యతో బాధపడుతున్న వారు కూడా మనుక్కాయలను తినకపోవమే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది శరీరమంతటా చికాకు, వాపు వంటి ప్రమాదకరమైన అలెర్జీ ప్రతిచర్యలకు దారితీస్తుంది.

థైరాయిడ్: థైరాయిడ్ ఉన్నవారు కూడా మునక్కాయలను తినకపోవడమే మంచిది. ఎందుకంటే ఇది థైరాయిడ్ సమస్యలను మరింత పెంచుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

మునక్కాయలను తినకూడదు.

పోషకాల పవర్‌హౌస్‌తో
ఇక తిరుగుండదు..

డైలీ ఒక్క ఉసిరికాయ తింటే ఏమవుతుందో తెలుసా..?

పోషకాల గని ఉసిరి.. దీనిలో ఎన్నో ఔషధగుణాలు దాగున్నాయి. ఆమ్లాను విటమిన్ సి పవర్ హౌస్‌గా పరిగణిస్తారు. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, క్యాన్సర్ నిరోధక, శోథ నిరోధక లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. అందుకే.. ఉసిరిని అత్యంత శక్తివంతమైన పండ్లలో ఒకటిగా పేర్కొంటారు. అనేక వ్యాధులను నయం చేయడానికి ఇప్పటికీ ఆయుర్వేదంలో ఉసిరిని వినియోగిస్తారు. ఉసిరి రుచి పుల్లగా వగరుగా ఉన్నప్పటికీ.. రోజూ ఒక ఉసిరికాయ తినడం వల్ల అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చంటున్నారు. రోజూ ఉసిరికాయ తినడం వల్ల కలిగే 5 అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

వాస్తవానికి, ఉసిరికాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. బలమైన రోగనిరోధక శక్తి జలుబు, జ్వరం, ఫ్లూ వంటి చిన్న వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అదనంగా, ఇది గాయాలను నయం చేయడంలో కూడా సహాయపడుతుంది. రోజూ ఒక్క ఉసిరికాయ తినడం వల్ల మన శారీరక, మానసిక ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి.. దీన్ని మనం రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మన ఆరోగ్యం మెరుగుపడుతుంది.. ఇంకా వ్యాధులను దూరం చేసుకోవచ్చు. అయితే.. పరగడుపున దీనిని తీసుకుంటే ప్రయోజనాలు పొందవచ్చు..

ఉసిరికాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..

జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది: ఉసిరిలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది సరైన జీర్ణక్రియను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇంకా మలబద్ధకం సమస్యను దూరం చేసి పొట్టను శుభ్రంగా ఉంచుతుంది.

కంటి చూపును మెరుగుపరుస్తుంది

ఉసిరిలో విటమిన్ ఎ కూడా పుష్కలంగా లభిస్తుంది. ఇది కళ్ళకు చాలా ముఖ్యమైనది. ఉసిరికాయను రోజూ తినడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.. కంటిశుక్లం వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

జుట్టు మందంగా మెరిసేలా చేస్తుంది:

ఉసిరికాయ జుట్టుకు కూడా చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టుకు పోషణనిచ్చి అవి రాలిపోకుండా చేస్తాయి. అంతేకాకుండా, ఇది జుట్టును మందంగా, బలంగా, మెరిసేలా చేస్తుంది.

బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది:

ఆమ్లా కొవ్వును కరిగించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. జీవక్రియను పెంచుతుంది. ఇందులోని పీచు మీకు త్వరగా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది.. ఇంకా ఇది మీరు తక్కువ తినేలా చేస్తుంది.. ఫలితంగా బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

ఉసిరికాయను ఎలా తినాలి?

ఉసిరికాయను అనేక రకాలుగా తినవచ్చు. మీకు కావాలంటే పచ్చిగా తినవచ్చు. లేదా జామ్, చట్నీ లేదా జ్యూస్ తయారు చేసుకొని తీసుకోవచ్చు.. అయినప్పటికీ, గరిష్ట ప్రయోజనాల కోసం పచ్చి ఉసిరి తినడం ఉత్తమమైనదిగా పరిగణిస్తారు.

ఆ రెండు పథకాల్లో పెట్టుబడితో అదిరే లాభాలు..

వేలల్లో పెట్టుబడితో లక్షల్లో రాబడి

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) అనేవి భారతదేశంలో పెట్టుబడిదారులు పదవీ విరమణ పథకాలుగా ఉపయోగించే రెండు గ్యారెంటీ రిటర్న్ ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్‌లుగా ఉన్నాయి.

అయితే ఈ పథకాలకు సుదీర్ఘ లాక్-ఇన్ పీరియడ్స్ ఉన్నాయి. ప్రతి పథకంలో ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడులు ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 80సీ కింద పన్ను-మినహాయింపు లభిస్తుంది. ఈ పథకాలు రెండూ ఈఈఈ కేటగిరీలో వస్తాయి. ఇక్కడ పెట్టుబడి, సంపాదించిన పన్ను, మెచ్యూరిటీ మొత్తం పన్ను రహితంగా ఉంటుంది. అలాగే ఈ రెండు పథకాల్లో పెట్టుబడిపై స్థిర వడ్డీ రేట్లను అందిస్తాయి.ఈ నేపథ్యంలో ఈ రెండు పథకాల్లో రూ. 10,000 నెలవారీ పెట్టుబడిపై ఎంత రాబడి వస్తుందో? ఓ సారి తెలుసుకుందాం.

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ప్రైవేట్ రంగ ఉద్యోగులకు పదవీ విరమణ పథకం. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తున్న పథకం 8.25 శాతం వార్షిక వడ్డీ రేటును అందిస్తుంది. కనీస బేసిక్ జీతం రూ.15,000 పొందే ఉద్యోగులు ఈపీఎఫ్ సభ్యులు కావచ్చు. ఉద్యోగికి సంబంధించిన ఈపీఎఫ్ ఖాతాలో ఖాతాదారు, ఉద్యోగి ఇద్దరూ సహకారం అందించాల్సి ఉంటుంది. కనీస సహకారం నెలకు రూ. 1,800 కాగా, గరిష్ట సహకారం ప్రాథమిక వేతనం, డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ)లో 12 శాతంగా ఉంది. అలాగే యజమాని నుంచి వచ్చే 12 శాతం కంట్రిబ్యూషన్‌లో 8.33 శాతం ఉద్యోగి ఈపీఎఫ్ పింఛన్ ఖాతాకు వెళ్తే, 3.67 శాతం వారి ఎంప్లాయీ పెన్షన్ ఫండ్ (ఈపీఎస్)కి వెళ్తుంది. మెచ్యూరిటీ మొత్తం పన్ను రహితం కాబట్టి ఈ రిటైర్‌మెంట్ పథకం అనేది భారతదేశంలో అత్యధిక రిటర్న్స్ ఇచ్చే పథకంగా మారింది.

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్

పీపీఎఫ్ అనేది పోస్టాఫీసు, బ్యాంకులు నిర్వహించే చిన్న పొదుపు పథకం. పోస్ట్ ఆఫీస్ పీపీఎఫ్‌లో 7.1 శాతం వార్షిక వడ్డీని అందిస్తుంది. ఈ పథకం 15 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధిని కలిగి ఉంది. ఒక ఆర్థిక సంవత్సరంలో పీపీఎఫ్‌లో కనీసం రూ. 500, గరిష్టంగా రూ. 1,50,000 పెట్టుబడి పెట్టవచ్చు. అయితే ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 500 చెల్లించకపోతే, పోస్ట్ ఆఫీస్ పీపీఎఫ్ ఖాతాను నిలిపివేయవచ్చు. అలాగే ఖాతా వ్యవధిని మరో ఐదేళ్ల పాటు పొడిగించవచ్చు.

రూ.10 వేల పెట్టుబడితో

ఈపీఎఫ్‌లో మీ నెలవారీ సహకారం రూ. 10,000 లెక్కన మీరు 15 సంవత్సరాల పాటు పెట్టుబడి పెడితే ఆ కాల వ్యవధిలో మీ పెట్టుబడి రూ. 18 లక్షలు అవుతుంది. 8.25 శాతం చక్రవడ్డీతో మీ మొత్తం కార్పస్ రూ. 35,96,445.50 అవుతుంది. మీరు పోస్టాఫీసు పీపీఎఫ్ ఖాతాలో నెలకు రూ. 10,000 పెట్టుబడి పెడితే 7.1 శాతం వార్షిక వడ్డీతో, 15 సంవత్సరాలలో మీ మెచ్యూరిటీ మొత్తం రూ. 32,54,567 అవుతుంది. తద్వారా మీరు ఈపీఎఫ్‌లో రూ. 3,41,878.5 ఎక్కువగా పొందవచ్చు. అయితే పీపీఎఫ్ పెట్టుబడి అనేది మీరు 15 సంవత్సరాల తర్వాత మెచ్యూరిటీ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ ఈపీఎఫ్ అనేది రిటైర్‌మెంట్ పథకం, మెచ్యూరిటీ వయస్సు 60గా ఉంది. అయితే ఈ రెండు పథకాలు పాక్షిక ఉపసంహరణల ఎంపికను అందిస్తాయి.

ఎయిర్ టెల్ కొత్త డేటా బూస్టర్లు

రూ. 51 నుంచి ప్లాన్లు ప్రారంభం..

దేశంలోని ప్రముఖ టెలికాం కంపెనీల్లో ఒకటైన భారతీ ఎయిర్ టెల్ కొత్త 5జీ డేటా బూస్టర్లను ప్రారంభించింది. ఇప్పటి వరకూ కేవలం 2జీబీ కన్నా ఎక్కువ రోజువారీ డేటాను ప్లాన్లకు మాత్రమే పరిమితం చేసిన 5జీ డేటా యాక్సెస్ ను ఇప్పుడు అంతకన్నా తక్కువ డేటా ప్లాన్లు వినియోగదారులకు అందించేందుకు ఈ కొత్త డేటా బూస్టర్లను తీసుకొచ్చింది.

ఈ కొత్త డేటా బూస్టర్ల సాయంతో 1జీబీ, 1.5జీబీ రోజు వారీ డేటా ప్లాన్లు ఉన్న కస్టమర్లు కూడా వినియోగించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ కొత్త డేటా బూస్టర్ల ప్యాక్లు రూ. 51, రూ. 101, రూ. 151కి అందుబాటులో ఉన్నాయి. ఈ పాక్లు 3జీబీ, 6జీబీ, 9జీబీ డేటాను అందిస్తాయి. ఇవి కేవలం డేటా బూస్టర్లు మాత్రమే అన్న విషయాన్ని గుర్తించాలి. దీని వ్యాలిడిటీ ఇప్పటికే వినియోగిస్తున్న 5జీ బేస్ ప్లాన్ ఆధారంగానే ఉంటుంది. వినియోగదారులు నిరంతరాయంగా ఇంటర్నెట్ ను వినియోగించేందుకు వీలుగా ఈ డేటా బూస్టర్ ప్యాక్ లను తీసుకొచ్చినట్లు ఎయిర్ టెల్ ప్రకటించింది.

డేటా బూస్టర్ ప్లాన్ల వివరాలు ఇవి..

ఎయిర్ టెల్ రూ. 51 డేటా బూస్టర్ ప్యాక్ తీసుకుంటే ప్రస్తుతం ఉన్న బేస్ ప్లాన్ కి 3జీబీ డేటా యాడ్ ఆన్ అవుతుంది.
ఎయిర్ టెల్ రూ. 101 డేటా బూస్టర్ ప్యాక్ తీసుకుంటే ప్రస్తుతం ఉన్న బేస్ ప్లాన్ కి 6జీబీ డేటా యాడ్ ఆన్ అవుతుంది.
ఎయిర్ టెల్ రూ. 151 డేటా బూస్టర్ ప్యాక్ తీసుకుంటే ప్రస్తుతం ఉన్న బేస్ ప్లాన్ కి 9జీబీ డేటా యాడ్ ఆన్ అవుతుంది.

మరికొన్ని ప్లాన్లు..

ఎయిర్ టెల్ 5జీ సేవలను విస్తరించేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే ఈ డేటా బూస్టర్లు ప్రవేశపెట్టింది. వీటికి అదనంగా మరికొన్ని 5జీ డేటా ప్లాన్లను కూడా తీసుకొచ్చింది. రూ. 249 నుంచి ఈ ప్లాన్లను ప్రారంభిస్తోంది. వీటిల్లో కొన్ని పోస్ట్ పెయిడ్ ప్లాన్లు కూడా ఉన్నాయి. ఇవి రూ. 449 నుంచి ప్రారంభమవుతున్నాయి.

రిలయన్స్ జియోతో పోటీ..

మన దేశంలో టెలికాం కంపెనీల్లో రిలయన్స్ జియో, ఎయిర్ టెల్ మధ్య గట్టి పోటీ నడుస్తోంది. ఈ క్రమంలో ఎయిర్ టెల్ ఈ డేటా బూస్టర్లను తీసుకొచ్చింది. ఇప్పటికే జియో నుంచి ఈ 5జీ డేటా బూస్టర్లు అందుబాటులో ఉన్నాయి. 1జీబీ, 1.5జీబీ రోజువారీ మొబైల్ డేటాను అందించే ప్రీపెయిడ్ ప్లాన్లకు యాడ్ ఆన్ గా ఈ డేటా బూస్టర్లను అందిస్తోంది.

వీటి ధరలు రూ. 51, రూ. 101, రూ. 151 ధరతో ఈ ప్లాన్లు జియో వెబ్ సైట్ లేదా యాప్ లో అందుబాటులో ఉన్నాయి. ఇవి వరుసగా 3జీబీ, 6జీబీ, 9జీబీ యాడ్ డేటాను అందిస్తాయి. రూ. 479, రూ. 1899 ప్రీపెయిడ్ బేస్ ప్లాన్ యాక్టివ్ లో ఉన్న వినియోగదారులకు మాత్రమే ఈ డేటా బూస్టర్లు జియో అందిస్తోంది.

ఫార్చ్యూనర్‌కు పోటీగా నిస్సాన్ నయా కార్ లాంచ్..

తక్కువ ధరలోనే మెంటల్ ఎక్కే ఫీచర్లు

భారతదేశ ఆటో మొబైల్ మార్కెట్‌లో టయోటా ఫార్చ్యూనర్‌కు ప్రత్యేక ఫ్యాన్ బేస్. ఈ కారును ఎక్కువగా రాజకీయ నాయకులు అమితంగా ఇష్టపడతారు. మార్కెట్‌లో అధునాతన ఫీచర్లతో ఎన్ని కార్లు వచ్చినా ఈ కారు సేల్స్ మాత్రం పడలేదంటే ఫార్చ్యూనర్ క్రేజ్‌ను మనం అర్థం చేసుకోవచ్చు.

అయితే తాజాగా ఫార్చ్యూనర్ కారుకు పోటీగా నిస్సాన్ మోటార్ ఇండియా ఎక్స్ ట్రైల్ పేరుతో జూలై 17న సరికొత్త కారును మార్కెట్‌లో లాంచ్ చేసింది. ఎక్స్-ట్రయిల్ ఫోర్త్ జనరేషన్ సీబీయూతో వస్తుందని కంపెనీ ప్రకటించింది. సీబీయూతో మాగ్నైట్ తర్వాత నిస్సాన్ కార్లలో ఎక్స్- ట్రైల్ రెండో కారుగా నిలిచింది. ఈ కారు భారత మార్కెట్లో స్కోడా కొడియాక్, జీప్ మెరిడియన్, టయోటా ఫార్చ్యూనర్, ఎంజీ గ్లోస్టర్లకు పోటీగా నిలుస్తుందని నిస్సాన్ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నిస్సాన్ ఎక్స్-ట్రయల్ గురించి వివరాలను తెలుసుకుందాం.

నిస్సాన్ ఎక్స్ ట్రైల్ ఇండియన్ మార్కెట్లో మూడు రంగులలో అందుబాటులో ఉంటుంది. సాలిడ్ వైట్, డైమండ్ బ్లాక్, షాంపైన్ సిల్వర్ రంగుల్లో కొనుగోలుదారులకు అందుబాటులో ఉంటాయి. నిస్సాన్ ఎక్స్-ట్రైల్‌లో 1.5 లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజన్ ఉంటుంది. ఇది గరిష్టంగా 162 బీహెచ్‌పీ శక్తిని, 300 ఎన్ఎం గరిష్ట టార్క్ అవుట్‌పుట్‌ను విడుదల చేస్తుంది. ఇది సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్‌తో వస్తుంది. అలాగే 12వీ మైల్డ్-హైబ్రిడ్ సిస్టమ్ కూడా ఉంది. ఫీచర్ల విషయానికొస్తే, ఎక్స్-ట్రైల్ డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, డిజిటల్ డ్రైవర్స్ డిస్ ప్లే, వైర్లెస్ ఛార్జర్, ఇంజిన్ స్టార్ట్/స్టాప్ చేయడానికి పుష్ బటన్‌తో కూడిన కీలెస్ ఎంట్రీ, క్రూయిజ్ కంట్రోల్, మల్టీ-ఫంక్షన్ స్టీరింగ్ వీల్ వంటి వాటితో అధునాతంగా ఉంటుంది. నిస్సాన్ ఎక్స్-ట్రైల్‌లో భద్రతా ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. ఆటోమేటిక్ వైపర్లు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, ముందు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, 360-డిగ్రీ కెమెరా, ఏడు ఎయిర్ బ్యాగ్లు, ట్రాక్షన్ కంట్రోల్, పరిమిత-స్లిప్ డిఫరెన్షియల్ ఫీచర్లు మరింత ఆకర్షిస్తాయి. ఎక్స్ -ట్రైల్ పొడవు 4,680 ఎంఎం, వెడల్పు 1,840 ఎంఎం, ఎత్తు 1,725 ఎంఎంగా ఉంది. అలాగే వీలే బేస్ 2,705 మి.మీగా ఉండగా ఈ కారు 7-సీటర్ ఎస్‌యూవీగా ఉంది. 5.5 మీటర్ల టర్నింగ్ రేడియస్, 210 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ రైడర్లను మరింత ఆకర్షిస్తుంది. ఎక్స్-ట్రైల్ సుమారు 40 లక్షల (ఎక్స్-షోరూమ్) మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-వైద్యురాలు పరహా మక్ నూన్

-కాట్నపల్లి లో ఉచిత వైద్య శిబిరం

సుల్తానాబాద్, జూలై 19(నినాదం న్యూస్):
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తం గా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవడంతోపాటు నీటి నిలువలు ఇంటి ఆవరణ లో లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వై ద్యురాలు ఫరః మఖ్ నూన్ అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అను దీప్ ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా వైద్యురాలు ఫరః మాక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ ఉచిత వైద్య శిబిరం లో దాదా పు 86 మంది ప్రజలకు వివిధ రకాల పరీక్షలను నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు.అంతే కాకుండా ఇం టింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించారు.ఈ కా ర్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శంక ర్,సూపర్వైజర్ వెంకట్ రెడ్డి,ఏఎన్ఎంలు కవిత, భారతి, ఆశా కార్యకర్తలు విజయలక్ష్మి,లావణ్య , అంగన్వాడి కార్యకర్తలు కనక లక్ష్మి,స్వప్న గ్రా మపంచాయతీ కారోబార్ వెంకటేశ్వర్లు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

-కాంగ్రెస్ నాయకుడు,మాజీ వార్డు సభ్యుడు గోస్కుల సదయ్య

సుల్తానాబాద్, జూలై 19 (నినాదం న్యూస్):
పారిశుద్ధ్య కార్మికులసేవలు వెలకట్టలేనివి అని కాంగ్రెస్ నాయకుడు,మాజీ వార్డు సభ్యులు గో స్కుల సదయ్య అన్నారు.ఈ మేరకు శుక్రవారం సుల్తానాబాద్ మండలం కదంబపూర్ గ్రామంలో ని గ్రామ పంచాయతీ ఆవరణలో పారిశుద్ధ్య కా ర్మి కులకు బట్టలు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే దసరా పండుగ ను పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు బ ట్టలు పంపిణీ చేశామని తెలిపారు.అలాగే గ్రా మాన్ని పరిశుభ్రంగా ఉండడానికి పారి శుద్ధ్య కా ర్మికులే కీలకమని,వారు చేస్తు న్న సేవలను కొనియాడారు.ఇకనుండి ప్రతి సంవత్సరందసరా పం డుగకు బట్టలు పంపిణీ చేస్తానని తెలియ జేశా రు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు మాజీ వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకుడు గోస్కుల సదయ్యను శాలువాతో ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో కారోబార్ సదానందం తో పాటు పారిశుద్ధ్య కార్మికులు మను పాటి లత, ఆరెపల్లి ఈశ్వరమ్మ, లక్ష్మి, కవిత, శాలమ్మ, నీరటి నరసయ్య, రమేష్, మొండయ్య పాల్గొన్నారు.

ప్రయాణికుల ఇబ్బందులు తీర్చిన మనాలి ఠాగూర్

-రాజు ఠాగూర్ సతీమణి

గోదావరిఖని జూలై 19 (నినాదం న్యూస్) :
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని వాగు పై నుండి వేస్తున్న వంతెన పక్కన తాత్కాలికంగా, నిర్మించిన రోడ్డుపై రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి వరద నీరు ఎక్కువగా రావడం వలన రోడ్డు పై నుండి వరద ప్రవహించడంతో, బ్రాహ్మణపల్లి గ్రామం మీదుగా ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడడం జరిగింది. దీనిని తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు స్పందించి వారి సతీమణి మనాలి ఠాగూర్ ని సంఘటన స్థలానికి పంపించడం జరిగింది. సంఘటన స్థలాన్ని పరిశీలించిన మనాలి ఠాగూర్ దగ్గర ఉండి తక్షణమే రోడ్డుపైకి నీటి ప్రవాహం రాకుండా మట్టి, కంకర వేయించి ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలవకుండా ఏర్పాటు చేయడం జరిగింది.వీరితో పాటు అంతర్గాం తాసిల్దార్ పనకంటి రామ్ మోహన్ రావు, మండల ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్, గ్రామ కార్యదర్శి గీతావాణి, రెవెన్యూ సిబ్బంది ఆర్ ఐ ఎగ్గ టి శ్రీధర్, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా దగ్గర ఉండి మరమ్మత్తులు చేయించడం జరిగింది.

రైతులను మభ్యపెట్టేందకే రుణమాఫీ



మంథని జూలై 19 (నినాదం న్యూస్):
కాంగ్రేస్ ప్రభుత్వం ఎర్పడ్డాక రైతులకు ఎకా కాలంలో రేండు లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రస్తుతం మూడు దపాలుగా రుణమాఫీ అని ప్రకటించడం అన్నదాతలను మబ్బే పెట్టేందుకేనని ముత్తారం బి అర్ ఎస్ మండల శాఖ అద్యక్షుడు పోతుపేద్ది కిషన్ రేడ్డి అరోపించారు . రైతులకు రుణమాఫీ చేస్తమని ప్రబుత్వం చేప్పడం హర్షించతగ్గ విషయమే కాని అన్నదాతలకు పేట్టుబడి సహయం(రైతుబరోస) ఇప్పటి వరకు ఇవ్వక పోగా అవే డబ్బులను లక్ష లోపు వారికి రుణమాఫీ చేస్తున్నామని సంబరాలు నిర్వహించడం అన్నదాతలను మబ్యాపేట్టడమేనని , రైతులకు రైతు బరోసా తో పాటు ఏకా కాలం లో రెండు లక్షల రుణమాఫీ చేయాలని అయన డిమాండ్ చేసారు.

నష్టపరిహారం చెల్లించాలంటూ వినతి

మంథని జూలై 19 (నినాదం న్యూస్):
మంథని మండలం ఆరేంద గ్రామంలో కాలేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల మునిగిపో యిన పంట భూములను శు క్రవారం ఇంజనీరింగ్ అధికా రులు పరిశీలించారు . రైతులు తమకు పూర్తిగా శాశ్వత పరిష్కా రం కావాలంటున్నా గత ఆరు సంవత్సరాలుగా మాకు ఇదే పరిస్థితి అంటూ రైతు కుటుంబాలు తమ గోడు ను వెల్లబోసుకున్నారు. ఇప్పటికైనా మాకు న్యాయం జరుగుతుందని రైతులు ఆశిస్తున్న ప్రాజెక్టు వల్ల న్యాయం జరగకుండా పూర్తిగా అన్యాయమే జరిగిందని అన్నారు. ఇప్పటివరకు ఇంకా నాలుగు పంటలకు నష్టపరిహారం ఇప్పించి శాశ్వత పరిష్కారం చూపించి రైతు కుటుంబాలను ఆదుకోవాలంటూ బ్యాక్ వాటర్ ముంపు భూములు మొత్తం తీసుకోవాలంటూ మరియు ఎకరానికి 20 లక్షలు చెల్లించాలంటూ వినతి పత్రం అందజేశారు.

కాంగ్రెస్ పాలనలో
గ్రామ పంచాయతీలకు గ్రహణం!

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 19(నినాదం న్యూస్):
కొమరం భీం జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామంలో బి జె పి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్. మాట్లాడుతూ జిల్లాలో 334 గ్రామపంచాయతీలు ఉండగా కాంగ్రెస్ పాలనలోనూ పంచాయతీరాజ్ వ్యవస్థ కుప్పకూలిందని అన్నారు . సర్పంచుల పదవీకాలం ముగిసి 7 నెలలు కావస్తున్న ఎన్నికల నిర్వహించకపోవడంతో గ్రామాల్లో నిధులు లేక పాలన కుంటుపడిందని తెలిపారు.ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీకాలం జూలైలో పూర్తయిందని,రాజ్యాంగంలోని 73వ సవరణ ప్రకారంలో సకాలంలో ఎన్నికలు జరపాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పత్రికల్లో ప్రకటనలకే పరిమితమవుతుంది తప్ప, ఎన్నికల నిర్వహణకు ఎటువంటి చర్యలు తీసుకోవడం శోచనీయం అన్నారు . గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు నిధులు ఇవ్వక, చేసిన పనులకు బిల్లులు చెల్లించక,సర్పంచులను అరిగోస పెట్టిందని తెలిపారు . కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను సైతం పక్కదారి పట్టించడంతో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న దుస్థితి నెలకొందన్నారు . ఇప్పుడు అధికారం లో ఉన్న కాంగ్రెస్ సర్పం చుల పదవి కాలం ముగిసి ఏడు నెలలు గడుస్తున్న తాము బలపడడానికి స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ ప్రభు త్వం ఎప్పుడు నిర్లక్ష్యం చేస్తూ నే ఉందన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించడంతో కేంద్రం నుండి నిధులు రాక. రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి నిధులు ఇవ్వక గ్రామాల అభివృద్ధి కుంటుపడింది, గ్రామ పంచాయితీ కార్మికులకు గత ఏడు నెలలుగా జీతాలు లేక పస్తులు ఉండే పరిస్థితి నెలకొన్నది వారి బాధలు వర్ణనాతీతం అన్నారు . ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పేరుకుపోయిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పాలనలో ఆ సమయంలో బీసీలకు 22 శాతం తగ్గించి బీసీలను మోసం చేసిందని కాంగ్రెస్ ఎన్నికల హామీ 6 గ్యారంటీలు అమలు చేయలేక ప్రజలను మోసం చేసిందని తెలిపారు . స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయనిపక్షంలో బీసీలు రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని వెంటనే పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని బిజెపి డిమాండ్ చేస్తోందని అన్నారు ఈ కార్యక్రమం లో బి జె పి నాయకులు నవీన్ గౌడ్, సొల్లు లక్ష్మి, కృష్ణ కుమారి పాల్గొన్నారు.

నిలువ నీరు.. రావిచెట్టు తొలగింపు

నినాదం కథనాలకు స్పందన

పెద్దపల్లి ప్రతినిధి, జులై 19 (నినాదం)
నినాదంలో ప్రచురితమైన 'తొంగి చూస్తున్న డెంగీ' కథనానికి మంథని మున్సిపల్ అధికారులు స్పందించారు. శ్రీరాంనగర్ లో నివాసాల మధ్య నిలువ నీటిని తొలగించారు. అలాగే 'నిర్లక్ష్యం పెరుగుతోంది ' అనే శీర్షికతో ప్రచురితమైన 'మా క్లిక్ మీ లుక్' కు స్పందించిన ఆర్టీసీ అధికారులు పెద్దపల్లి బస్టాండ్ ఆవరణలోని భవనం పై ఉన్న రావి చెట్టును తొలగించారు.

65 డీప్ ఏరియాలో అమ్మమాట అంగన్ వాడి బాట

బెల్లంపల్లి జులై 19 (నినాదం న్యూస్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 65డీప్ ఏరియాలో అమ్మమాట అంగన్ వాడి బాట కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక అంగన్వాడి టీచర్ కొంక పద్మ సిబ్బంది నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ ఆవరణలో మొక్కలు నాటడం,తరగతి గదులను శుభ్రపరచడం,వంటశాల గార్డెనింగ్ ఏర్పాటు లాంటి కార్యక్రమాలు నిర్వహించారు.అదేవిధంగా విద్యార్థులకు జులై నెల సిలబస్ ప్రదర్శించారు.అంతేకాకుండా పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,గర్భిణీ స్త్రీలు,బాలింతలు,ఆయా మంతెన ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల మృతికి కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి జులై 19 (నినాదం న్యూస్): పెద్దపెల్లి జిల్లా రామగుండం సింగరేణి ఓసిపి 2గని ప్రమాదంలో ఇద్దరు కార్మికుల మృతికి కారణమైన సంబందిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్,టి ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ టి మణిరాం సింగ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు,కోశాధికారి రాజనర్సు,టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ముదిగంటి దామోదర్ రెడ్డి,రవీందర్,కొండె శ్రీనివాస్,గద్దల నారాయణ,భూపతి,తలారి రాజు,ఓ జీవరత్నం,బొల్లు మల్లయ్య లు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.వాటర్ పైప్ లైన్ కు మరమ్మత్తులు చేస్తుండగా సైడ్ పైకప్పు కూలి ఫిట్టర్ ఉప్పు వెంకటేశ్వర్లు,జనరల్ మజ్దూర్ విద్యాసాగర్ లు అక్కడికక్కడే మృతి చెందడం,మరో ఇద్దరు కార్మికులు సమ్మయ్య,వివిఎస్ఎన్ రాజు లు తీవ్రగాయాల పాలవడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.క్వారీలోని సౌత్ కోల్ ఏరియాలో సైడ్ వాల్ లోపల 8ఇంచుల పైప్ లైన్ లీకేజీ అరికట్టడానికి పనులు చేస్తుండగా బారి మట్టి కుప్ప ఒక్కసారిగా కూలడంతో ఎంతో భవిష్యత్తు గల ఇద్దరు కార్మికులు మృతి చెందారని అన్నారు.కార్మికులు పనిచేస్తున్న స్థలంలో షిఫ్ట్ అండర్ మేనేజర్ మెకానికల్ చార్జెండ్ లు ఆ స్థలాన్ని పరిశీలించిన తర్వాతనే వారికి అక్కడ పనిచేయడానికి అనుమతించాలి,కాని సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా రక్షణను విస్మరించటంతోనే అక్కడ కార్మికులు మృత్యు వాత పడ్డారని ఆరోపించారు.ఈ ప్రమాదంపై 24గంటల్లోపు డిజిఎంఎస్ తో పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని,మృతుల కుటుంబాలకు 2కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా,కుటుంబంలో ఒకరికి వెంటనే ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి పైనే కాకుండా కార్మికుల కోసం రక్షణ చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణిలో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా సి అండ్ ఎండి సరైన చర్యలు తీసుకోవాలని కోరారు.

కలెక్టర్‌తో మాస్టర్ మైండ్స్ పోస్టర్ల ఆవిష్కరణ

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 19(నినాదం న్యూస్):
జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడే మాస్టర్ మైండ్స్ 10వ తరగతి విద్యార్థుల ఆన్లైన్ తరగతులకు సంబంధించిన ప్రచార పోస్టర్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రె కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి పార్శీ అశోక్ తో కలిసి ఆవిష్కరించారు. గత నాలుగు సంవత్సరాలుగా 10వ తరగతి విద్యార్థుల కోసం నిత్యం ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహిస్తున్న మాస్టర్ మైండ్స్ గూగుల్ మీట్ ఆన్లైన్ క్లాసులు విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతున్నాయని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వివరించారు. గణితము, ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ విషయాలతో పాటు నిపుణులైన వారిచే మోటివేషనల్ క్లాసులను ఈ ఆన్లైన్ తరగతుల్లో బోధిస్తున్నారని తెలిపారు. విషయాలపై అవగాహన పెంచే నోట్సు కూడా అందిమస్తున్నట్లు చెప్పారు. క్లాసులకు హాజరైన విద్యార్థులు పలువురు ట్రిబుల్ ఐటీ, గురుకుల సి ఓ ఈ, పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం పొందుతున్నారని వివరించారు. మాస్టర్ మైండ్స్ గురించి ఉపాధ్యాయుడు ధర్మపురి వెంకటేశ్వర్లు రాసిన విజయగాథను తెలంగాణ ఎస్ సీ ఈ ఆర టీ వారు ప్రచురించిన పుస్తకాన్ని పరిశీలించిన జిల్లా పాలనాధికారి వెంకటేశ్ ధోత్రె నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. జిల్లాలోని 10వ తరగతి విద్యార్థులు అందరూ ఈ గూగుల్ మీట్లో చేరి లబ్ది పొందాలని సూచించారు. తాను కూడా సందర్భం చూసుకొని మాస్టర్ మైండ్స్ ఆన్లైన్ తరగతులకు హాజరై విద్యార్థులకు అవగాహన కల్పిస్తానన్నారు. మాస్టర్ మైండ్స్ కోఆర్డినేటర్లు ధర్మపురి వెంకటేశ్వర్లు, కటకం మధుకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి!

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 19(నినాదం న్యూస్):
విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, సరుకుల నిల్వలు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు తాజా కూరగాయలతో ఆహారం అందించాలని, కాల పరిమితి ముగిసిన వస్తువులను వినియోగించకూడదని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

సాధారణ బదిలీల నుంచి మినహాయింపు ఇవ్వాలి

పెద్దపల్లి రూరల్, జులై19(నినాదం):
సాధారణ బదిలీల నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని జిల్లాలోని వివిధ పంచాయతీలకు చెందిన కార్యదర్శులు శుక్రవారం అదనపు కలెక్టర్ అరుణశ్రీకి వినతిపత్రం సమర్పించారు. తాము 317 జీవో కింద జిల్లాకు బదిలీగా వచ్చామని, 29 నెలలుగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమను బదిలీ చేస్తే సేవా కాలాన్ని (సర్వీస్) నష్టపోతామని పేర్కొన్నారు. అలాగే సీనియారిటీ కోల్పోతామని, సొంత జిల్లాలకు వెళ్లే అవకాశం ఉండదన్నారు.

ఓబి మట్టి పాలవుతున్న పంట పొలాలు

-నష్టపరిహారం చెల్లించాలని రైతుల డిమాండ్

మంథని జూలై 19 (నినాదం న్యూస్):
మంథని మండలం కన్నాలతో పాటు సమీప గ్రామాల రైతులు తమ పంటల్లోకి వరద నీటితో పాటు ఓపెన్ కాస్ట్ బావుల నుండి మట్టి కొట్టుక రాకుండా చూడాలని వేడుకుంటున్నారు. సింగరేణి సంస్థ బొగ్గును వెలికితీసేందుకు ఏర్పాటు చేసిన ఓసీపీల వల్ల తమ పొలాలు మట్టిపాలవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయలు వెచ్చించి వరినాట్లు వేసుకుంటే వర్షపు నీటితో పాటు ఓబీ మట్టి తమ పొలాల్లోకి వచ్చి చేరుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో నాట్లు వేసిన వరి అంతా కూడా ఓపెన్ కాస్ట్ మట్టిపాలు అవుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క కన్నాల గ్రామంలోనే సుమారు 30 ఎకరాల వరకు పంట పొలాలు ఓబి మట్టితో నిండిపోయాయని తెలిపారు.సింగరేణి అధికారులకు గతంలో గోడు వెల్లబోసుకున్నా ఫలితం లేకుండా పోయిందని కన్నాల రైతు గుడిసె గట్టయ్య ఆరోపిస్తున్నారు. ఎకరాకు రూ.40 వేల వరకు వెచ్చించి వరి సాగు చేస్తుంటే ఓపెన్ కాస్ట్ మట్టి పొలాలను ముంచెత్తి తీరని నష్టానికి చేస్తోందన్నారు. తమకు పరిహారం ఇవ్వడంతో పాటు వరద నీటి ద్వారా ఓబి మట్టి దిగువ ప్రాంతానికి రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేనట్టయితే సింగరేణి సంస్థకు చెందిన లారీలను ఎక్కడికక్కడ నిలిపివేస్తామని డిమాండ్ చేశారు.

జిల్లాలో భారీ వర్షం

కాగజ్ నగర్ జులై 19 (నినాదం న్యూస్):
కొమరం భీం జిల్లా లో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది మండలాలతో పాటు కాగజ్నగర్ మున్సిపాలిటీలో తీవ్ర నష్టం వాటిల్లింది .గ్రామాల్లో పంట పొలాల్లో వర్షం నిలిచి పత్తి పంట తీవ్రంగా నష్టం జరిగినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .కాగజ్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు వార్డులైన సంజీవయ్య కాలనీ బాలాజీ నగర్ సర్ సిల్క్ కాలనీ 14వ వార్డు తదితర కాలనీలో ఇండ్లలోకి వరద నీరు చేరి తీవ్రంగా నష్టం జరిగింది .మండలాల్లోని పత్తి పంట లో వరద నీరు నిలిచి ఆ పంటకు తీరని నష్టం జరిగింది కాగజ్నగర్ పట్టణంలోని సిర్పూర్ కాగితం మిల్లు లోని పలు డిపార్ట్మెంట్ లో వరద నీరు నిలిచి కాగితం ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది .దీంతో మిల్లుకు కోట్లలో నష్టం జరిగింది శుక్రవారం వరద ప్రాంతాల్లో సిరిపురం ఎమ్మెల్యే డాక్టర్ పాలెం హరీష్ బాబు సందర్శించారు అధికారులు నష్టంపై సత్వరమే సర్వేలు జరిపి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్గ సత్యనారాయణ పలువురు సభ్యులు పట్టణంలోని పలు కాలనీలో సందర్శించి వరదలకు తీవ్రంగా నష్టపోయిన వారికి పరిహారం అందించాలని కోరారు ప్రాంతాల్లో వ్యాధులు సోకకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను కోరారు.

వన మహోత్సవం నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 19(నినాదం న్యూస్): ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమ నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పిటిజి. గురుకుల పాఠశాలలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్,జిల్లా పంచా యతీ అధికారి బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ భుజంగరావుతో కలిసిమొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలునాటడం ప్రతిఒక్కరు బాధ్య తగా తీసుకోవాలని, మొక్కలను సంరక్షించుకోవా లని తెలిపారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్ర మానికి 53 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఇప్పటి వరకు 35 శాతం మొక్కలు నాటడం పూర్తి చేయడం జరిగిందని, ఈ నెల చివరిలోగా లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలు, గురుకులాలు, ప్రభుత్వ కార్యాలయా లలో అవసరమైన మొక్కలు, కరివేపాకు, మునగ, నిమ్మ, జామ, సీతాఫలాల చెట్లు నాటాలని తెలిపా రు. జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సి పాలిటీలలో 2 లక్షల 75వేల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశిం చడం జరిగిందని, రహదారులకు ఇరువైపులా, నూతన రహదారులు, ప్రభుత్వ భవనాలు, పల్లె ప్రకృతి వనాలు, సంపద వనాలు, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు అందరూ సమన్వ యంతో మొక్కలు నాటి నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్, ఉపాధ్యా యులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చెరువు కాదు బస్టాండే..



పెద్దపల్లి జిల్లా మంథని బస్టాండ్ చెరువును తలపిస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు బస్టాండ్ ఆవరణలో నీరు నిలిచింది. అందులో శుక్రవారం కొందరు చేపలు పడుతున్న దృశ్యాన్ని 'నినాదం' క్లిక్ మనిపించింది.

-కొట్టె రవీందర్
పెద్దపల్లి ప్రతినిధి, నినాదం న్యూస్

మంచినీటి సమస్యపై మున్సిపల్ కమిషనర్‌కి వినతి

కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్

గోదావరిఖని జూలై 19 (నినాదం న్యూస్): 20 వ డివిజన్ లోని కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సమస్య తీర్చాలని, సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేయాలని కోరుతు కమీషనర్ శ్రీకాంత్ కి కార్పొరేటర్ వినతి పత్రం అందించారు. సతీష్ కుమార్ మాట్లాడుతు గతంలొ మంచినీటి సమస్య పై చాల సార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు కౌన్సిల్ సమావేశాల్లోను ప్రస్తావించడం జరిగింది. ఈ మేరకు కౌన్సిల్ తీర్మానాలు చేసినప్పటికీ పనులు జరగక సమస్యలు ఎక్కడివిఅక్కడే ఉన్నవి. నీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామగుండం రైల్వే స్టేషన్ ఏరియా, భరత్ నగర్, ఎంపిడిఓ ఆఫీస్ వెనుక, తబితా ఆశ్రమం ప్రాంతాల్లో చాలా ఇళ్ళల్లో నల్లా కనెక్షన్స్ ఉనప్పటికీ ఎత్తైన ప్రాంతం కావడంతో నీళ్ళు పై కెక్కడం లేదు. ఈ విషయమై నేను కార్పొరేటర్ గా ఎన్నికైన తరువాత అధికారుల దృష్టికి తీసుకురాగా సంప్ నిర్మించాలని ప్రతిపాదించారు. సంప్ స్థలం కోసం నేను జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించగా (అప్పటి కలెక్టర్ సంగీత సత్యనారాయణ , అడిషనల్ కలెక్టర్ దీపక్ కుమార్) ఎం పి డి ఓ కార్యాలయం వెనుక కొంత స్థలాన్ని కేటాయించారు. అలాగే సుమారు రూ 8.00 లక్షల నిధులు కేటాయించినప్ప టికీ పనులు ప్రారంభం కాకపోవడంతో సమస్య అలాగే ఉండిపోయింది. మల్యాలపల్లి కూడా కొన్ని ప్రాంతాలకు మాత్రమే నీటి సరఫరా పరిమితమైంది. ప్రభుత్వ పాటశాల నుండి ఎస్ సి కాలనీ వరకు నీళ్ళు రావడంలేదు. నీటి సరఫరా పనుల కోసం టి యు ఎఫ్ ఐ డి సి నిధులు కేటాయిస్తున్న నేపధ్యంలో ప్రస్తుత రేట్ల ప్రకారం సంప్ నిర్మాణం కొరకు అంచనాలు తయారు చేసి సరిపడా నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించగలరని, అలాగే మల్యాలపల్లి లో కూడా ఇంటింటికి పైప్ లైన్ ల ద్వారా నీళ్ళు సరఫరా చేయుటకు చేపట్టవల్సిన పనులకు అవసరమైన మొత్తం కూడా టి యు ఎఫ్ ఐ డి సి నుండి కేటాయించగలరని కోరడమైనదని, మా డివిజన్ లొ స్లమ్ ఏరియా ఎక్కువ ఉన్నందున, అలాగే వర్షాకాలం అయినందున సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేయాలని, బ్లీచింగ్ పౌడర్ కూడ డివిజన్లొని అవసరమైన చోట చల్లించాలని, తద్వార అరోగ్య డివిజన్ అయ్యేందుకు సహకరించాలని కమీషనర్ ని కోరడం జరిగింది.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

కాగజ్ నగర్ జులై 19 (నినాదం న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు శుక్రవారం కాగజ్నగర్ పట్టణంలోని కిమ్స్ ఆసుపత్రి ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికలలో పార్టీ ఘన విజయం సాధించి కేంద్రంలో శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. బిజెపి జాతీయ అధ్యక్షులు శ్రీ జగత్ ప్రకాష్ నడ్డాజీ, పార్టీ కార్యకర్తలు, నాయకుల విశేష కృషి వల్ల ఈ విజయం సాధ్యమైంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీ 8 స్థానాలు గెలుచుకుని అద్భుత విజయం సాధించింది. మాట్లాడుతూ జూట హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి వాస్తే రాజ్యాంగాన్ని మారుస్తాదని ఒక వర్గం ఒకే వర్గాన్ని చంపేస్తుందని కాబట్టి అ పార్టి అధికారంలో గిరాకూడదని జుట మాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలో వచ్చిన సంతకత్తి తెలిసిందే అయినప్పటికీ తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నరాని చెప్పడానికి నిదర్శనమే ఎనిమిది మంది పార్లమెంట్ అభ్యర్థులను విజయం సాధించడమే దీనికి నిదర్శనమని అన్నారు అంతేకాదు కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెప్తారని వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు కొమురం భీం జిల్లాలోని రెండు నియోజకవర్గాలలోనీ కార్యకర్తలందరూ మమేకమై రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయం సాధించే దిశగా సాగాలని, ఈ బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని అన్నారు .సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ఎమ్మెల్యే పాల్వా హరీష్ బాబు రాష్ట్ర నాయకులు జిల్లా పదాధికారులు మోర్చాల జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. అధికార ప్రతినిధులు మాజీ జెడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే గంగుల పరామర్శ

కరీంనగర్, జులై 19(నినాదం న్యూస్): నగరంలోని సీతారాంపూర్‌కి చెందిన బిఆర్ఎస్. నాయకులు కొట్టె సంతోష్ 35 సంవత్సరాలు ఈనెల 10న హుజురాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సందర్భంగా నేడు కొట్టే సంతోష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి సంతోష్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు నగర మేయర్ సునీల్‌రావు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ జంగిల్ సాగర్, బిఆర్ఎస్. పార్టీ నాగర శాఖ అధ్యక్షులు చల్లా హరి శంకర్,నాయకులు కర్ర సూర్య శేఖర్, మిడిదొడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌తరుణ్ కొత్త సినిమా

పురుషోత్తముడు


TELUGU | HINDI | TAMIL | KANNADA | MALAYALAM
HAPPY
Rama Navami

ఒక వైపు లావణ్య వివాదం నడుస్తుంటే.. మరోవైపు తన సినిమాలను టాలీవుడ్ యువ నటుడు రాజ్ తరుణ్ చకచకా పూర్తి చేస్తున్నాడు. ఇప్పటికే భలే ఉన్నాడే సినిమాతో బిజీగా ఉన్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పురుషోత్తముడు'. ఈ సినిమాకు రామ్ భీమన దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఒక గ్రామం కోసం.. అందులో ఉన్న ప్రజల కోసం డబ్బున్న ఒక కుర్రాడు.. తన అంతస్తును, హోదాను పక్కనపెట్టి ఏం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. చూస్తుంటే మహేశ్ బాబు శ్రీమంతుడు వైబ్‌లు వస్తున్న కొత్తగా ఉంది. ఇక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా టీజర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో హాసిని సుధీర్ కథానాయికగా నటిస్తుండగా.. మురళీశర్మ, కౌసల్య, ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పీజీ విందా, సంగీతం: గోపీ సుందర్, రచన-దర్శకత్వం: రామ్ భీమన.

సినిమా నినాదం నిఖార్సైన జర్నలిజం

ప్రభాస్‌తో అను రాఘవపూడి జత

ఫౌజీని తెరకెక్కించే యత్నాలు

టాలీవుడ్‌లో ప్రస్తుతం బిజీగా ఉన్న హీరో అంటే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అని చెప్పక తప్పదు. ఏడాదికి రెండు సినిమాలను విడుదల చేస్తున్నాడు ఈ స్టార్ హీరో. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో సలార్ 2తో పాటు కల్కి పార్ట్, రాజా సాబ్, స్పిరిట్ చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమాలు షూటింగ్ కంప్లీట్ చేయడానికి కనీసం ఇంకో సంవత్సరం అయిన పడుతుంది. అయితే ఈ సినిమాలతో పాటు ప్రభాస్ మరో టాలీవుడ్ దర్శకుడికి ఒకే చెప్పిన విషయం తెలిసిందే, పడి పడి లేచే మనసు, సీతారామం, అందాల రాక్షసి చిత్రాల ఫేమ్ హను రాఘవపూడితో 'ఫౌజీ' అనే మూవీ ఒకే చేశాడు ప్రభాస్. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉండగా.. ఈ సినిమా అక్టోబర్ చివరి వారంలో లేదా, నవంబర్‌లో షూటింగ్ మొదలు పెట్టనున్నట్లు తెలుస్తుంది. యానిమల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ కాంబోలో వస్తున్న చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమాను మొదట 2024 చివరిలో షూటింగ్ ప్రారభించనున్నట్లు చిత్ర దర్శకుడు ప్రకటించాడు. అయితే 'స్పిరిట్' ప్రీ ప్రొడక్షన్ పనులకు మరింత సమయం పడుతుందని తెలుస్తుంది. దీంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుండడంతో ఆ స్థానంలో ఫౌజీ' సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాకు 'ఫౌజీ' అనే టైటిల్ అనుకుంటునట్టు తెలుస్తున్నది. ఫౌజీ అంటే సైనికుడు అని అర్థం. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారట. అందుకే ఈ టైటిల్ బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్యానికి పూర్వం జరిగే కథతో దర్శకుడు అను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. ఇందులో కథానాయికగా మృణాళ్‌ఠాకూర్ ఖరారైనట్టు వార్తలు వస్తున్నాయి. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు.

నాని, శ్రీకాంత్ ఓదెల కాంబో హీరోయిన్ జాన్వీ కపూర్ అంటూ వార్తలు

'దసరా' సినిమా కాంబోలో మరో సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి మరో సినిమా చేయబోతున్నారు. ఇందులో కథానాయికగా జాన్వీ కపూర్‌ని ఎంచుకొన్నట్టు వార్తలొస్తున్నాయి. చిత్రబృందం అధికారికంగా ఈ విషయంపై ఇంకా స్పందించకపోయినా జాన్వీ ఎంట్రీ దాదాపు ఖాయమేనని తెలుస్తోంది. జాన్వీకి మంచి క్రేజ్ ఉంది. తెలుగులో రెండు భారీ చిత్రాల్లో అవకాశం అందుకుంది. అయితే ఇప్పటికీ ఏదీ ప్రేక్షకుల ముందుకు రాలేదు.ప్రస్తుతం 'దేవర' షూటింగ్ తుది దశలో ఉంది. రామ్ చరణ్-బుచ్చిబాబు కాంబోలో రూపుదిద్దుకొంటున్న సినిమాలోనూ ఆమె కథానాయిక. 'పుష్ప 2'లో ఐటెమ్ సాంగ్ కోసం జాన్వీ పేరు తెరపైకి వచ్చింది. అయితే ఇప్పుడు నాని అభిమానులు మరో చర్చ లేవనెత్తారు. నాని పక్కన జాన్వీ ఏమిటన్నది నేచురల్‌స్టార్ ఫ్యాన్స్ ప్రశ్న. 'నాని అన్నా.. నీకు జాన్వీ సెట్ కాదు..' అంటూ కొంతమంది ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా సలహాలు ఇస్తున్నారు. జాన్వీ అక్కలా ఉంటుందని కొంతమంది సెటైర్లు విసురుతున్నారు. 'దసరాలో కీర్తి సురేష్‌తో నీ జోడీ బాగుంది కదా, తననే తీసుకోండి' అంటున్నారు. 'హాయ్ నాన్న'లో మృణాల్ విషయంలో తప్పు చేశాడన్నది నాని అభిమానుల వాదన. ఆ సినిమాలో మృణాల్‌తో నాని కెమిస్ట్రీ మిస్ మ్యాచ్ అయ్యిందని, నాని పక్కన మృణాల్ వయసు ముదిరిన పిల్లలా కనిపించిందన్న కామెంట్లు వినిపించాయి. జాన్వీ విషయంలోనూ అదే జరుగుతుందన్నది అభిమానులు బెంగపడుతున్నారు. మరి నాని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.

నితిన్ రాబిన్ హుడ్‌లో రాజేంద్రప్రసాద్

టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. లేడీ బాస్ శ్రీలీల స్టైలిష్ అవతార్‌లో హ్యాండ్ బ్యాగ్ వేసుకుని విమానంలో నుంచి దిగుతున్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో నటకిరిటీ రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా నటకిరీటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయన లుక్ షేర్ చేశారు. ఇందులో ఏజెంట్ జాన్ స్నోగా కనిపించబోతున్నట్టు తెలియజేస్తూ రిలీజ్ చేసిన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచె÷-లలెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచె÷-లలెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ గ్లింప్స్ వీడియోలో నితిన్ చెప్పే డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీలో నితిన్ దొంగగా సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా వెన్నెల కిశోర్ కీ రోల్‌లో నటిస్తున్నారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మి?స్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741